విలేకరులు కావలెను
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499
సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు



# విజయ సారథి
RNI / APTEL/2015/64956
తెలుగు దినపత్రిక



టీవీ రిపోర్టర్లు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న A.P VISION TV విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499
యండి. పి.వెంకటేశ్వర్లు



చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | శనివారం 22-02-2025 | సంపుటి : 11 | సంచిక : 44 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.


## అన్నిరంగాల్లో విజనరీ నేతలు తయారు కావాలి.. సోల్ సదస్సులో మోదీ



న్యూఢిల్లీ: వివిధ రంగాల్లో మార్పు తెచ్చే విజనరీ నేతలు తయారు కావాలని, స్కూల్ ఆఫ్ అల్టిమేట్ లీడర్ షిప్ ఇందుకు ఎంతో దోహదపడుతుందని తాను ఆశిస్తున్నానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఢిల్లీలోని భారత మండపంలో శుక్రవారంనాడు జరిగిన 'సోల్' లీడర్‌షిప్ సదస్సులో ప్రధాని మాట్లాడుతూ, వికసిత్ భారత్ (అభివృద్ధి భారతం) జర్నీలో స్కూల్ ఆఫ్ అల్టిమేట్ లీడర్‌షిప్ ఇన్‌స్టిట్యూషన్ ప్రారంభించడం ఒక ల్యాండ్‌మార్క్ అవుతుందన్నారు."జాతి నిర్మాణంలో పౌరుల అభివృద్ధి కీలకం. మనకు ప్రతి రంగంలోనూ ఉన్నత స్థాయి నాయకులు కావాలి. ఆ దిశగా మన ప్రయాణంలో స్కూల్ ఆఫ్ అల్టిమేట్ లీడర్‌షిప్ కీలకమైన ముందడుగు అవుతుంది" అని మోదీ అన్నారు. గిఫ్ట్ (ఉఎఈ) సిటీ సమీపంలో సోల్ కొత్త క్యాంపస్ త్వరలోనే ప్రారంభమవుతుందని, ఆర్కిటెక్చరల్ అచీవ్‌మెంట్ ఇదొక బెంచ్‌మార్క్ అవుతుందని అన్నారు. ఇందుకు సంబంధించిన మోడల్, ప్లాన్‌ను తనకు చైర్మన్ చూపించారని చెప్పారు. కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా అన్ని రంగాల్లోనే నాయకత్వం అవసరం ఉందని మోదీ చెప్పారు. యువ నేతలతోనే ఇండియాలో మార్పు సాధ్యమని స్వామి వివేకానంద చెప్పిన మాటలను ప్రధాని గుర్తు చేశారు. వందమంది శక్తివంతులైన యువతీయువకులను తనకు ఇస్తే ఇండియాను మార్చి చూపిస్తానని ఆయన చెప్పేవారని, సరైన నాయకులతో ఇండియా కేవలం ఫ్రీడం పొందడమే కాకుండా గ్లోబల్ లీడర్‌గా కూడా నిలుస్తుందని తాను బలంగా నమ్ముతానని ప్రధాని చెప్పారు.ఇండియా గ్రోత్ గురించి మోదీ వివరిస్తూ 21వ శతాబ్దిలో వికసిత్ భారత్ కోసం ప్రతి ఒక్క భారతీయుడు ఈరోజు అవిశ్రాంతంగా కృషి చేస్తు?న్నారని చెప్పారు. 140 కోట్ల జనాభా ఉన్న దేశంలో ప్రతి రంగంలోనే ఉత్తమ నాయకత్వం అవసరమని, అది కేవలం రాజకీయాలకే పరిమిత కారాదని అన్నారు. వాణిజ్యం, సైన్స్, టెక్నాలజీ, గవర్నెన్స్‌లోనూ అత్యున్నత నాయకత్వం అవసరమని చెప్పారు. ది స్కూల్ ఆఫ్ అల్డిమేట్ లీడర్‌షిప్ రేపటి నేతలను రూపొందిస్తుందనే నమ్మకం తనకుందని, ఇందులో కొందరు రాజకీయాల్లోనూ కీలకం కావచ్చని అన్నారు. ఏ దేశమైనా అభివృద్ధి సాధించింది అంటే సహజంగా అందులోని సహజవనరుల పాత్ర కీలకంగా ఉంటుంది. అంతకంటే ఎక్కువగా మానవవనరుల పాత్ర చాలా ఎక్కువగా ఉంటుందిగుజరాత్ ప్రగతిని ప్రధాని ఈ సందర్భంగా ప్రస్తావిస్తూ, గుజరాత్, మహారాష్ట్ర విడిపోయినప్పుడు గుజరాత్ ఎలాంటి వనరులు లేకుండా ఎలా అభివృద్ధి చెందుతుందనే ఆందోళన వ్యక్తమయిందని చెప్పారు. గుజరాత్‌లో బొగ్గు లేదు, కీలకమైన సహజవనరులు లేవు, నీళ్లు లేవు, కేవలం ఎడారి, పాకిస్థాన్ సరిహద్దు అని చెప్పేవారని గుర్తు చేశారు. అయితే ఆ రాష్ట్రంలో ఉన్న నాయకుల కారణంగా గుజరాత్ మంచి అభివృద్ధి సాధించిందని, ఎకనామిక్ పవర్‌హౌస్‌గా నిలిచిందని అన్నారు.సోల్ కాంక్లేవ్‌లో భూటాన్ ప్రధాని షేరింగ్ తోబ్గే పాల్గొన్నారు. 'సోల్' అనేది మోదీకి వచ్చిన కళాత్మక ఆలోచన అని ఆయన ఈ సందర్భంగా ప్రశంసించారు. యువతను శక్తివంతగా రూపొందించడంలో మోదీకి ఉన్న అచంచల విశ్వాసానికి ఇది నిదర్శనమన్నారు. తాను ఒక విద్యార్థిగానే ఇక్కడకు వచ్చానని, ప్రపంచంలోనే గొప్ప నేతగా పేరున్న నరేంద్ర మోదీ నుంచి నాయకత్వ పాఠాలు నేర్చుకునే అవకాశం తనకు లభించిందని అన్నారు. సరైన నాయకులు దేశాన్ని ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి తీసుకువెళ్తారని, అలాంటి నాయకుడే మోదీ అని ప్రశంసించారు. మోదీ తనకు పెద్దన్న వంటి వారని అన్నారు.

## ఏపీలో వారికి గుడ్ న్యూస్.. ఒక్కొక్కరికి రూ.20 వేలు.. ఎప్పటి నుంచంటే

శ్రీకాకుళం: తప్పుడు హామీలతో 2019లో వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చారని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. వ్యవస్థలు అన్నింటినీ నాశనం చేసి... రాష్ట్రాన్ని సంక్షోభంలో నెట్టారని విమర్శించారు. ఇలాంటి నాయకుడు ఉంటే రాష్ట్రం బాగుపడదని.. ప్రజలు ఎన్డీయే ప్రభుత్వానికి పట్టం కట్టారని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు అవుతోందని చెప్పారు. అనుభవజ్ఞులు కాబట్టే చంద్రబాబు పాలన చేయగలుగుతున్నారని అన్నారు. ఇంకొకరు అయితే నమస్కారం పెట్టి వెళ్లిపోయేవారని అన్నారు. ప్రభుత్వం మీద పట్టు కోసం మూడు మాసాలు పట్టిందని.. అన్ని శాఖల్లో అప్పులు తప్ప ఏమి కనబడలేదని తెలిపారు. 22 మంది ఎంపీలు గెలిచారు కాబట్టే కేంద్రంలో మన పలుకుబడి పెరిగిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతోనే నిలదొక్కు కోగలిగామని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.కాంట్రాక్టర్లకు బకాయిలు అన్ని తీరుస్తున్నామని, అభివృద్ధిని గాడీలో పెడుతున్నామని తెలిపారు. పల్లె పండుగ, రోడ్లు, ఆర్ అండ్ బీ



రోడ్లు రూ.1300 కోట్లతో గోతులు పూడుస్తున్నామని తెలిపారు. ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేస్తున్నామని, పోలవరం త్వరలోనే పూర్తి చేస్తామని ఉద్ఘాటించారు. సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చుకుంటూ వెళ్తున్నామన్నారు. తల్లికి వందనం, మిగిలినవి త్వరలోనే అమలు చేస్తామని స్పష్టం చేశారు. వేసవి సెలవుల తర్వాత అన్ని సదుపాయాలతో పాటు తల్లికి వందనం అమలు చేస్తామన్నారు. మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో ఏప్రిల్ నెలలో మత్స్యకార భరోసా రూ. 20 వేలు ఇస్తామని ప్రకటించారు . పీఎం కిసాన్‌కి తోడు అన్నదాత సుఖీభవ కింద ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత తోడ్పాటు అందిస్తామని ప్రకటించారు. 24 శాతం వ్యవసాయం నుంచే రాష్ట్రానికి ఆదాయం వస్తుందని తెలిపారు. జగన్ వ్యవసాయ రంగానికి నష్టం చేకూర్చారని ధ్వజమెత్తారు. ఇన్స్యూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ, యాంత్రీకరణ కూడా గడచిన ఐదేళ్లుగా ఏం లేదని చెప్పారు. కరువు, వరదల్లో పైసా సహాయం లేదన్నారు. రైతు పంటకు ధర కూడా లేదని అన్నారు. అష్ట కష్టాలతో రైతు అమ్మిన ధాన్యానికి ఆరేడు మాసాల తర్వాత డబ్బులు ఇచ్చేవారని తెలిపారు. రూ.1600 కోట్లను రైతులకు వైసీపీ ప్రభుత్వం బకాయి పెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎనిమిది మాసాల్లో 5 తుఫానులు వస్తే త్వరితగతిన రూ. 270 కోట్లు సాయం చేశామని గుర్తుచేశారు. ప్రభుత్వం చేసిన సాయం చెప్పడానికి ఇష్టం లేకపోతే సైలెంట్‌గా ఉండాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు.'


## ఇంటర్ హాల్‌టిక్కెట్లు విడుదల

### వాట్సాప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు ఇంటర్ బోర్డు వెల్లడి

అమరావతి,ఫిబ్రవరి21: త్వరలో ఇంటర్మీడియట్ పరీక్షల ప్రారంభం కానున్న క్రమంలో హాల్ టికెట్లను ఇంటర్మీడియట్ బోర్డు శుక్రవారం విడుదల చేసింది. మార్చి 1, 3వ తేదీల నుంచి ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. అయితే ఇంటర్మీడియట్ పరీక్షల హాల్‌టికెట్లను వాట్సప్ గవర్నెన్స్‌లో అందించేందుకు చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం నిర్ణయించిన విషయం విధితమే. ఇక ఇంటర్మీడియట్ బోర్డు అఫీషియల్ వెబ్‌సైట్ నుంచి సైతం వీటిని డౌన్‌లోడ్ చేసుకోవచ్చని కార్యదర్శి తెలిపారు. ఇటీవల ప్రాక్టికల్ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లను సైతం వాట్సప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకొనే సదుపాయం కల్పించింది ప్రభుత్వం. ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ కలిపి దాదాపు 10 లక్షల మందికి పైగా విద్యార్థులు.. పరీక్షకు హాజరుకానున్నారు. అయితే ఫీజులు చెల్లించ లేదంటూ విద్యార్థులకు ప్రైవేటు కాలేజీలు హాల్ టికెట్లు జారీ చేయకుండా.. ఆపేయడం వంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వాట్సప్ నంబరు 9552300009 ద్వారా ఇంటర్ హాల్‌టికెట్లను సులభంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మరోవైపు 10వ తరగతి విద్యార్థులు సైతం వాట్సప్‌లోనే హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకునే విధంగా విద్యాశాఖ చర్యలు చేపడుతోంది. ఇంటర్మీడియట్ పరీక్షలు ఫస్ట్ ఇయర్ మార్చి 1వ తేదీ నుంచి ప్రారంభమవుతాయి. ఇవి మార్చి 19వ తేదీతో ముగియనున్నాయి. అలాగే ఇంటర్ రెండవ సంవత్సరం పరీక్షలు మార్చి 3 నుంచి 20వ తేదీ వరకు జరగనున్నాయి.

## గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థులకు న్యాయం చేయండి

### ప్రభుత్వానికి వైఎస్ షర్మిల డిమాండ్



విజయవాడ,ఫిబ్రవరి21: గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థులకు కూటమి ప్రభుత్వం న్యాయం చేయాలని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. గ్రూప్-2 మెయిన్స్‌కు అర్హత సాధించిన 92,250 మంది అభ్యర్థుల తరుపున కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఇవాళ(శుక్రవారం) విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయ ంలో షర్మిల మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా షర్మిల మీడియాతో మాట్లాడుతూ... 2023 డిసెంబర్ 11వ తేదీన ఇచ్చిన నోటిఫికేషన్ రోస్టర్ విధానంలో తప్పులు ఉన్నాయని అభ్యర్థులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని వైఎస్ షర్మిల చెప్పారు. తప్పులను సరిదిద్దకుంటే నష్టం జరుగుతుందని అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వైఎస్ షర్మిల అన్నారు. న్యాయపరమైన ఇబ్బందులతో నోటిఫికేషన్ రద్దయ్యే పరిస్థితులు ఉంటాయని అభ్యర్థులు చెబుతున్నారని తెలిపారు. రోస్టర్ విధానంలో తప్పుల తడకతో ఝార్ఖండ్‌లో నోటిఫికేషన్ రద్దయ్యిందని గుర్తుచేశారు. ఎదురవుతాయని అభ్యర్థులు భయపడుతున్నారని వైఎస్ షర్మిల చెప్పారు. తప్పులు సరిదిద్దాలని అభ్యర్థులు కోరుతున్నారని వైఎస్ షర్మిల అన్నారు. హడావిడిగా ఈ నెల 23వ తేదీన పరీక్ష నిర్వహించాల్సిన అవసరం ఏంటని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

## ఆపో్క, కో ఆప్టెక్స్ సంస్థల మధ్య అవగాహన

### రూ.9.20 కోట్ల మేర వస్త్రాల విక్రయానికి ఎంఓయు తమిలనాడు మంత్రి సమక్షంలో మంత్రి సవిత ఒప్పందం

విజయవాడ,ఫిబ్రవరి21: చేనేత వస్త్రాల విక్రయానికి ఆంధ్రప్రదేశ్, తమిళనాడుకు చెందిన ఆప్కో, కో ఆప్టెక్స్ సంస్థల మధ్య ఒప్పందం కుదిరింది. ఈ ఏడాది రూ. 9.20 కోట్ల మేర వస్త్రాలు విక్రయాలు చేయాలని ఆప్కో, కో ఆప్టెక్స్ నిర్ణయించాయి. ఈ మేరకు విజయవాడలో బయ్యర్, సెల్లార్ మీట్‌లో రెండు రాష్ట్రాల చేనేత, జౌళి శాఖల మంత్రులు ఎస్.సవిత, ఆర్.గాంధీ సమక్షంలో రెండు సంస్థలు ఒప్పందం కుదుర్చుకున్నాయి. రాష్ట్రంలోని చేనేత వస్త్రాలకు మార్కెట్ విస్తరణలో భాగంగా తమిళనాడుకు చెందిన కో ఆప్టెక్స్‌తో ఆప్కో ఒప్పందం చేసుకుంది.

## తొక్కిసలాటలో 121 మంది మృతి..

### బోలే బాబాకు క్లీన్ చీట్

లక్నో, ఫిబ్రవరి 21: ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్‌లో జరిగిన తొక్కిసలాట ఘటనలో 121 మంది మృతి చెందారు. ఈ ఘటనలో బోలే బాబాకు జ్యూడిషియల్ కమిషన్ క్లీన్ చిట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ తొక్కిసలాట ఘటన పోలీసుల నిర్లక్ష్యం కారణంగా చోటు చేసుకుందని జ్యూడిషియల్ కమిషన్ ఆరోపించింది. ఈ ఘటనకు బాధ్యులు కార్యక్రమ నిర్వాహకులేనని జ్యూడిషియల్ కమిషన్ స్పష్టం చేసింది. ఇక అదే సమయంలో ఈ తరహా ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ఉండేందుకు పలు కీలక సూచనలు సైతం జ్యూడిషియల్ కమిషన్ చేసింది.ఇటువంటి కార్యక్రమాలు చేపట్టినప్పుడు ఆ యా వేదికలను పోలీస్ ఉన్నతాధికారులు పరిశీలించాలని స్పష్టం చేసింది. ఈ తరహా



కార్యక్రమాల ఏర్పాటుకు అనుమతి కోరినప్పుడు.. నిర్వహాకులు తప్పని సరిగ్గా నిబంధనలు పాటించేలా చూడాలని పేర్కొంది. తద్వారా ఈ తరహా ఘటనలు నివారించవచ్చని సూచించింది. అదే సమయంలో ఓ వేళ.. నిర్వహకులు ఉల్లంఘనలకు పాల్పడితే చర్యలు తీసుకునేలా నిబంధనలు ఉండాలని జ్యూడిషియల్ కమిషన్ స్పష్టం చేసింది.2024, జులై 2వ తేదీన సికంద్రారావులోని ఫుల్లెరాయ్ మొఘట్ గఢి గ్రామంలో నారాయణ్ సకారి హరి బోలే బాబా అలియాస్ సురజ్‌పాల్ సత్సంగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ముగిసిన అనంతరం ఆయన వెళ్లిపోయే సమయంలో.. బోలే బాబా పాద దూళిని కోసం జనం ఒక్కసారగా పరుగెత్తారు. దీంతో తొక్కిసలాట చోటు చేసుకుంది.

## వంశీకి బిగ్ షాక్.. ముందస్తు బెయిల్ పిటిషన్ వాయిదా

విజయవాడ: మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ కస్టడీ, హెల్త్ పిటిషన్లపై ఎస్సీ, ఎస్టీ స్పెషల్ కోర్టు విచారణ చేపట్టింది. ఈ తీర్పును సోమవారానికి కోర్టు వాయిదా వేసింది. అలాగే వంశీ బెయిల్ పిటిషన్‌ను కూడా మంగళవారానికి న్యాయస్థానం వాయిదా వేసింది. పోలీసులు కౌంటర్ దాఖలు చేయడం కోసం సమయం కోరడంతో వంశీ బెయిల్ పిటిషన్‌ను ఎస్సీ , ఎస్టీ స్పెషల్ కోర్టు వాయిదా వేసింది.కాగా.. ప్రస్తుతం జైల్లో ఉన్న వంశీని పదిరోజుల పాటు కస్టడీకి ఇవ్వాలంటూ పోలీసులు వేసిన పిటిషన్‌పై ఎస్సీ, ఎస్టీ కోర్టులో విచారణ జరిగిన విషయం తెలిసిందే. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో మరింత లోతుగా దర్యాప్తు చేయడానికి వంశీని కస్టడీలో విచారించాల్సిన అవసరం ఉందని.. సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేయాల్సి ఉందని పోలీసులు కోర్టుకు విన్నవించారు.

## ఇది వైఫల్యం చెందిన ప్రభుత్వం..

### కేంద్రంపై రాహుల్‌గాంధీ ఫైర్

న్యూఢిల్లీ: లోక్‌సభ లో ప్రధాన ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ సర్కారుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రస్తుతం కేంద్రంలో ఉన్న సర్కారు వైఫల్యం చెందిన సర్కారు అని మండిపడ్డారు. బీజేపీ సర్కారును గద్దె దించి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉన్నదని వ్యాఖ్యానించారు.తాము అధికారంలోకి వస్తే నిరుద్యోగ యువతకు ఉద్యోగాలిస్తామని రాహుల్‌గాంధీ చెప్పారు. ప్రజా సంక్షేమమే తమకు ముఖ్యమని, ప్రజల అభివృద్ధికి పాటుపడుతామని అన్నారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ప్రజలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. పైగా ఈ ప్రభుత్వం స్కూళ్లు, కాలేజీలు, బ్యాంకులను ప్రైవేటైజ్ చేసిందని మండిపడ్డారు. కేంద్రం తీరుతో డిగ్రీకి విలువ లేకుండా పోయిందని రాహుల్‌గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు.ఉద్యోగం సాధించి పెట్టలేనప్పుడు దేశంలో యువతకు ఉద్యోగం రావాలన్న, పేద మధ్యతరగతి ప్రజలు అభివృద్ధి చెందాలన్నా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని అన్నారు.



# సంపాదకీయం

శనివారం 22-02-2025

## ట్రంప్‌పై నాటో దేశాలు తిరుగుబాటు.

అమెరికాలో ట్రంప్ రాకతో? ప్రపంచ రాజకీయాలు ఎప్పుడూ లేనంత ఆసక్తికరంగా మారాయి.ప్రపంచ పెద్దన్నగా అమెరికాలో ట్రంప్ రాక.. అంతర్జాతీయంగా అనూహ్యమైన మార్పులకు కారణం అయ్యింది. ప్రెసిడెంట్ ట్రంప్ టారీఫ్‌ల థ్రెట్ నుండీ.. నాటో సైనిక ఖర్చుల వరకూ యూరప్‌ను ముప్పు తిప్పలు పెట్టడానికి రెడీ అయ్యారు. అసలు ఎన్నికలు గెలవడానికి ముందు నుండే యూరప్‌ను బెదిరించడం మొదలు పెట్టారు ట్రంప్. నాటోకి కేటాయింపులు పెంచని యురోపియన్ దేశాలపై రష్యాను ఉసిగొల్పుతానంటూ వార్నింగ్ ఇచ్చారు. అక్కడ మొదలైన ఈ రెవల్రీ ఇప్పుడు మరింత రాజుకుంది.ఉక్రెయిన్‌పై రష్యా చేస్తున్న యుద్ధంలో.. మధ్యవర్తిత్వానికి రెడీ అయిన ట్రంప్.. ఒంటి పోకడతో.. యూరప్ పెత్తనం అవసరంలేదని చెప్పారు. అంతేనా.. అవసరమైతే అభిప్రాయాలు తెలియజేయండి కానీ.. తగుదునమ్మా అని నిర్ణయాలు తీసుకోవద్దూ అంటూ రుబాబు చేశారు ట్రంప్. యూరప్‌తో సంబంధం లేకుండా సౌదీలో రష్యా అధికారులతో మంతనాలు మొదలుపెట్టారు. దీనితో? యురోపియన్ దేశాలు ఈగోపై బాంబ్ వేసినట్లయ్యింది. యూరప్ నాయకుల్లో ఆందోళన పెరిగింది.ఉక్రెయిన్ ఫ్యూచర్ గురించి రష్యాతో చేస్తున్న చర్చలకు అమెరికా తమను ఆహ్వానించకపోవడంతో యూరప్ దేశాలు తీవ్రమైన అసంతృప్తికి గురయ్యారు. దీనికి తోడు? యూరప్‌పై కక్ష్యగట్టిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను "అతి త్వరలో" కలవనున్నానని డొనాల్డ్ ట్రంప్ అనడం.. అదీ, తమ భద్రతా ఆందోళనలను అస్సలు పట్టించుకోకుండా ఏకపక్ష నిర్ణయం తీసుకోవడంపై యూరప్ నిప్పులు చేరుగుతోంది. అయితే, అమెరికాకు ఎదురెళ్లడానికి యూరప్ ఎలాంటి స్టెప్ తీసుకుంటుంది అనేది ఆసక్తిని రేపుతోంది. ఇప్పటికే, ఒత్తిడిలో ఉన్న యూరప్.. తమ రాజకీయ విభేదాలు, దేశీయ ఆర్థిక ఆందోళనలను పక్కనపెట్టి.. భద్రతా వ్యయాన్ని పెంచుతూ.. ఉక్రెయిన్ భవిష్యత్తుపై ఒకే తాటి పైకి ముందుకు వస్తాయా అన్నది చర్చనీయాంశమయ్యింది.ఉక్రెయిన్‌కు సాయంగా దళాలను పంపడం సాధ్యమేనా అనే సందేహాలు వస్తున్నాయి. ఉక్రెయిన్ వ్యవహారంలో మొదలైన చర్చల టేబుల్‌పై తమను తాము బలవంతంగా ఉంచుకోవడానికి యురోపియన్ యూనియన్ దేశాలు ప్రయత్నిస్తున్నాయా అనిపిస్తోంది. ఇక, డాలర్‌కు ప్రత్యామ్నాయంగా మరో కరెన్సీని తీసుకురాడానికి ప్రయత్నిస్తేనే.. బ్రిక్స్ దేశాలపై గుర్రుమన్న డొనాల్డ్ ట్రంప్.. అలాంటిది, యూరప్.. అమెరికాకు ఎదురెళితే.. ట్రంప్ ఏం చేస్తారో అనే చర్చ జరుగుతుంది. ఈ నేపథ్యంలో.. వచ్చే నాలుగేళ్లూ.. యూరప్ వర్సెస్ ట్రంప్‌లా ప్రపంచ రాజకీయాలు మారాతాయా అనే డౌట్ వస్తోంది.ఇప్పటి వరకూ అమెరికాను అడ్డం పెట్టుకొని రష్యా దగ్గర కాలర్ ఎగరేస్తున్న యూరప్ దేశాలకు ఈ సందర్భం మరింత క్లిష్టంగా మారింది. అమెరికా అధ్యక్షుణ్ని యూరప్‌కు భాగస్వామి అని ఒప్పించడం అత్యవసరంగా మారింది. దానికి ఒక చిన్న అవకాశం కోసం వేచి చూస్తున్న యూరప్‌కు ట్రంప్ తీరు అడ్డంగా మారింది. అందుకే, పారిస్ సమావేశం ద్వారా ట్రంప్‌ను ఎలా తమ వైపుకు తిప్పుకోవాలా అనే ప్లాన్ చేస్తోంది యూరప్. ఇక, డొనాల్డ్ ట్రంప్ డిమాండ్ చేసిన రెండు ప్రధాన అంశాలపై యూరప్ ఉక్కిరిబిక్కిరి అవుతోంది.ఉక్రెయిన్ పోరాటంతో సంబంధం లేకుండానే నాటో కూటమి దేశాలు జిడిపిలో రెండు శాతం మొత్తాలను నాటో కోసం ఖర్చు చేయాలని ఎప్పటి నుంచో యూరప్ పైన అమెరికా ఒత్తిడి తెస్తోంది. యూరప్ రక్షణకు అమెరికా ఎందుకు మూల్యం చెల్లించాలని మొదటిసారి అధికారంలో ఉన్నపుడే ట్రంప్ ప్రశ్నించారు. అయితే, రెండోసారి గద్దెనెక్కిన తర్వాత.. ఇప్పుడు కనీసం 5 శాతం నాటోపై కూటమి దేశాలు ఖర్చుచేయాలని అంటున్నారు. అయితే, ఇప్పటి వరకూ నాటో దేశాల రక్షణ ఖర్చును అమెరికా దాదాపు 3.5 శాతం పెడుతుంటే.. రష్యాతో సరిహద్దును పంచుకునే పోలండ్, బాల్టిక్ దేశాలు కూడా తమ సైనిక బలగాలపై రెండు శాతాన్ని మించి ఖర్చు చేస్తున్నాయి.నాటోలో ప్రస్తుతం 32 సభ్యదేశాలు ఉన్నాయి. 1991లో సోవియట్ యూనియన్ పతనానంతరం తూర్పు యూరప్‌లోని అనేక దేశాలు నాటో కూటమిలో చేరాయి. అల్బేనియా, బల్గేరియా, హంగరీ, పోలండ్, చెక్ రిపబ్లిక్, స్లోవేకియా, రొమేనియా, లిథువేనియా, లాత్వియా, ఈస్టోనియా దేశాలు నాటో పంచన చేరాయి. ఇక, ఉక్రెయిన్ మీద రష్యా దండయాత్ర తర్వాత 2022లో స్వీడన్, ఫిన్లాండ్ నాటో సభ్యత్వం కోసం దరఖాస్తు చేసుకున్నాయి. దశాబ్దల తరబడి ఈ రెండు దేశాలు తటస్థంగా ఉన్నాయి. ఇక, రష్యాతో 13 వందల 40 కిలోమీటర్ల పొడవున సరిహద్దు కలిగిన ఫిన్లాండ్ 2023లో నాటోలో చేరింది.ఇక, 2024లో స్వీడన్ కూడా చేరింది. అయితే, స్వీడన్ చేరికను మొదట టర్కీ, హంగరీ వ్యతిరేకించినా చివరకు అంగీకరించాయి. స్వీడన్, ఫిన్లాండ్ చేరడం వల్ల 1990 తర్వాత నాటో భారీ విస్తరించినట్లయ్యింది. ఈ రెండు దేశాల నుంచి మిత్రరాజ్యాల సైన్యానికి మూడు లక్షల మంది సైన్యం జత కలిసినట్టయింది. ఇక, ఉక్రెయిన్, బోస్నియా, హెర్జ్‌గోవ్నియా, జార్జియా కూడా త్వరలో నాటోలో చేరడానికి ఆరాటపడుతున్నాయి.ట్రంప్ ప్రెసిడెంట్‌గా రెండోసారి పదవి చేపట్టిన తర్వాత.. పలు వివాదస్పద వ్యాఖ్యలతో ప్రపంచమంతా తనవైపు చూసేలా చేసుకున్నారు. ముందు, పనామా, మెక్సికో, కెనడాలను యునైటెడ్ స్టేట్స్‌లో చేర్చుకుంటామని చెప్పారు. అంత్య కీలక వ్యూహాత్మక ప్రాంతమైన గ్రీన్ లాండ్‌ను ఆక్రమించుకుంటానని కూడా అన్నారు. అయితే, ప్రస్తుతం ఐరోపా దేశమైన డెన్మార్క్ ఆధీనంలో ఉన్న గ్రీన్ లాండ్‌ను స్వాధీనం చేసుకోవడం అంత సులువైన పని కాదు. ఇప్పుడు.. యూరోపియన్ యూనియన్‌లో భాగమైన డెన్మార్క్, నాటో కూటమిలో సభ్యదేశంగా ఉన్న కెనడాలకు ట్రంప్ అంటే కాలిపోతోంది.

# ఏడాది తర్వాత ఎన్నికల వేడే...

వరంగల్, ఫిబ్రవరి 21　ఎన్నికల ముందు అభ్యర్థుల ప్రచార హోరు.. పార్టీలలో చేరికల జోరు కనిపిస్తుంది. ఎన్నికలు ముగిసిన మరుక్షణం, ఎక్కడి దొంగలు అక్కడే గప్ చుప్ అనేలా పరిస్థితి మారిపోతుంది. కానీ ఓ నియోజకవర్గంలో మాత్రం నిత్య కళ్యాణం పచ్చ తోరణం అన్నట్లు ప్రతిరోజు ఎన్నికల సీన్ కనిపిస్తోం దట. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు పోటాపోటీగా నాయకులను, కార్యకర్తలను తమ పార్టీలలో చేర్చుకుంటూ పొలిటికల్ హీట్ పెంచేస్తుండటం చర్చల్లో నలుగుతుంది. లోకల్ బాడీ ఎలక్షన్స్‌లో సత్తా చాటుకోవడానికి అక్కడ రెండు పార్టీ నేతలు పొలిటికల్ హీట్ పెంచుతున్నారంట.. .ఎన్నికల ముందు పార్టీలు తమ బలం పెంచు కునేందుకు ఇతర పార్టీలలోని నాయకులను చేర్చుకోవడం.. ఎవరు వచ్చినా వెల్కమ్ చెప్పడం రొటీన్‌గా జరిగేదే .. అయితే అసెంబ్లీ ఎన్నికలతో పాటు లోకసభ ఎలక్షన్స్ ముగిసినా.. ఉమ్మడి వరంగల్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు నాయకులు, కేడర్న్ చేర్చుకోవడానికి పోటాపోటీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నాయకులు, కార్యకర్తల దగ్గరకి వెళ్లి బాబ్బాబు మా పార్టీలోకి రండి అంటూ రెండు పార్టీల్లోని నాయకులు గ్రామాల మీద పడుతుండడంతో.. ఇదేందయ్యా అంటూ స్థానికులు ఆశ్చర్యపోతున్నారట.మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు, కాంగ్రెస్ నాయకురాలు ఝాన్సీ రెడ్డి మధ్య ఆధిపత్య పోరులో ఎవ్వరూ తగ్గట్లేదు. పాలకుర్తి నియోజకవర్గంలో నాదంటే నాదే పైచేయి అని చూపించుకునే ప్రయత్నం చేస్తున్నారు. సార్వత్రిక ఎన్నికలు ముగిసినా.. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని నియోజకవర్గంలో పట్టు కోసం ఎవరికి వారు వలసలను ప్రోత్సహిస్తూ పొలిటికల్ హీట్ పెంచేస్తున్నారు. తమ పార్టీల్లోకి ఎవరు వస్తానన్నా వెల్‌కమ్ చెప్పేస్తున్నారు. కొద్ది రోజుల క్రితం ఝాన్సీ రెడ్డికి కీలక అనుచరునిగా ఉన్న ఎస్సార్ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్‌రెడ్డిని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో ఎర్రబెల్లి తమ పార్టీలో చేర్పించి కాస్త పైచేయి సాధించాడు. అయితే దానికి కౌంటర్ గా ఎర్రబెల్లి అనుచరుడు బిల్లా సుధీర్ రెడ్డిని ఝాన్సీరెడ్డి కోడలు , ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గాంధీ భవన్ వేదికగా కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఇలా ఒకరికొకరు తగ్గేదేలే అంటూ వలసల పర్వానికి తెరలేపితే, బీఆర్ఎస్ లో చేరిన శ్రీనివాస్‌రెడ్డి ఇంకాస్త దూకుడు పెంచారు. రాయపర్తి నియోజకవర్గం లోని తండాలలో తిరుగుతూ 15 రోజుల్లోనే 1200 మందికి పైగా గ్రామీణ స్థాయి కార్యకర్తలను బీఆర్ఎస్‌లో చేర్చారు. స్వచ్ఛంద సేవా కార్యక్రమాలతో ప్రజలకు దగ్గరైన శ్రీనివాస్ రెడ్డి, ఝాన్సీ రెడ్డికి కంట్లో నలుసులా మారారని చర్చ జరుగుతుంది. గత కొద్ది రోజులుగా స్పీడ్ పెంచిన శ్రీనివాస్‌రెడ్డి జయరామ్ తండా, బాలునాయక్ తండా, ఏకేతండా, పెరికవేడు, మైలారం, సన్నూరు గ్రామాల్లోని కాంగ్రెస్ శ్రేణులను వందల సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేర్చుకుని గులాబీ కండువా కప్పారు. మరోవైపు పాలకుర్తి మండలంలోనూ కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్‌లోకి వలసలపర్వం కొనసాగుతోంది.స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా అమలు చేయట్లేదని.. ఆ అసంతృప్తితో కాంగ్రెస్ నుంచి ప్రతిపక్ష పార్టీలోకి వలసలు పెరగడానికి కారణమన్న చర్చ నియోజకవర్గంలో జరుగుతోంది. మరోవైపు మార్పు కోసం ఓటు వేస్తే కనీసం తమను ఝాన్సీరెడ్డి పట్టించుకోవట్లేదని, ఇచ్చిన హామీల అమలు పక్కన పెడితే.. కష్టాల్లో ఉన్న కార్యకర్తలను పరామర్శించి భరోసా ఇచ్చేందుకు సైతం తమ నాయకురాలు రావట్లేదని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు అసహనం వ్యక్తం చేస్తున్నాయంట . ఇదే అదనుగా బీఆర్ఎస్ నాయకులు ప్రజల్లో తిరుగుతూ, కాంగ్రెస్ శ్రేణులను ఆకట్టుకోవడంలో సక్సెస్ అవుతున్నారని పొలిటికల్ సర్కిల్స్‌లో టాక్ వినిపిస్తోంది.కొద్దిరోజుల నుండి మాజీ మంత్రి ఎర్రబెల్లి సైతం నియోజకవర్గంలో తిరుగుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు బీఆర్ఎస్ క్యాడర్‌ని సంసిద్ధం చేస్తున్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో 6 జడ్పీటీసీలు, 6 మండల ప్రజా పరిషత్తులను గులాబీ పార్టీ క్లీన్ స్వీప్ చేయబోతోందని ప్రచారం చేస్తూ క్యాడర్లో ఉత్సాహం నింపుతున్నారు. అదలా ఉంటే క్షేత్రస్థాయిలో ఝాన్సీ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తీరుతో విసుగు చెందిన క్యాడర్ సైతం ఎర్రబెల్లి వైపే మొగ్గుచూపుతోందని కాంగ్రెస్ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఆ క్రమంలో హస్తం నీడ నుంచి బయటకు వచ్చి పలువురు కారు ఎక్కేస్తున్నారని.. పరిస్థితి చక్కదిద్ది ఆ వలసలకు చెక్ పెట్టకపోతే.. స్థానిక సంస్థల ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో హస్తం పార్టీకి మొండి చేయి తప్పదనే చర్చ జరుగుతుంది.

# బీసీల ఛుట్టూనే రాజకీయం

హైదరాబాద్,, ఫిబ్రవరి 21 తెలంగాణలో రాజకీయాలు బీసీల చుట్టూనే తిరుగుతున్నా యా? అధికార కాంగ్రెస్ పార్టీ వేసిన అస్త్రానికి విపక్షాల్లో వణుకు మొదలైందా? అదే జరిగితే తమ పరిస్థితి ఏంటని నేతలు ఎందుకంటున్నారు? వచ్చే ఎన్నికలు బీసీల చుట్టూనే రాజకీయాలు తిరుగుతాయా? అదే జరిగితే బీఆర్ఎస్ పరిస్థితి ఏంటనేది అసలు చర్చ. దీనిపై హైకమాండ్ నుంచి నేతలకు ఎలాంటి సంకేతాలు వచ్చాయి?రాజకీయాల్లో ఎత్తుకు పైఎత్తులు వేయాలి. సమయం, సందర్భంగా వ్యవహరించిన వారు మాత్రమే నిలదొక్కుకుంటారు. లేకుంటే వెనుకబడిపోవడం ఖాయం. తెలంగాణలో రాజకీయాలు ఇప్పుడు బీసీల చుట్టూనే తిరుగుతోంది. కాంగ్రెస్ ప్లాన్ ప్రకారం బీసీలకు రాజ్యాధికారం కావాలనే పట్టుబడుతున్నారు ఆ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ. ఈ క్రమంలో తెలంగాణలో ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏడాదిలోపు కులగణన చేపట్టారు. రాష్ట్ర జనాభాలో బీసీలు 56 శాతం ఉందని నివేదిక తేల్చింది.తెలంగాణకు భవిష్యత్తులో బీసీ వ్యక్తి ముఖ్యమంత్రి అవుతాడని బయటపెట్టారు టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్. రాష్ట్రానికి బీసీ వ్యక్తిని సీఎం చేయడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఐదేళ్లు కొనసాగుతారని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికలు బీసీల చుట్టూనే తిరుగుతాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుందామని ఓబీసీ సెల్ కార్యవర్గ సభ్యులకు పిలుపునిచ్చారు ఆయన.ఈ వ్యవహారంపై మిగతా రాజకీయ పార్టీల్లో చర్చ మొదలైంది. 2014 ఎన్నికల్లో బీసీ వ్యక్తి సీఎం అనే నినాదాన్ని ఎత్తుకుంది టీడీపీ. ఆ సమయంలో టీడీపీకి బాగానే సీట్లు వచ్చాయి. ఇక 2023 నాటికి వద్దాం. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో నల్గొండలో జరిగిన బహిరంగ సభలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక ప్రకటన చేశారు. బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ వ్యక్తి సీఎం అవుతారని చెప్పుకొచ్చారు ఆయన.కాంగ్రెస్‌ను దెబ్బకొట్టడానికి అప్పట్లో ఈ ఫార్ములాను అమిత్ షా ఉపయోగించారనే ప్రచారం సాగింది. ప్రస్తుతానికి వచ్చేద్దాం.. రాహుల్‌గాంధీ మొదటి నుంచి బీసీ నినాదం ఎత్తుకున్నారు. ఈ విషయంలో బీజేపీ తర్జన భర్జన పడుతోంది. ఏం చెయ్యాలో తికమక పడుతోంది.

కనీసం కాంగ్రెస్ డిమాండ్ చేస్తున్నట్లుగా కులగణన చేయడానికి ముందుకు రావడంలేదు.ఇక బీఆర్ఎస్ విషయానికొద్దాం. టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ చేసిన కామెంట్స్ బీఆర్ఎస్‌లో అప్పుడే అలజడి మొదలైనట్టు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. రాబోయే రోజుల్లో కాబోయే ముఖ్యమంత్రి బీసీయేనని చెప్పడంతో ఒక్కసారిగా నేతలు షాకయ్యారు. దీనిపై ఏ ఒక్కరూ నోరు ఎత్తకూడదని సంకేతాలు వెళ్లినట్టు ప్రచారం మొదలైపోయింది.2014 ఎన్నికల్లో తెలంగాణ వస్తే దళితుడ్ని సీఎం చేస్తామని కేసీఆర్ పదేపదే చెప్పుకొచ్చారు. గడిచిన పదేళ్లు బీఆర్ఎస్ పాలనలో బీసీ, మహిళలకు సరైన ప్రాధాన్యత దక్కలేదని చాలామంది నేతల మాట. ప్రస్తుతం టీపీసీసీ చీఫ్ విసిరిన బీసీ బాణం.. అప్పుడే ఆ పార్టీలో చర్చకు దారితీసిందని సమాచారం. మరి జాతీయ పార్టీల మాదిరిగా బీఆర్ఎస్ పార్టీ కూడా బీసీ నినాదం ఎత్తుకుంటుందా? అన్నదే అసలు పాయింట్. మొత్తానికి కాంగ్రెస్ ట్రాప్‌లో కారు పడినట్టేనని అంటున్నారు.

# అందుబాటులోకి మరో వెటర్నరీ వ్యాక్సిన్ సెంటర్

నిజామాబాద్,, ఫిబ్రవరి 21తెలంగాణలో భారీ వెటర్నరీ వ్యాక్సిన్ ప్రొడక్షన్ సెంటర్ అందుబాటులోకి రానుంది. దేశంలోనే అతి పెద్దదిగా టీకాల ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రేవంత్ సర్కార్ డిసైడ్ అయింది. హైదరాబాద్ శివారు రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం మామిడిపల్లిలో ఈ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఎనిమిది ఎకరాల విస్తీర్ణంలో అత్యాధునిక వసతులతో రూ.300 కోట్లతో దీన్ని నిర్మించనున్నారు. ఈ మేరకు తెలంగాణ పశుసంవర్ధక శాఖ ప్రతిపాదనలు సైతం సిద్ధం చేసింది. సీఎం రేవంత్‌రెడ్డి ఆమోదం తర్వాత.. దీని ఏర్పాటు కార్యాచరణ ప్రారంభం కానున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.ప్రస్తుతం హైదరాబాద్ శాంతినగర్‌లోని పశుసంవర్ధక శాఖ సముదాయంలో టీఎస్‌వీబీఆర్ఐ సెంటర్ ఉంది. ఇది పశువుల ఆరోగ్యంపై రీసెర్చ్, వ్యాధుల నిర్ధారణ, వ్యాక్సిన్ ఉత్పత్తి తదితర సేవలను అందిస్తోంది. గోట్‌ఫాక్స్‌తోపాటుగా మరో ఆరు రకాల వ్యాక్సిన్‌ను ఈ సెంటర్‌లో ఉత్పత్తి చేస్తున్నారు. ఏపీ, కర్ణాటక, తమిళనాడు, ఛత్తీస్‌గఢ్, పంజాబ్ సహా మరో 14 రాష్ట్రాలకు టీఎస్‌వీబీఆర్ఐ సెంటర్ నుంచే వ్యాక్సిన్లు సరఫరా చేస్తున్నారు. దీంతో టీకాల ఉత్పత్తిని పెంచటంతో పాటుగా.. కొత్త టీకాలను అభివృద్ధి చేయాలని భావిస్తున్నారు. అందులో భాగంగా కొత్తగా టీకాల ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది. అందుకు అవసరమైన భూమి కోసం పలు ప్రాంతాలను సైతం పరిశీలించారు. హైదరాబాద్ శివారు మామిడిపల్లిని ఎంపిక చేసి డీపీఆర్ రూపకల్పనకు ఆదేశాలిచ్చారు.దేశంలో ప్రస్తుతం నేషనల్ రీసెర్చ్ సెంటర్ ఆన్ ఈక్విన్స్, ఇండియన్ వెటర్నరీ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, ఇండియన్ ఇమ్యునోలాజికల్స్ లిమిటెడ్ ఉన్నాయి. ఈ సెంటర్ల కంటే భారీ సామర్థ్యం, అధునాతన వసతులు, టెక్నాలజీతో హైదరాబాద్‌లో పశువైద్య వ్యాక్సిన్ ప్రొడక్షన్ సెంటర్ నిర్మించనున్నారు. ఇందులో బ్యాక్టీరియల్, వైరల్ వ్యాక్సిన్ ప్రొడక్షన్ ప్లాంట్లు, యానిమల్ బ్రీడింగ్ సెంటర్, ఈటీపీ, క్వాలిటీ కంట్రోల్, యానిమల్ టెస్టింగ్ ల్యాబ్‌లు, ఆర్అండ్‌డీ, రా మెటీరియల్, ఫినిష్డ్ స్టోర్స్, ప్యాకేజింగ్, స్టాఫ్ క్వార్టర్స్ నిర్మించనున్నారు. రీసెర్చ్ చేసేందుకు ఏకంగా రూ.100 కోట్లతో అధునాతన యంత్రాలను కూడా ఏర్పాట చేయనున్నారు. ప్రతి యూనిట్‌కు నలుగురు చొప్పున వెటర్నరీ నిపుణులను నియమిస్తారు. కొత్తగా 200 మంది సిబ్బందిని కూడా నియమించుకోనున్నారు. కేంద్రం సహకారంతో ఈ వ్యాక్సిన్ సెంటర్ నిర్మించాలని సర్కార్ యోచిస్తోంది.

## మరో 2 నెలలు కాళేశ్వరం కమిషన్ పొడిగింపు

హైదరాబాద్,, ఫిబ్రవరి 21కాళేశ్వరం ప్రాజెక్టులో నాణ్యతా లోపాలు, అవినీతి తదితర అంశాలపై విచారిస్తోన్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గడువు మరో రెండు నెలలు పెంచారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల కుంగుబాటు, లోపాలు,అవకతవకలపై న్యాయ విచారణకు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అయితే విచారణ పూర్తికాకపోవడంతో ప్రభుత్వం మరోసారి గడువును పొడిగించింది. ఈ మేరకు ఉత్తర్వులు విడుదల చేసింది. ఏప్రిల్ 30వ తేదీ వరకు కమిషన్ గడువు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతేడాది మార్చిలో ప్రభుత్వం కమిషన్‌ను ఏర్పాటు చేయగా ఏప్రిల్ నుంచి విచారణ ప్రక్రియ ప్రారంభించింది.ఇప్పటికే నీటిపారుదల శాఖ ఈఎన్‌సీలు, మాజీ ఈఎన్‌సీలతో పాటు చీఫ్ ఇంజనీర్లు, ఎస్ఈలను విచారించిన కమిషన్.. ఇక నీటిపారుదల శాఖ కార్యదర్శులుగా, ఇతర హోదాల్లో పనిచేసిన ప్రస్తుత, మాజీ ఐఏఎస్‌లను విచారించి బ్యారేజీల నిర్మాణంలో కీలక నిర్ణయాలు ఎవరు తీసుకున్నారన్న అంశంపై సాక్ష్యాలను సేకరించేందుకు సన్నద్ధమైంది. కాంట్రాక్ట్‌ఏజెన్సీలు, సబ్ కాంట్రాక్ట్ సంస్థలూ విచారణకు రావాల్సి ఉండడంతో మరోసారి గడువు పొడిగించారు.కాళేశ్వరం కమిషన్ గడువును ప్రభుత్వం ఇప్పటికే రెండుసార్లు పొడిగించింది. కమిషన్ ఏర్పాటు చేసినప్పుడు తొలుత జూన్ 30 వరకు గడువు ఇచ్చారు. ఆ టైంలోగా నివేదికను సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కానీ, విచారించాల్సిన అధికారులు ఎక్కువ మంది ఉండడం, ప్రాజెక్టులో చాలా వరకు సాంకేతికాంశాలు ముడిపడి ఉండడంతో విచారణ పూర్తి కాలేదు.

# ఈటెల వర్సెస్ అరుణ

హైదరాబాద్, ఫిబ్రవరి 21 తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి ఎంపిక క్లయిమాక్స్‌కు చేరిందా? రేసులో ఇద్దరు నేతలు మిగిలారా? ఎవరి వైపు అధిష్టానం మొగ్గ చూపుతుంది? తొలుత ఈటెల వైపు మొగ్గు చూపినా, అరుణ అయితే బెటరని ఓ అంచనాకు వచ్చిందా? ఈటెలకు మరో పదవి ఇవ్వాలనే ఆలోచన చేస్తోందా? దీనిపై ఆ పార్టీలో ఎలాంటి చర్చ జరుగుతోంది?తెలంగాణ బీజేపీ కొత్త అధ్యక్షుడి ఎంపిక ఆలస్యమవుతోంది. తొలుత జనవరి సెకండ్ వీక్‌లో ప్రకటన వస్తుందని జోరుగా వార్తలు వచ్చాయి. ఇప్పుడు ఫిబ్రవరి చివరలో అని అంటున్నారు. ప్రస్తుతం అధ్యక్షుడు కిషన్ రెడ్డి మాత్రం స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే కొత్త అధ్యక్షుడు రాబోతున్నారని వరంగల్ పర్యటనలో వెల్లడించారు. దీంతో పార్టీలో ఏం జరుగుతోందన్న చర్చ నేతలు, కార్యకర్తల్లో మొదలైంది.తెలంగాణలో రాజకీయాలు ప్రస్తుతం బీసీల చుట్టూనే తిరుగుతోంది. రాష్ట్ర జనాభాలో 56 శాతం బీసీలు ఉన్నట్లు కులగణన నివేదిక తేల్చింది. ఈవిషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా వెల్లడించారు. సంస్థల ఎన్నికల్లో మా పార్టీ 42 సీట్లను బీసీలకు ఇస్తామన్నారు. రిజర్వేషన్ల విషయంలో కేంద్రం వెనక్కి తగ్గినా, పార్టీ పరంగా తాము సీట్లు కేటాయిస్తామని స్వయంగా వెల్లడించారు. ఈ క్రమంలో బీజేపీ ఆలోచనలో పడింది.తొలుత ఈటెలను నియమించాలనే దాదాపు ఓ అంచనాకు వచ్చారు. కాంగ్రెస్ పార్టీని అనుసరిస్తే ఆ ట్రాప్‌లో పడ్డామనే అపవాదు వస్తుందని కమలనాథులు భావిస్తున్నారట. ఎలాంటి సమస్య లేకుండా మహిళకు అప్పగిస్తే బాగుంటుందని మెజార్టీ నేతలు చెబుతున్నారు. అలాగైతే రేసులో ఉన్న ఏకైన మహిళ డీకె అరుణ. మహిళా కోటాలో ఆమెని ఎంపిక చేసే అవకాశాలు ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. అదే జరిగితే ఈటెలకు బిగ్ షాక్ తప్పదని అంటున్నారు.బీజేపీ ఆలోచన వెనుక కారణాలు చాలానే ఉన్నాయట. స్థానిక సంస్థల ఎన్నికల ముందు అధ్యక్షురాలిగా డీకే అరుణను నియమిస్తే పార్టీ మంచి ఫలితాలు వస్తాయని లెక్కలు వేస్తోందట ఆ పార్టీ. దీనిద్వారా దక్షిణ తెలంగాణ లో పార్టీ పట్టు సాధించేందుకు అవకాశాలు ఉంటాయని అంటున్నారు. ప్రస్తుతం తెలంగాణలో ప్రధాన పార్టీలు మహిళలకు అధ్యక్ష పదవి ఇచ్చిన సందర్భం లేదు.



ఇది పార్టీకి కలిసి వస్తుందని భావిస్తోందిడీకే అరుణ విషయానికొస్తే.. మూడుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేసిన అనుభవం ఆమె సొంతం. ప్రస్తుతం మహబూబ్‌నగర్ ఎంపీగా కొనసాగుతున్నారు. అరుణకు పగ్గాలు అప్పగిస్తే పార్టీ బలోపేతం అంచనా వేస్తున్నారు. గతంలో కర్ణాటక రాష్ట్ర ఎన్నికల ఇన్‌ఛార్జ్‌గా పని చేశారామె. కేంద్రం వైనార్టీ, వక్ఫ్ బోర్డు ఆస్తుల కమిటీలో సభ్యురాలిగా కొనసాగుతున్నారు.సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీగా గెలిచిన తర్వాత తెలంగాణ నుంచి కేంద్రమంత్రిగా డీకే అరుణకు అవకాశం కల్పిస్తారని ఆమె వర్గీయులు భావించారు. అయితే ఆ పదవి బండి సంజయ్‌కు దక్కింది. మరో పదవి వస్తుందని ఆమె చాలా ఆశలు పెట్టారు. ఇటీవల జరిగిన రాష్ట్రాల్లో ఎన్నికల్లో వరుసగా బీజేపీ విజయం సాధించింది. ఈ క్రమంలో ఢిల్లీ స్థాయిలో పైరవీలు మొదలైనట్టు తెలుస్తోంది. మొత్తానికి తెలంగాణ బీజేపీ నేతల ఉత్కంఠకు ఎప్పుడు తెరపడుతుందో చూడాలి.

## ఖచ్చితంగా ఐదేళ్లుంటాం

కరీంనగర్,కరీంనగర్ లో మంత్రి శ్రీధర్బాబు హాట్ కామెంట్స్ చేసారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పటిష్టంగా ఉంది...ఐదేళ్ళ ఢోకా లేదు. కాంగ్రెస్ పార్టీ పటిష్టంగా, నాయకులు ఐక్యంగా ఉన్నారు. గ్రాఫ్ తగ్గిందని, లుకలుకలు ఉన్నాయని విపక్షాలు భ్రమలో ఉన్నాయి. బిఅర్ఎస్ ప్రత్యక్షంగా, పరోక్షంగా బిజేపి కి సపోర్ట్ చేస్తుంది.

## బ్రిటీషు దుష్టపాలనపై ఎదిరించి తిరుగుబాటు చేసిన తెలుగు వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి - -నేడు ఆయన వర్ధంతి




( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

భారతదేశంలో తొలి స్వాతంత్ర్య తిరుగుబాటు 1857లో మొదలైంది. కానీ అంతకు పదేళ్ల ముందే బ్రిటీష్ వారిపై తిరుగుబాటు చేసిన తెలుగు వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి. 1846 జూన్ నెలలో మొదలైన నరసింహారెడ్డి తిరుగుబాటు 1847 ఫిబ్రవరిలో ఆయన వీరమరణంతో ముగిసింది. ఈ 8 నెలల కాలంలో బ్రిటీష్ వారిని ముప్పుతిప్పలు పెట్టి.. మూడు కాదు ముప్పై చెరువుల నీళ్లు తాగించాడు నరసింహారెడ్డి. తనకు రావాల్సిన భరణాన్ని ఇవ్వకుండా.. తన అనుచరుడిని అతి దారుణంగా బ్రిటీష్ వాళ్లు చంపేయడంతో వాళ్లపై తిరుగుబాటు చేస్తాడు ఉయ్యాలవాడ. కోయిలకుంట్లతో పాటు మరికొన్ని ధనాగారాలపై తన అనుచరులతో దాడి చేసి.. వాటిని దోచేస్తాడు నరసింహారెడ్డి. ఆ తర్వాత ఆయన కోసం బ్రిటీష్ వాళ్ళ వెతుకుతారు. తనను పట్టుకోవాలని చూసిన బ్రిటీష్ వాళ్లను కూడా చంపేస్తాడు రెడ్డి. అంతేకాకుండా ఎప్పటికప్పుడు వాళ్ల ఖజానాలపై పడి తుపాకులతో పాటు నగదును కూడా దోచుకెళ్లేవాడు ఉయ్యాలవాడ. ఆ రోజుల్లోనే ఉయ్యాలవాడను పట్టుకుంటే 1000 రూపాయల నజరానా ప్రకటించింది బ్రిటీష్ ప్రభుత్వం. దాన్నిబట్టి ఆయన ఎంతగా వాళ్లను భయపెట్టాడో అర్థం చేసుకోవచ్చు. కడప స్పెషల్ కమిషనర్ కేసు విచారణ జరిపి, నరసింహారెడ్డి ప్రభుత్వంపై తిరుగుబాటు చేయడమేకాక, హత్యలకు, దోపిడీలకు, పాల్పడినట్లు తీర్పు చెబుతూ, ఉరిశిక్ష విధించాడు. 1847 ఫిబ్రవరి 22న ఉదయం 7 గంటలకు జుర్రేటి వద్ద ఉయ్యాలవాడ నరసింహారెడ్డిని కలెక్టర్ కాక్రేన్ సమక్షంలో బహిరంగంగా ఉరితీసింది బ్రిటిషు ప్రభుత్వం. విప్లవకారులని భయభ్రాంతులను చేయడానికి నరసింహారెడ్డి తలను 1877 దాకా కోయిలకుంట్ల కోటలో ఉరికొయ్యకు వ్రేలాడదీసే ఉంచారు.

## భారత తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్

### -నేడు ఆయన వర్ధంతి



( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖా మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్. ఆయన అసలుపేరు 'మొహియుద్దీన్ అహ్మద్', 'అబుల్ కలాం' అనేది బిరుదు, 'ఆజాద్' కలంపేరు. ఆలియా బేగమ్, ఖైరుద్దీన్ అహమ్మద్ లకు 1888 నవంబరు 11 న మక్కాలో జన్మించాడు. ఖిలాఫత్ ఉద్యమం, సహాయ నిరాకరణోద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని 10 సంవత్సరాలపాటు జైలుశిక్ష అనుభవించాడు. భారత ప్రభుత్వంలో 11 సంవత్సరాలపాటు విద్యాశాఖామంత్రిగా పనిచేసాడు. ఆయన భారతదేశ మొదటి విద్యాశాఖ మంత్రిగా పని చేశారు. నవంబర్ 11న ఆయన జన్మదినం సందర్భంగా మన దేశంలో జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపుకుంటారు. 1947 ఆగస్టు 15 నుండి అంటే స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి 1958 ఫిబ్రవరి 2 వరకు కేంద్ర విద్యా శాఖ మంత్రిగా సేవలు అందించారు. ఈయన సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం ఈయనకు భారతరత్న అవార్డు సైతం ఇచ్చింది. అంతేకాదు ఈయన పేరిట పలు విద్యాసంస్థలు కూడా నెలకొల్పబడ్డాయి. అబుల్ కలాం మంత్రిగా ఉన్న సమయంలో ఢిల్లీలోని ప్రసిద్ధ జామియా మిలియా ఇస్లామియా విశ్వవిద్యాలయం సహా భారతదేశం అంతటా వివిధ కళాశాలలు మరియు విశ్వవిద్యాలయాలు స్థాపించబడ్డాయి. ఈయన సేవలకు గుర్తుగా 2008లో భారత ప్రభుత్వం ఆయన పుట్టినరోజును జాతీయ విద్యా దినోత్సవంగా నిర్ణయించింది. మౌలానా అబుల్ కలాం ఆజాద్ మక్కానగరంలో 1888 నవంబరు 11 న జన్మించాడు. అతని వంశస్థులు బాబర్ రోజుల్లో హేరాత్ (ఆఫ్ఘనిస్తాన్లో ఒక నగరం) కు చెందిన వారు. ఆజాద్ ముస్లిం పండితులు, లేదా మౌలానాల వంశం నుండి వచ్చాడు. అతని తల్లి ఒక అరబ్, షేక్ మహ్మద్ జహీర్ వత్రి, అతని తండ్రి మౌలానా ఖైరుద్దీన్ ఆఫ్ఘన్ మూలాల ఉన్న ఒక బెంగాలీ ముస్లిం. ఖైరుద్దీన్ సిపాయి తిరుగుబాటు సమయంలో భారతదేశం నుండి మక్కా వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. 1890 లో అయన తన కుటుంబంతో కలకత్తా వెళ్లాడు. ఆజాద్ సంప్రదాయ ఇస్లామిక్ విద్య అభ్యసించాడు. అతని విద్య ఇంట్లోనే సాగింది. మొదట తండ్రి, పిదప ఉపాధ్యాయులు ఇంట్లోనే బోధించారు. ఆజాద్ మొదట అరబిక్, పెర్షియన్ నేర్చుకున్నాడు. తరువాత తత్వశాస్త్రం, రేఖాగణితం, గణితం, బీజగణితం అభ్యసించాడు. స్వీయ అధ్యయనం ద్వారా ఇంగ్లీష్, ప్రపంచ చరిత్ర, రాజకీయాలు నేర్చుకున్నాడు. ఆజాద్ మౌలానా అగుటకు కావలసిన మత శిక్షణ పొందాడు. అతను దివ్య ఖురాన్ పై భాష్యం వ్రాసాడు.. అతను జమాలుద్దీన్ ఆఫ్ఘానీ పాన్-ఇస్లామిక్ సిద్ధాంతాలలో, అలిగర్ సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ ఆలోచనలో ఆసక్తి చూపేవాడు. పాన్-ఇస్లామిక్ భావాలతో అతను ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్, ఈజిప్ట్, సిరియా, టర్కీ సందర్శించాడు. ఇరాక్ లో అతను ఇరాన్ రాజ్యాంగ ప్రభుత్వ స్థాపనకు పోరాటం సల్పుతున్న నిర్వాసిత విప్లవ కారులను కలుసుకున్నాడు. ఈజిప్ట్ లో అతను షేక్ ముహమ్మద్ అబ్దుహ్, సయిద్ పాషా వంటి అరబ్ ప్రపంచంలోని ఇతర విప్లవకారులను కలుసుకున్నారు. అతను కాన్స్టాంటినోపుల్లో యంగ్ టర్క్స్ భావాలతో పరిచయం పెంచుకున్నాడు. ఈ పరిచయాలు అన్ని అతనిని ఒక జాతీయవాద విప్లవవాదిగా రూపాంతరం చెందించాయి. విదేశాల నుంచి తిరిగొచ్చిన అనంతరం ఆజాద్, బెంగాల్ కు చెందిన అరవింద ఘోష్, శ్రీ శ్యాం సుందర్ చక్రవర్తి వంటి ప్రముఖ విప్లవకారులను కలుసుకున్నారు, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు ఉద్యమాన్ని చేపట్టారు. విప్లవాత్మక చర్యలు బెంగాల్, బీహార్ లకు పరిమితం అగుట ఆజాద్ కు తెలిసి రెండు సంవత్సరాల లోపల, మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉత్తర భారతదేశం, బాంబే లాంటి ప్రాంతాలలో రహస్య విప్లవ కేంద్రాలు ఏర్పాటుచేసారు. ఆసమయంలో విప్లవ వాదులు ముస్లింల విప్లవ వ్యతిరేకులుగా భావించసాగారు ఎందుకంటే బ్రిటిష్ ప్రభుత్వం భారతదేశ స్వాతంత్ర్య పోరాటానికి వ్యతిరేకంగా ముస్లిం కమ్యూనిటీని ఉపయోగిస్తుందని భావించాడు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ తన సహచరులను ముస్లింల పట్ల వారి పగను పోగొట్టటానికి ప్రయత్నించాడు. 1912 లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉర్దూలో ' అల్ హిలాల్' వార పత్రిక ముస్లింల మధ్య విప్లవాత్మక భావాలను పెంచడానికి ప్రారంభించారు. అల్ హిలాల్ మోర్లే-మింటో సంస్కరణల ఫలితంగా రెండు వర్గాల మధ్య చెలరేగిన సంఘర్షణల తర్వాత హిందూ మతం-ముస్లిం వర్గాల మధ్య ఐక్యత కుదుర్చటంలో ఒక ముఖ్యమైన పాత్ర పోషించింది. 'అల్ హిలాల్' అతివాద భావనల ఒక విప్లవాత్మక ధ్వనిగా మారింది. ప్రభుత్వం వేర్పాటువాద భావనల ప్రచారకునిగా "అల్- హిలాల్"ను భావిస్తింది. ప్రభుత్వం దానిని 1914 లో నిషేధించింది. ఆజాద్ భారతీయ జాతీయ వాదం, హిందూ -ముస్లిం ఐక్యత ఆధారంగా విప్లవాత్మక ఆలోచనలతో మరో పత్రికను "అల్ బలఘ్" ప్రారంభించారు. 1916 లో ప్రభుత్వం ఈ పత్రికను కూడా నిషేధించారు, రాంచిలో ఆజాద్ ను నిర్బంధించారు. ఆతరువాత మొదటి ప్రపంచ యుద్ధం 1920 తర్వాత విడుదల చేసారు. విడుదల తరువాత ఆజాద్ ఖిలాఫత్ ఉద్యమం ద్వారా ముస్లిం కమ్యూనిటీలో బ్రిటిష్ వ్యతిరేక భావాలు పెంచారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ గాంధీజీ ప్రారంభించిన "సహాయ నిరాకరణ" ఉద్యమం ను సమర్ధించి 1920 లో భారత జాతీయ కాంగ్రెస్ లో చేరాడు. ఇతడు ఢిల్లీ కాంగ్రెస్ ప్రత్యేక సెషన్ అధ్యక్షుడు గా (1923) ఎన్నికయ్యాడు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ 1940 (రాంగడ్) లో కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికయ్యాడు , 1946 వరకు ఆ పదవిలో ఉన్నాడు. అతను విభజనకు వ్యతిరేకి. విభజన అతని కలలను నాశనం చేసింది. హిందువులు , ముస్లింలు కలసి సహజీవనం చేస్తున్న ఒక ఏకీకృత దేశం బద్దలు అగుట అతని కలను నాశనం చేసి అతనిని విపరీతంగా బాధించింది. మౌలానా ఆజాద్ గాంధీజీ ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని 1930 లో అరెస్టు అయ్యాడు. అతనిని ఒక సంవత్సరంన్నర పాటు మీరట్ జైల్లో ఉంచారు. ఖిలాఫత్ ఉద్యమం, సహాయ నిరాకరణోద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని 10 సంవత్సరాలపాటు జైలుశిక్ష అనుభవించాడు. 1958 ఫిబ్రవరి 22 న మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ మరణించాడు. గాంధీజీ ఇతడిని భారత ప్లాటో అని, గాంధీ , నెహ్రూ ఇతడిని మౌలానా, మీర్-ఎ-కారవాన్ అని పిలిచేవాడు. భారత ప్రభుత్వం ఆయన మరణానంతరం 1992లో అతనికి భారతరత్న ఇచ్చి గౌరవించింది.

## లక్ష కోట్లతో ఇండియా అప్పు తీరిపోతుందే

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21, చదువుతుంటే సినిమా గుర్తుకు వస్తోంది కదూ. కానీ పై ఉపోద్ఘాతం సినిమా గురించి కాదు. కాల్పానిక సాహిత్యం అంతకన్నా కాదు. మొత్తంగా బ్యాంకుల్లో ఉండిపోయిన డబ్బు.. ఎవరు తీసుకోవడానికి ముందుకు రాని డబ్బు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా వేల కోట్లు ఉన్నాయి.. అవి సంవత్సరాలుగా అందులోనే మూలుగుతున్నాయి. ఓ నివేదిక ప్రకారం చాలామంది డబ్బులను పొదుపు చేసి మర్చిపోవడంతో అవన్నీ కూడా ఇన్ ఆక్టివ్ మోడ్ లోకి వెళ్లిపోతాయి. దీనినే బ్యాంకింగ్ పరిభాషలో నిర్వహణ లేని సొమ్ము అని పిలుస్తారు. అయితే క్లెయిమ్ చేయని డబ్బు కొన్ని వేల కోట్ల వరకు ఉంటుందట. ఆ డబ్బు సేవింగ్స్, కరెంట్ అకౌంట్స్, టర్మ్ డిపాజిట్లు, లైఫ్ ఇన్సూరెన్స్ వంటి పాలసీల్లో ఉందట. బ్యాంకు డిపాజిట్లలో 62,000 కోట్లు, స్టాక్స్ లో 25 వేల కోట్లు, మ్యూచువల్ ఫండ్స్ లో 35వేల కోట్లు, ఈపీఎఫ్ లో 48 వేల కోట్లు, ఇన్సూరెన్స్ లో 21,500 కోట్ల రూపాయల నగదు ఉందట. ఇదంతా కలిపి లక్ష కోట్లు పై మాటే ఉందట.. అయితే ఈ డబ్బును కేంద్రం తీసుకోవడానికి అవకాశం లేకపోవడంతో అలానే ఉంటున్నదట. నిబంధనలు అందుకు అంగీకరించకపోవడంతో ఆ డబ్బు చాలా సంవత్సరాలుగా ఇన్ యాక్టివ్ మోడ్ లో ఉంటున్నదట. యాక్టివ్ మోడ్ లో ఉన్న డబ్బును ప్రభుత్వం తీసుకోవడానికి ఉండదు. నిబంధనలు కూడా అందుకు అంగీకరించవు. ఆ డబ్బును ఇతర మార్గాలకు మళ్లించే అవకాశం కూడా లేదు. ఆ డబ్బును ఏం చేస్తారనేది ఇప్పటివరకు తెలియదు. అయితే ఈ డబ్బు కనుక ప్రభుత్వం చేతికి వస్తే చాలావరకు అప్పు తీరుతుంది.. ప్రస్తుతం మన దేశపు అప్పు లక్షల కోట్లను దాటింది. ప్రభుత్వాలు పంచుట పథకాలకు పన్నులను మళ్లిస్తున్న నేపథ్యంలో కీలక రంగాలకు కేటాయింపులు లేకుండా పోయాయి. ఫలితంగా అభివృద్ధి కార్యక్రమాలకు అప్పులు తేవాల్సి వస్తోంది. ఆ అప్పులను దీర్ఘకాలిక వడ్డీ కింద చేర్చి.. ప్రతి ఏడాది కిస్తీల మాదిరిగా చెల్లించాల్సి వస్తోంది. అయితే ప్రభుత్వానికి గనక ఇలా మూలుగుతున్న డబ్బు చేరితే అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టవచ్చు. లేదా దేశం తెచ్చిన అప్పును కొంతలో కొంత తీర్చవచ్చు.. దానివల్ల ప్రభుత్వాలకు పన్నులు పెంచే అవకాశం ఉండదు. ధరలను పెంచే అవకాశం ఉండదు. పైగా పన్నులను తగ్గించవచ్చు. ధరల స్థిరీకరణ పై కూడా సమగ్రమైన నిర్ణయం తీసుకోవచ్చు. అయితే ఈ డబ్బు కొన్ని సంవత్సరాలుగా అలానే ఆయా విభాగాలలో ఉన్నట్టు తెలుస్తోంది. ఒకవేళ ఈ డబ్బు గనుక ప్రభుత్వం తీసుకోవాలి అనుకుంటే నిబంధనలను సరళతరం చేయవచ్చు. అయితే ప్రస్తుతం ఉన్న కేంద్ర ప్రభుత్వం ఆ నిర్ణయం తీసుకుంటుందా? లేదా? అనేది తెలియాల్సి ఉంది. మొత్తానికి ఇంత డబ్బు మూలుగుతున్న విషయం బయటకి తెలియడంతో జనాల్లో విస్తృతమైన చర్చ మొదలైంది.. ఆ డబ్బును బయటికి తీసుకొచ్చి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేస్తే దేశం బాగుపడుతుందని నెటిజన్లు పేర్కొంటున్నారు.

## టెస్లా కంపెనీ కోసం రాష్ట్రాలు పోటీ

ముంబై, ఫిబ్రవరి 21, టెస్లా ఇండియాలో వ్యాపారం ప్రారభించబోతోంది. ముందుగా కార్లు దిగుమతి చేసుకుని అమ్మబోతోంది. మెల్లగా ప్లాంట్ ఏర్పాటు చేయనుంది. ఇంత కాలం అధిక దిగుమతి పన్నుల కారణంగా టెస్లా కంపెనీ భారత్ లో కార్ల అమ్మకాలు చేపట్టలేదు. ఇప్పుడు ఇప్పుడు 40,000 డాలర్ల కంటే ఎక్కువ ధర ఉన్న హై-ఎండ్ కార్లపై కస్టమ్స్ సుంకాన్ని 110 శాతం నుంచి 70 శాతానికి కేంద్రం తగ్గించింది. దీంతో ఇండియాలో కార్యకలాపాలు ప్రారంభించాలని నిర్ణయించారు. . టెస్లా కంపెనీ కార్ల అమ్మకాలు మన దేశంలో ముందుగా మొదలవుతాయి. దీని కోసం ఇతర దేశాలలో ఉత్పత్తి అయిన ఆ కంపెనీ కార్లను దిగుమతి చేసుకుంటారు. జర్మనీ ప్లాంట్ నుంచి కార్లను ఇండియాకు దిగుమతి చేయనున్నారు. టెస్లా పవర్ ఇండియా పేరుతో పాత బ్యాటరీలను రీకండిషన్ చేయడానికి, విక్రయించడానికి తన బ్యాటరీ బ్రాండ్ రీస్టోర్‌ను ఇటీవలే ప్రారంభించింది. 2026 నాటికి దేశవ్యాప్తంగా 5,000 రీస్టోర్ బ్రాండ్ స్టోర్‌లను ప్రారంభించాలని యోచిస్తోంది. త్వరలో ప్లాంట్ పెట్టేందుకు ఎలాన్ మస్క్ నిర్ణయించారు. మస్క్ మాత్రం వ్యాపార ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. భారత్‌లో ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం వల్ల టెస్లా కారు ధరలు తగ్గడంతో పాటు పెద్ద మార్కెట్‌ను ఆకర్షించగలుగుతుంది. భారత్ ప్రభుత్వం కూడా ఈవీ ఉత్పత్తికి ప్రోత్సాహకాలు అందిస్తున్నందున అవకాశాలు అందిపుచ్చుకోవాలని అ?కుంటోంది. టెస్లా ప్లాంట్ కోసం.. నాలుగైదు రాష్ట్రాలు పోటీ పడుతున్నాయి. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన .. ఈవీ పాలసీలు మెరుగ్గా ఉన్న పలు రాష్ట్రాల విషయంలో టెస్లా ఆసక్తి చూపిస్తోంది. గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలు టెస్లాను తమ రాష్ట్రానికి ఆహ్వానించేందుకు గట్టి ప్రయత్నాలు చేస్తున్నాయి. భూమితో పాటు పారిశ్రామిక రాయితీలు ఇచ్చేందుకు సిద్దపడుతున్నాయి. మస్క్ పెట్టుబడి ప్రకటన చేశారు కానీ.. ప్లాంట్ పెడతారా.. ప్లాంట్ ఎప్పుడు పెడతారు అన్నది మాత్రం చెప్పలేదు. టెస్లా కోసం తెలుగు రాష్ట్రాలు కూడా గట్టిగా ప్రయత్నించే అవకాశం ఉంది. కియా కార్ల పరిశ్రమను తీసుకొచ్చినందున.. మరో సారి అలాంటి పెట్టుబడి తీసుకు వస్తే.. ఆటోమొబైల్ హబ్ గా మారే అవకాశం ఉంది. ఇందు కోసం కేంద్ర ప్రభుత్వ సహకారం తీసుకునే చాన్స్ ఉంది. అయితే గుజరాత్ కూడా రేసులో ఉంది. ఎలాన్ మస్క్ ఏ రాష్ట్రం వైపు మొగ్గు చూపుతారన్నది ఆసక్తికరంగా మారింది. అన్ని రాష్ట్రాలు తమ రాష్ట్రంలోనే ప్లాంట్ పెట్టేలా ప్రయత్నించనున్నాయి. తెలంగణ కూడా గట్టిగా ప్రయత్నిస్తోంది.

## క్రమబద్ధీకరణకు ఓకే...

హైదరాబాద్, ఫిబ్రవరి 21 తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు తీపి కబురు చెప్పింది. చాలా కాలంగా పెండింగ్‌లో ఉంటూ ప్రజలకు, రియల్ ఎస్టేట్ రంగానికి ఇబ్బందిగా మారిన ఎల్ఆర్ఎస్ పై కీలక నిర్ణయం తీసుకుంది. అనుమతి లేని లేఅవుట్ల క్రమబద్ధీకరణ(ఎల్ఆర్ఎస్)కు రేవంత్ సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారానికి మార్గం సుగమమైంది. కేవలం మూడు నెలల్లో తేల్చి క్రమబద్ధీకరించాలన్న ప్రభుత్వ ఆదేశాలతో అధికారులు రంగంలోకి దిగేశారు. క్షేత్రస్థాయిలో దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించేందుకు ప్రత్యేక టీమ్ లను రెడీ చేశారు. గడిచిన నాలుగేళ్లుగా పెండింగులోవున్న ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేసుకునే ఎట్టకేలకు మార్గం సుగమమైంది. ఎల్ఆర్ఎస్ ఫీజులోనూ 25 శాతం రాయితీ ఇచ్చింది ప్రభుత్వం. సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో నేరుగా క్రమబద్ధీకరణ ఫీజును చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. మార్చి 31లోగా రిజిస్ట్రేషన్లను పూర్తి చేసుకున్నవారికి మాత్రమే ఎల్ఆర్ఎస్ ఫీజులో రాయితీ వర్తించనుంది. బుధవారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, సీఎస్ శాంతికుమారి ఆధ్వర్యంలో ఈ అంశంపై సమీక్ష జరిగింది. ఎల్ఆర్ఎస్ స్కీమ్‌ను వేగంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని పేర్కొంది. అనుమతి లేని లే అవుట్ల ప్లాట్ల రిజిస్ట్రేషన్లపై గతంలో ప్రభుత్వం నిషేధం విధించింది. వాటిని కొనుగోలు చేసినవారికి నాలుగేళ్లుగా రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం లేకుండా పోయింది. వీరందరికీ ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. వ్యక్తిగతంగా ప్లాట్లు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ పెండింగులో ఉన్నవారు.. లే అవుట్లలో విక్రయం కాకుండా పెద్ద సంఖ్యలో మిగిలిన ప్లాట్లకు కూడా క్రమబద్ధీకరణ అమలయ్యేలా ప్రస్తుతం వెసులుబాటు కల్పించింది ప్రభుత్వం. ఒక లే అవుట్‌లో 10 శాతం ప్లాట్లు రిజిస్టర్ అయ్యాయి. మిగిలిన 90 శాతం ప్లాట్లు రిజిస్టరు కాలేదు. ఎల్ఆర్ఎస్ కింద వాటి క్రమబద్ధీకరణతోపాటు రిజిస్ట్రేషన్‌కు అవకాశం కల్పిస్తారు. ఇప్పటికే ప్లాట్లు కొనుగోలు చేసి విక్రయ దస్తావేజు కలిగిన వారంతా మార్చి 31లోగా స్పందిస్తే రాయితీ కూడా లభిస్తుంది. నాలుగేళ్లుగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం కోసం చాలామంది పేద ప్రజలు, రియల్ సెక్టార్ ఎదురు చూస్తోంది.

వారి ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకున్న ప్రభుత్వం, ఈ వెసులుబాటు కల్పించింది. దాన్ని వినియోగించుకోవాలని మంత్రులు సూచించారు. ఎల్ఆర్ఎస్ అమల్లో పలు వెసులుబాట్లు కల్పిస్తున్నందున నిషేధిత జాబితాలోని భూముల ప్లాట్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వం కల్పించిన వెసులుబాటులో ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. నేరుగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద సొమ్ము చెల్లించి రిజిస్ట్రేషన్లు చేసుకునే సౌకర్య కల్పించింది. అక్రమ లేఅవుట్లు, ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణకు అప్పటి బీఆర్ఎస్ సర్కారు ఎల్ఆర్ఎస్ (ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం)-2020 ను అమల్లోకి తెచ్చింది. రూ.వెయ్యి చొప్పున ఫీజు విధించి దరఖాస్తులు ఆహ్వానించింది. వారిలో చాలా మంది స్పందించారు. కొన్నింటిని పరిశీలించి పరిష్కరించారు. పలువురు కోర్టును ఆశ్రయించారు. దీంతో ఆ ప్రక్రియ మధ్యలో ఆగిపోయింది. ఈ మేరకు కోర్టు ఉత్తర్వులకు లోబడి ఫీజు చెల్లించి నిర్మాణాలకు అనుమతులు పొందారు కొందరు. అయితే మెజారిటీ దరఖాస్తులు మాత్రం పెండింగ్‌లో ఉండిపోయాయి. 14 శాతం ఫీజులు చెల్లించి భవన నిర్మాణాలకు అనుమతులు పొందారు. చాలా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం వీటిపై దృష్టి పెట్టడంతో కదలిక మొదలైంది.

## పార్టీ ఇమేజ్ కే కాషాయం ప్రాధాన్యం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 21, దేశ రాజధాని న్యూఢిల్లీకి తదుపరి ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేశారు. న్యూఢిల్లీ సీఎంగా రేఖా గుప్తా పేరును బీజేపీ ప్రకటించింది. బుధవారం సాయంత్రం రాజధానిలో బీజేపీ లేజిస్లేటివ్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి పేరును బీజేపీ అగ్రనాయకత్వం ప్రకటించింది. రేఖ గుప్తాను ఆ పార్టీ ఎమ్మెల్యేలంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అయితే రేఖాగుప్తా తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ వెంటనే సీఎం సీటును జాక్ పాట్ గా కొట్టేశారు. ఆమె షాలిమార్ బాగ్ అసెంబ్లీ నియోజక వర్గ నుంచి బీజేపీ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. దీంతో బీజేపీ 27ఏళ్ల కలను సాకారం చేసుకుంది. వాస్తవానికి బీజేపీలో సీఎంల ఎంపిక సాఫీగా కొనసాగుతుంది. ఎంత మంది సీనియర్లు సీఎం సీటు కోసం పోటీ పడినప్పటికీ వారందరినీ కూల్ చేసి.. ఆ పార్టీ పెద్దలైన మోదీ, అమిత్ షా ఎవరికి సీఎం పదవి అప్పగించాలని అనుకుంటారో వారికే అప్పగిస్తారు. ఈ క్రమంలోనే ఢిల్లీలో రేఖా గుప్తాకు ముఖ్యమంత్రిగా అవకాశం ఇచ్చారు. దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న రాజధాని ఢిల్లీకి ఫస్ట్ టైం ఎమ్మెల్యేను సీఎంగా బీజేపీ ప్రకటించడంతో రాజకీయ వర్గాలు ఆసక్తిగా గమనించాయి. చాలా మంది సీనియర్ నేతలను కాదని ఈమెకు బీజేపీ అధిష్టానం ఇంత ప్రియారిటీ ఇచ్చిందో అని ఆలోచనలో పడ్డారు. ఎమ్మెల్యేగా కూడా రాజకీయ అనుభవం లేని మహిళను సీఎం స్థానంలో కూర్చోబెట్టడంలో బీజేపీ హైకమాండ్ ప్లాన్ ఏంటని అనుకుంటున్నారు. రేఖా గుప్తా ప్రమాణ స్వీకారం చేసిన మరుక్షణం నుంచి రాజకీయ వర్గాల్లో ఈ ప్రశ్నలు చక్కర్లు కొడుతున్నాయి. ఢిల్లీలో 48 స్థానాల్లో బీజేపీ గెలిచినప్పటి నుంచి ఢిల్లీ సీఎం వీళ్లు అవుతారంటూ చాలా మంది పేర్లు వినిపించాయి. కానీ బీజేపీ మొదటి నుంచే మహిళను సీఎం చేయాలని భావిస్తుంది. ఈ క్రమంలో బన్సూరీ స్వరాజ్, స్మృతీ ఇరానీ పేర్లు తెరమీదకు వచ్చాయి. కానీ అనూహ్యంగా రేఖా గుప్తా పేరును బీజేపీ హైకమాండ్ ప్రకటించింది. సీఎం పదవి కోసం చాలా మంది



వారసులు పోటీ పడ్డారు. కేజ్రీవాల్ ను ఓడించిన పర్వేశ్ వర్మతో పాటు సుష్మస్వరాజ్ కూతురు కూడా లైన్లో ఉన్నారు. కానీ వారందరినీ కాదని రేఖా గుప్తాను అవకాశం ఇచ్చారు. అంతకు ముందు మహారాష్ట్ర, హర్యానా, మధ్యప్రదేశ్, రాజస్థాన్ లాంటి రాష్ట్రాల్లో కూడా ఊహించని పేర్లను ప్రకటించారు మోదీ, షా. మధ్యప్రదేశ్ సీఎంగా శివరాజ్ సింగ్ చౌహాన్ ను కాదని మోహన్ యాదవ్ ను సెలక్ట్ చేశారు. చౌహాన్ కు మధ్యప్రదేశ్ లో భారీ క్రేజ్ ఉంది. అయినా సరే ఆయనను కేంద్రానికే పరిమితం చేశారు. కొత్త నాయకత్వానికి అవకాశం అందించారు. రాజస్థాన్ లో వసుంధర రాజే వంటి వారు గట్టిగా ఒత్తిడి తెచ్చినప్పటికీ భజన్ లాల్ శర్మకు ఛాన్స్ ఇచ్చారు. మహారాష్ట్రలో దేవేంద్ర ఫడ్నవీస్ కు అవకాశం ఇవ్వడానికి ఆయన సీఎంగా చేసి.. డిప్యూటీ సీఎంగా ఉండటానికి ఏ మాత్రం సంకోచించకపోవడమే కారణం. హర్యానాలో కూడా నాయబ్ సింగ్ సైనీకి అవకాశం కల్పించారు. మోదీ, అమిత్ షాల వెనుక ఈ సెలక్షన్ పద్ధతి పార్టీ బలోపేతం కావాలి కానీ నాయకులకు వ్యక్తిగత ఇమేజ్ పెరగకూడదన్న కారణం ఉందని అనుకోవచ్చు. బీజేపీ ప్రస్తుత ముఖ్యమంత్రులంతా కూడా ఓ రకంగా పాపులారిటీ లేని వారే. ఒక్క ఆదిత్యనాథ్ మాత్రమే ప్రస్తుతం కాస్త ఇమేజ్ ఉన్న ముఖ్యమంత్రి. పార్టీ కన్నా ఎక్కువగా ఏ నేత బీజేపీలో పాపులర్ కాకూడదన్నది బీజేపీ అగ్రనేతల వ్యూహం అని అంటున్నారు.

# పవన్ పై ఉండవల్లి కొత్త ప్రేమ

రాజమండ్రి, ఫిబ్రవరి 21, మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ రాజకీయ సన్యాసం చేశారు. 2014 లో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఆయన రాజకీయాలకు దూరంగా ఉంటానని ప్రకటించారు. అయితే ఆయన మాత్రం రాజకీయంగా దూరమయినా రాజకీయ సూచనలు చేయడం మాత్రం ఆపుకోలేకపోతున్నారు. జగన్ అధికారంలో ఉన్నప్పుడు కూడా తరచూ మీడియా సమావేశాల్లో పాల్గొనేవారు. ప్రధానంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో పాటు రాష్ట్ర విభజన హామీలు, మార్గదర్శి చిట్ ఫండ్ సంస్థ ఇలా అనేక అంశాలపై మీడియా సమావేశాలు పెట్టి మాట్లాడేవారు. తెలుగుదేశం కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన పెద్దగా మాట్లాడటం లేదు. అధికారంలోకి వచ్చి తక్కువ రోజులే కావడంతో పెద్దగా స్పందించడం లేదన్నది ఆయన సన్నిహితుల వాదన,2004 నుంచి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జీవించి ఉన్నంత వరకూ ఉండవల్లి అరుణ్ కుమార్ ఒకవెలుగు వెలిగారు. రెండుసార్లు రాజమండ్రి పార్లమెంటు సభ్యుడిగా గెలిచారు. వైఎస్ ఆయన సలహాలు స్వీకరించేవారు. వైఎస్ ఆత్మ కేవీపీ రామచంద్రరావు కూడా ఉండవల్లితో చర్చించి ముఖ్యమైన నిర్ణయాలను వైఎస్ కు చేరవేసేవారు. ఉండవల్లి అరుణ్ కుమార్ సలహాలు తీసుకుంటున్నారంటే అందుకు కారణం ఆయన న్యాయవాది కూడా అవ్వడం కారణం. జక్కంపూడి రామ్మోహన్ రావు సాన్నిహిత్యంతో రాజకీయ రంగంలోకి కాలుమోపిన ఉండవల్లి అరుణ్ కుమార్ తర్వాత కాంగ్రెస్ లో కీలకంగా మారారు. అలాంటి ఉండవల్లి అరుణ్ కుమార్. వైఎస్ తనయుడు వైఎస్



జగన్ కూడా ఆయనను సంప్రదించలేదు. జగన్ మైండ్ సెట్ వేరు. ఇక చంద్రబాబుకు ఉండవల్లి అరుణ్ కుమార్ కు మధ్య వైరుధ్యాలున్నాయి. అందుకే ఆయన ఈ మధ్య కాలంలో పవన్ కల్యాణ్ ను ప్రశంసించడం మొదలు పెట్టారంటున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు పవన్ కల్యాణ్ ఆశాజ్యోతి అంటూ కీర్తించారు. ప్రస్తుతం ఉన్న రాజకీయ నేతల్లో పవన్ కల్యాణ్ చాలా డిఫరెంట్ నాయకుడని ఉండవల్లి అన్నారంటే దువ్వుతున్నట్లే కనిపిస్తుంది. ఉన్నది ఉన్నట్టు మాట్లాడితే రాజకీయాల్లో మనలేమన్న విషయం పవన్ కల్యాణ్ కు తెలుసునని, కానీ, పవన్ కల్యాణ్ ఉన్నది ఉన్నట్టు మాట్లాడి అందరినీ మెప్పిస్తున్నారని ఉండవల్లి అన్నారంటే అందులో లోతైన అర్థముందని చెబుతున్నారు. ఉండవల్లి అరుణ్ కుమార్ కు బీజేపీ అంటే పడదు. బీజేపీ పొత్తుతో పవన్ ఉన్నారు. అయినా సనాతన ధర్మం అంటూ కాషాయ వస్త్రాలు నిరంతరం ధరించే పవన్ కల్యాణ్ ను ప్రశంసిస్తున్నారంటే ఏదో పరమార్థం ఉండి ఉంటుందన్నది అనుకోక తప్పదు. అయితే ఉండవల్లి అరుణ్ కుమార్ రాజకీయాల్లోకి తాను రానని చెబుతున్నారు. అంత అవసరం కూడా తనకు లేదంటున్నారు. అంతవరకూ బాగానే ఉంది. రాష్ట్ర ప్రయోజనాల కోసం మాత్రమే ఉండవల్లి మాట్లాడుతుంటారని చెబుతున్నారు. వినే నేత పవన్ కల్యాణ్ ఒక్కడే కావడంతో ఆయనతో తన మనసులో మాట చెప్పుకోవడానికే ఉండవల్లి ఈ రకమైన కామెంట్స్ చేసినట్లు అర్థమవుతుందన్నారు. మొత్తం మీద పవన్ అయినా తన హితోక్తులు వినకబోతారా? అన్న ఆశతోనే ఆయన ఈ వ్యాఖ్యలు చేసినట్లు కనపడుతుంది.

# ఈ చెట్టు 33 లక్షలట...

రాజమండ్రి, ఫిబ్రవరి 21, దేశ విదేశాలకు చెందిన విభిన్న మొక్కలతో కనువిందు చేసే కడియం నర్సరీలో ఏదో ఓ ప్రత్యేకత కనిపిస్తూనే ఉంటుంది.. అందుకే భారత కుబేరుడు ముఖేష్ అంబానీ అంతటి వాడే నేరుగా తన వారిని కడియం పంపించి తాను గుజరాత్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన పార్కులో ఇక్కడి నుంచే లక్షల రూపాయలు వెచ్చించి మొక్కలను తీసుకెళ్లారు... ఒకప్పుడు దేశీయ జాతులకు చెందిన మొక్కలను అభివృద్ధి చేసే పద్ధతి నుంచి మరికొన్నాళ్లకు విదేశీజాతుల మొక్కలను కడయం నర్సరీల్లోనే అభివృద్ధి చేసే స్థాయికి చేరుకున్నారు ఇక్కడి రైతులు. విభిన్నంగా ఆలోచించి ఏకంగా విదేశాల్లో వందేళ్ల వయసున్న మొక్కలను ప్రత్యేక కంటైనర్లు ద్వారా ఇక్కడికి రప్పించి అంతర్జాతీయ స్థాయి నర్సరీ మార్కెట్‌తో పోటీపడుతున్నారు.. ఇదిలా ఉంటే కడియం నర్సరీలో ఇప్పుడు ఓ అరుదైన ఏళ్లనాటి చెట్టు అందరినీ ప్రత్యేకంగా ఆకర్షిస్తోంది.. ఎన్నో వెరైటీ బోన్సాయ్ మొక్కలను అభివృద్ధి చేసి నర్సరీల నిండానింపిన అనుభవం ఉన్న కడియం నర్సరీ రైతులు తాజాగా తీసుకువచ్చిన  భారీ ఆకారంగల బోన్సాయ్ చెట్లతో వృక్ష ప్రేమికులను అమితంగా ఆకర్షిస్తున్నారు.తూర్పుగోదావరి జిల్లాలోని కడియంలో  శ్రీ శివాంజనేయ నర్సరీ రైతు మల్లు పోలరాజు మూడు రోజుల క్రితం విదేశాల నుంచి వీటిని తీసుకొచ్చిన చెట్లు ఇప్పుడు అందరినీ ప్రత్యేకంగా ఆకర్షిస్తోంది.. భారీ ఆకారంలో కలసాన్ని పోలి ఉన్న ఈ భారీ వృక్షాలు అందర్నీ అబ్బుర పరుస్తున్నాయి. ఈ చెట్టును “సిల్క్ ఫ్లోస్ ట్రీ అని పిలిచే దీని శాస్త్రీయ నామం. వీటిని ప్రత్యేక కంటైనర్ ఉంచి 75 రోజుల క్రితం షిప్ లో వేస్తే చెన్నై నుంచి ఇక్కడికి తీసుకువచ్చారు.  దక్షిణ అమెరికా దేశంలో విరివిగా ఉండే ఈ మొక్కలను స్పెయిన్, థాయిలాండ్ వంటి దేశాల్లో విక్రయాలు చేపడుతున్నారు. పెద్దపెద్ద పార్కులు, హోటల్స్, ధనవంతుల గార్డెన్స్ లోనూ వీటిని ప్రత్యేక ఆకర్షణ కోసం పెంచుకుంటుంటారని నర్సరీ యజమాని తెలిపారు. ఈ చెట్టు వయసు వంద నుంచి నూట ఇరవై ఏళ్లు ఉంటుందని చెప్పారు.. కడియం నర్సరీలో ఉన్న ఈ చెట్లు ఇటీవలే హైదరాబాద్‌లోని చిలుకూరు సమీపంలో నిర్మించిన ఎక్స్‌పీరియం లో ఉన్నాయట.. సాధారణంగా బోన్సాయ్ మొక్కలు అంటేనే చాలా ఖరీదైనవిగా చెబుతుంటారు. ఇంత ఖరీదు ఎందుకు అంటే ఏళ్ల తరబడి వీటిని ఓ ప్రత్యేక రూపంలోకి మళ్లించేందుకు చాలా ప్రయాస పడుతుంటారు. అంతేకాకుండా కొన్ని ప్రత్యేక వాతావరణంలో కూడా వీటిని కాపాడుకోవాల్సి ఉంటుంది.. కావాల్సిన ఆకృతిలోకి మలిచేందుకు చాలా కష్టపడాల్సి వస్తుంది..  అయితే ఇప్పుడు కడియం నర్సరీలో దర్శనమిస్తున్న ఈ అరుదైన వృక్షం సొంతం చేసుకోవాలంటే మాత్రం కళ్లు బైర్లు కమ్మాల్సిందే.. ఈ అరుదైన చెట్లు విషయానికి వస్తే ఒక్కొక్కటి రూ.35 నుంచి 40 లక్షలు ఉంటాయి.కాగా, నర్సరీలో ఉన్న ఈ చెట్టు ధర రూ.33 లక్షలు అని నర్సరీ యజమాని తెలిపారు. ప్రస్తుతం మోడులుగా కనిపిస్తున్న వీటికి చిన్నచిన్న కొమ్మలు వచ్చి రంగురంగుల పువ్వులు పూస్తాయి. అప్పుడు మరింత శోభాయమానంగా నీ మొక్కలు సందర్శకులను అలరిస్తాయి. ప్రపంచ నర్సరీ రంగంలో ఏమాత్రం తీసిపోమని చాటి చెప్పడానికే వీటిని ఇక్కడకు తీసుకొచ్చినట్లు నర్సరీ రైతు మల్లు పోలరాజు  తెలిపారు.

# సిక్కోలు వైసీపీలో గ్రూపుల గోల

శ్రీకాకుళం, ఫిబ్రవరి 21, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా వైసీపీలో గ్రూపుల గోల చల్లారడం లేదు. ఎన్నికలకు ముందు కూడా పార్టీలో గ్రూపు పాలిటిక్స్‌కు చెక్ పెట్టకపోవడంతో తీవ్ర నష్టం జరిగిందని అంటున్నారు క్యాడర్, లీడర్లు. వైసీపీ ముఖ్యనేతల దగ్గరే తమ ధిక్కార స్వరం వినిపిస్తున్నారట. ఇప్పుడైనా నియోజకవర్గ ఇంచార్జ్‌లను మార్చాలని లేకపోతే మరోసారి నష్టపోవాల్సి వస్తుందని పార్టీ పెద్దలకు తెగేసి చెప్తున్నారట క్యాడర్.అయితే ఇప్పటికే వైసీపీ అధిష్టానం కొంత నష్టనివారణ చర్యలు మొదలుపెట్టింది. ఆమదాలవలస నియోజకవర్గ ఇంచార్జ్ తమ్మినేని సీతారాం, టెక్కలి ఇంచార్జ్ దువ్వాడ శ్రీనివాస్‌ను తప్పించింది. తమ్మినేనికి పార్లమెంటరీ కోఆర్డినేటర్ బాధ్యతలు అప్పగించారు. ఎంపీగా పోటీ చేసి ఓడిపోయిన పేరాడ తిలక్‌కు టెక్కలి నియోజకవర్గ బాధ్యతలు ఇచ్చింది అధిష్టానం.ఇక మిగతా నియోజకవర్గాల్లో కూడా ఇంచార్జులను మార్చాలని పట్టుబడుతున్నారట క్యాడర్. ముఖ్యంగా ఎచ్చెర్ల నియోజకవర్గ ఇంచార్జ్ గొర్లె కిరణ్ కుమార్ రాజాంఇంచార్జ్‌గా డాక్టర్ తలే రాజేష్, పాతపట్నం ఇంచార్జ్ రెడ్డి శాంతి, ఇచ్ఛాపురంఇంచార్జ్ పిరియా విజయలనుమార్చాలనిపట్టుబడుతున్నారట వైసీపీ కార్యకర్తలు, లీడర్లు. ఎలక్షన్ తర్వాత రాజాం నియోజకవర్గ పరిస్దితి మరింత దయనీయంగా తయారైందంట. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిన డాక్టర్ తలేరాజేశ్ ఇప్పుడు పేరుకే ఇంచార్జ్‌గా ఉన్నారట.పార్టీ కార్యక్రమాలకు కూడా . అయితే రాజాం మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు ఇంచార్జ్‌గా ఉండేందుకు ఆసక్తి కనబరుస్తున్నారట. క్యాడర్ కూడా జోగులుకే జై కొడుతున్నారట. ఇక ఇచ్ఛాపురం నియోజకవర్గంలో గ్రూప్ పాలిటిక్స్ ఇబ్బందికరంగా మారాయట.ఎమ్మెల్సీ నర్తు రామారావు, జడ్పీ ఛైర్మన్ పిరియా విజయసాయిరాజ్ వేర్వేరు వర్గాలను మెయింటెన్ చేస్తున్నారు. దాంతో ఇచ్ఛాపురంలో కొత్త వ్యక్తికి ఇంచార్జ్ బాధ్యతలు ఇవ్వాలని కోరుతున్నారట స్థానిక నేతలు.

# ఇక ఫుల్ టైమ్ పాలిటిక్సేనా

విజయవాడ ఫిబ్రవరి 21,ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పూర్తి స్థాయి రాజకీయాలకే పరిమితమయ్యేటట్లే కనిపిస్తుంది. ఆయన ఇకపై సినిమాలు చేయడానికి సిద్ధంగా లేరన్న వార్తలు ఆయన ఫ్యాన్స్ ను ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. ఇప్పటి వరకూ ఒప్పందం చేసుకున్న సినిమాలను ఎలాగోలా పూర్తి చేసి పూర్తి స్థాయి రాజకీయాలు చేయాలని నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ఆయన రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత ఆరోగ్యం కూడా ఇబ్బంది పెడుతుంది. సరైన సమయంలో తిండి లేకపోవడం, నిద్రలేమి వంటి వాటితో తరచూ అనారోగ్యానికి గురవుతున్నారు. కానీ కసితో రాజకీయాలకు వచ్చిన పవన్ కల్యాణ్ దానినే ప్రధానంగా ఎంచుకోవవాలని నిర్ణయించుకున్నారు. రెండు పడవల మీద కాలు మోపేకంటే ఒకదానిలో ఉండి లక్ష్యాన్ని చేరడం కోసం ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు సన్నిహితులు చెబుతున్నారు. ఎందుకంటే ఇటీవల ఒక దర్శకుడు పవన్ కల్యాణ్ తో సమావేశమై కథ వినిపించడానికి సిద్ధమవ్వగా అందుకు పవన్ సున్నితంగా తిరస్కరించినట్లు టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. తాను ఇకపై సినిమాలు చేయదలచుకోలేదని, ప్రస్తుతం తాను ఉప ముఖ్యమంత్రిగా ఉన్నానని, ప్రజల సమస్యలను పరిష్కరించడానికే ఎక్కువ సమయం వెచ్చించాల్సి ఉన్నందున సినిమాలకు ఇకపై సంతకం చేయనని చెప్పినట్లు తెలిసింది. పవన్ సన్నిహితుడు తివిక్రమ్ కూడా ఈ విషయాన్ని తన సన్నిహితుల వద్ద చెప్పడంతో ఇందులో నిజముందని అనుకోవాల్సి ఉంది. ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ ఏపీ ప్రజలు తనపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, తాను రాజకీయాల్లో ఎదిగి తిరిగి ఓడి వెనుదిరగడానికి పవన్ ఇష్టపడటం లేదు. జనసేన పార్టీ పెట్టినప్పుడే తాను ఇరవై ఐదేళ్లు రాజకీయాలు చేయడానికి సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు పవన్ కల్యాణ్. అనుకున్నట్లుగానే పదో ఏడాది ఆయన ఉప ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు. అయితే తాను అనుకున్న పనులన్నీ పూర్తి చేయలేకపోతున్నారు. ఎన్నికల సందర్భంగా తాను ఇచ్చిన హామీలతో పాటు కొన్ని కీలక, సున్నిత అంశాలను కూడా పరిష్కరించడానికి ఆయన సతమతమవుతున్నారు. రాష్ట్ర ఖజానాలో నిధులు లేకపోవడంతో ప్రభుత్వంపై కూడా ఆయన వత్తిడి తేలేకపోతున్నారు.. ప్రధానంగా యువతకు తాను ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోతున్నాననే బాధ అయనలో కనపడుతుందంటున్నారు. ముఖ్యంగా ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు వారికి పది లక్షల రూపాయల వరకూ రుణం మంజూరు చేసేదానిపైనా కూడా ఎలాంటి చర్యలు చేపట్టలేకపోతున్నారు. దీంతో అధికారులతో నిరంతరం చర్చలు జరుపుతుండటం, భోజనం చేసే సమయం కూడా లేకపోవడంతో ఆయన అనారోగ్యం పాలవుతున్నారు. జ్వరం, స్పాండిలైటిస్ తో బాధపడుతూ ఆయన ఇటీవల పుష్కర స్నానానికి వెళ్లిన ఫొటోలతో పవన్ బాడీ షేమింగ్ కూడా సోషల్ మీడియాలో గురయ్యారు. దీంతో? ఆయన పూర్తిగా సినిమాలకు స్వస్తి చెప్పాలన్న నిర్ణయానికి వచ్చినట్లు చెబుతున్నారు.

# వైసీపీకి సేనాని సెగ...

## పవన్ పై కామెంట్స్ కు దూరం

విజయవాడ, ఫిబ్రవరి 21,ఎన్నికల్లో అంత ఘోరంగా ఓడడానికి కారణాలేంటని విశ్లేషించుకుంటున్న టైమ్‌లో ఆ ఒక్కడి జోలికి వెళ్లకుంటే బాగుండేదని..నేతల తమ మనోగతం బయటపెట్టారట. పవన్‌ను పర్సనల్‌గా అటాక్ చేయడం వల్లే కాపులు తమకు దూరమయ్యారని భావిస్తున్నారట వైసీపీ నేతలు. సేనానిని విమర్శించడం వల్ల యూత్ ఓట్లు కూడా తమకు పోలరైజ్ కాలేదని అనుకుంటున్నారట. పలువురు నేతల సూచనల ప్రభావమో..లేక వైసీపీ అధినేతే వాస్తవాలను గమనించారో తెలియదు కానీ..సేనాని జోలికి మాత్రం వెళ్లడం లేదంటున్నారు.అసెంబ్లీ ఎన్నికలకు ముందు పవన్ లక్ష్యంగా మాటల తూటాలు పేల్చేవారు వైసీపీ నేతలు. జగన్‌తో సహా ఆయన మౌత్ పీస్‌లుగా ఉన్న నేతలంతా..సేనానిని గట్టిగా అటాక్ చేసేవారు. పవన్ రెండు పెళ్లిళ్లు చేసుకున్నారని.. చంద్రబాబుకు దత్తపుత్రుడని విమర్శించేవారు. అలా పవన్‌ను ఒంటరిని చేయడం లేదా పవన్ రాజకీయ ఎత్తుగడలను చిత్తు చేస్తే చాలు తనదే అధికారమనే భావనలో ఉండేవారట వైసీపీ లీడర్లు.అందుకే అప్పుడు ఎక్కడికి వెళ్లినా పవన్‌పై పర్సనల్ అటాకింగ్ చేసేవారని అంటున్నారు. వైసీపీ సోషల్ మీడియాలో కూడా జనసేనానినే టార్గెట్ చేసేవారు. అయితే ఎన్నికల ఫలితాల తర్వాత సేనాని సెగ ఏంటో తెలిసి వచ్చిందంటున్నారు.  అభిప్రాయానికి వచ్చారట.అందుకే ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తున్న డిప్యూటీ సీఎం పవన్‌పై విమర్శలు తగ్గించి, సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌నే టార్గెట్ చేస్తున్నారని పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. గతంలో పవన్‌ను ఎక్కువగా టార్గెట్ చేయడం వల్లే తమకు తీవ్ర నష్టం జరిగిందని పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తుందట. ఆ కారణంగానే జగన్ తన స్వరాన్ని సవరించారన్న టాక్ వినిపిస్తోంది.పవన్, చంద్రబాబును విడదీసి పాలిటిక్స్ ప్లే చేయాలనుకున్నారట. కానీ వైసీపీ ఎత్తులు తలకిందులు అవ్వడమే కాకుండా పవన్, చంద్రబాబు మధ్య బంధం మరింత బలపడింది. పవన్ ఒంటరిగా పోటీ చేస్తే ఓట్లు చీలి తాను మళ్లీ అధికారంలోకి వస్తామని జగన్ అండ్ కో స్కెచ్ అనుకునేవారట. అందుకే చంద్రబాబు కన్నా ఎక్కువగా పవన్ వెంట పడేవారట.కానీ జగన్ అంచనాకు భిన్నంగా ఆ ఇద్దరూ ఒక్కటవ్వడంతో అధికారం వైసీపీ చేతుల నుంచి జారిపోయిందంటున్నారు. ఎన్నికల తర్వాత కార్యకర్తలు, పలువురు నేతలతో పలుమార్లు మాట్లాడిన జగన్..పవన్ విషయంలో విమర్శల డోస్ ఎక్కువైందన్న విషయాన్ని గ్రహించారట. అందుకే ఇప్పుడు ఆయన జోలికి వెళ్లకుండా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌ను మాత్రమే టార్గెట్ చేస్తున్నారని అంటున్నారు.మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీతో ములాఖత్ అయ్యేందుకు విజయవాడ సబ్‌జైలుకు వెళ్లిన జగన్..మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు, లోకేశ్‌పైనే తీవ్ర విమర్శలు చేశారు. అరగంటసేపు మీడియాతో మాట్లాడిన జగన్ కూటమి ప్రభుత్వంలో అత్యంత కీలకంగా పనిచేస్తున్న డిప్యూటీ సీఎం పవన్‌ను ఒక్కమాట కూడా ఆడలేదు. ప్రేస్తున్నారన్న ప్రశ్న కూడా వేయలేదన్న చర్చ జరుగుతోంది. ఇది జగన్‌లో మారిన వైఖరికి ఎగ్జాంమ్‌పుల్ అని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి.డిప్యూటీ సీఎం హోదాలో పవన్ మాట్లాడిన తర్వాతే వైసీపీ సోషల్ మీడియా అరెస్టులు జరిగాయని, పవన్‌ను రెచ్చగొడితే రాజకీయంగా జరిగే లాభం కన్నా, నష్టమే ఎక్కువగా ఉంటోందని వైసీపీ నేతలు అభిప్రాయపడుతున్నారు. అందుకే తమ అధినేతకు చెప్పి..అవసరమతే ఆయన ప్రస్తావన తేకపోవడమే బెటరని సూచించినట్లు తెలుస్తోంది. తమ సూచనతో జగన్ రూట్ మార్చారని పలువురు వైసీపీ లీడర్లు గుసగుసలు పెట్టుకుంటున్నారు.జగన్ మద్దతుదారులుగా ఉన్నవారు కూడా పవన్‌కు అనుకూలంగా జపం చేస్తున్నారు. రేపోమాపో వైసీపీలో చేరబోతున్నారంటున్న మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ అయితే ఏపీకి ఆశాకిరణం పవన్ ఒక్కడేనని ఆకాశానికి ఎత్తుతున్నారు. కేంద్రం నుంచి ఏపీకి ఏది సాధించాలన్న పవన్‌తోనే సాధ్యం అవుతదని చెప్పుకొచ్చారు. ఇక మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి అయితే ఎన్నికల ఫలితాల తర్వాత పవన్‌ను తక్కువ అంచనా వేశామని ఒప్పుకున్నారు. యూత్‌లో పవన్‌కు ఉన్న క్రేజ్..కూటమి బంపర్ విక్టరీకి ఉపయోగపడిందని కూడా చెప్పేశారు.


# లేని పోని ప్రయత్నాల్లో టీడీపీ

కాకినాడ, ఫిబ్రవరి 21, అధికారం అనేది ఒక మత్తు లాంటిది. అందులోనూ రాజకీయాల్లో ఒక్కసారి ఆ మత్తు తలకెక్కితే ఎలాంటి పనైనా చేయిస్తుంది అంటారు తలపండిన పొలిటీషియన్లు. ఇప్పుడు తుని మున్సిపల్ వైస్ ఛైర్మన్ గొడవలు ఎన్నిక విషయంలో కూటమి అదే తప్పు చేస్తుందా అన్న అభిప్రాయం చాలా మందిలో కలుగుతుంది.తుని మున్సిపాలిటీలో 30 వార్డులు ఉన్నాయి. వాటిలో ఒక సభ్యుడు మృతి చెందగా ఇంకా 29 కౌన్సిలర్లు ఉంటే అవన్నీ వైసీపీకి చెందినవే. వారిలో ఇటీవల 10 మంది టీడీపీలోకి జంప్ చేశారు. మిగిలిన వారిలో 18 మందిని మున్సిపల్ చైర్మన్ సుధారాణితో సహా క్యాంపులో ఉంచారు వైసీపీ నేతలు. లేకుంటే వారిని అధికార పార్టీ తమ వైపు లాగేస్తారనేది వారి భయం. తిరుపతిలో జరిగింది అదే. ఇప్పుడు అదే వ్యూహంతో పదేపదే తుని మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక వాయిదా పడుతూ వస్తోంది. తాజాగా నాలుగోసారి కూడా అదే జరిగింది. ఎన్నిక జరపాలంటే కనీసం 14 మంది కౌన్సిలర్లు హాజరు కావాల్సి ఉంటుంది. కానీ ఆసంఖ్య ఎప్పుడు 10 దాటడం లేదు. వారు కూడా వైసీపీ నుంచి టిడిపిలోకి జంపు చేసిన వారే. మరోవైపు తమకు అన్యాయం జరుగుతుందంటూ వైసిపి కీలక నేతలైన ద్వారపూడి చంద్రశేఖర్ రెడ్డి, కన్నబాబు, దాడిశెట్టి రాజా, ముద్రగడ పద్మ నాభం లాంటివారు పిలుపునిచ్చిన చలో తుని కూడా ఆగిపోయింది. దీంతో తుని పరిసర ప్రాంతాల్లో మంగళవారం అంతా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ప్రస్తుతం జనాల్లో ఇదే టాపిక్ పై చర్చ మొదలైంది. ఆల్మోస్ట్ రాష్ట్రంలో ఏకపక్షంగా అధికారంలో ఉంది కూటమి. మరో ఒకటి రెండేళ్లలో మున్సిపాలిటీలు వాళ్ళ వశం అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ మాత్రం దానికి అనవసరమైన ఇగోలకి టిడిపి వెళ్తుందా అన్న చర్చే సోషల్ మీడియాలో ఎక్కువగా జరుగుతోంది. ఈ నెపాన్ని తునిలో దశాబ్దాలపాటు తిరుగులేని నాయకుడిగా వెలుగొందిన యనమల రామకృష్ణుడుపై పెడుతున్నారు. 2024 ఎన్నికల ప్రచారాన్ని గుర్తు చేసుకుంటే వైసీపీ అధినేత నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన స్లోగన్ కళ్ళ ముందు కదలాడుతుంది. “వైనాట్ 175” అంటూ చేసిన హడావుడి మామూలుది కాదు. అసెంబ్లీలోని మొత్తం సీట్లు తమకే రావాలన్నది ఆయన స్లోగన్. అంటే అసలు సభలో ప్రతిపక్షమే ఉండొద్దా అని అప్పట్లోనే విమర్శలు వెల్లువెత్తాయ్. దాన్ని అహంకారంగా ప్రచారం చేసిన అప్పటి ప్రత్యర్థులు ఇప్పుడు తాము కూడా అదే బాటలో ఉండడాన్ని ప్రజాస్వామ్యవాదులు తప్పు పడుతున్నారు. రాజకీయాల్లో అనవసరమైన ఇగోలతో వివాదాలు సృష్టించడం వల్ల అవతల పార్టీకి ప్రజల్లో సానుభూతి పెరిగే అవకాశం ఉంటుందనేది ఎనలిస్టల అభిప్రాయం. దానికి గడచిన ఎన్నికల ఫలితాలే ఉదాహరణ అని వారు అంటున్నారు.

# 55 మంది డాక్టర్ల తొలగింపు


విజయవాడ, ఫిబ్రవరి 21, ఏపీలో ఏకంగా 55 మంది ప్రభుత్వ వైద్యులను విధుల నుండి తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 78 మందిలో 23 మంది ప్రభుత్వానికి సరియైన సమాధానం ఇవ్వగా, మిగిలిన వారిని విధుల నుండి తొలగించారు. ఒకేసారి భారీ సంఖ్యలో వైద్యులను తొలగించడం వెనుక పెద్ద కారణమే ఉంది. అదేమిటో తెలుసుకుందాం.కృష్ణా జిల్లా ఉయ్యూరుకు చెందిన మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ ఫిర్యాదు మేరకు ఈ చర్యలు తీసుకున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా, సెలవు పెట్టకుండా కొందరు వైద్యులు విధులకు దుమ్మా కొడుతూ.. వేతనాలు పొందుతున్నట్లు శ్రీనివాస్ గౌడ్ ఏకంగా లోకాయుక్తకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుతో ప్రభుత్వం పలు మార్లు వైద్యులకు షోకాజ్ నోటీసులు కూడా జారీ చేసింది. మొత్తం 78 మంది వైద్యులు విధులకు గైర్హాజరు అవుతున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. వీరిలో కొందరు ప్రొఫెసర్ లు కాగా, మరికొందరు అసిస్టెంట్ ప్రొఫెసర్లు కావడం విశేషం. రోగులకు సేవలు అందించాల్సిన వీరు, విధులకు గైర్హాజరు కావడంపై లోకాయుక్తతో పాటు ప్రభుత్వం సీరియస్ గా పరిగణించింది.దీనితో 78 మంది ప్రొఫెసర్ అసోసియేట్ ప్రొఫెసర్ లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసులకు 23 మంది స్పందించి సరియైన సమాధానం ఇచ్చినట్లు సమాచారం. మిగిలిన వారు సమాధానం ఇవ్వక పోవడంతో మరోమారు నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. ఆ నోటీసులకు కూడా ఎటువంటి సమాధానం ఇవ్వక పోవడంతో, చేసేదేమి లేక ప్రభుత్వం తగు చర్యలు తీసుకున్నట్లు సమాచారం. షోకాజ్ నోటీసులకు స్పందించని 55 మందిని విధుల నుండి ప్రభుత్వం తొలగించింది. ఈ మేరకు 55 మందిని తొలగించినట్లు లోకాయుక్తకు ప్రభుత్వం సమాచారం అందజేసింది.కాగా ఖాళీగా ఉన్న పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసే చర్యలు తీసుకోనున్నట్లు సమాచారం. సాధ్యమైనంత త్వరగా భర్తీ చేసి, రోగులకు ఇబ్బంది కలగకుండా చూసేలా ప్రభుత్వం కృషి చేయనుంది. మొత్తం మీద 2023లో అందిన ఫిర్యాదు మేరకు లోకాయుక్త తీసుకున్న చొరవతో విధులకు గైర్హాజరు అవుతున్న 55 మందిని విధుల నుండి తొలగించడం ఇప్పుడు సంచలనంగా మారింది. ఎట్టకేలకు రెండేళ్ల తర్వాత చర్యలు తీసుకున్నారని, ఇలాంటి వైద్యులపై ప్రభుత్వం ఓ కన్నేసి ఉంచాలని ప్రజలు కోరుతున్నారు.వైద్యో నారాయణో హరి అంటారు. వైద్యుడు దేవుడితో సమానంగా భావించే సమాజంలో ఉంటూ.. విధుల పట్ల అశ్రద్ధ వహించే వైద్యులపై చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ ఇప్పుడు వినిపిస్తోంది. అసలే రానున్నది ఎండా కాలం. వడదెబ్బ సోకే అవకాశాలు ఎక్కువ. అలాగే పలు రకాల వ్యాధుల భయం కూడా ప్రజల్లో ఉన్న పరిస్థితుల్లో వైద్య ఆరోగ్య శాఖ వైద్యశాలల తీరుతెన్నులపై ఓ నిఘా ఉంచాలని, అర్హత లేకుండా వైద్యం చేసే వ్యక్తులను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# మెదడును శక్తివంతంగా మార్చే సూపర్ ఫుడ్ ఇదొక్కటే.. గుజరాతోళ్లను మించిన తెలివితేటలు!

మన మెదడు శరీరంలోని అత్యంత ముఖ్యమైన అవయవాలలో ఒకటి. ఇది మానసిక సామర్థ్యాన్ని, గుర్తింపు శక్తిని, ఏకాగ్రతను, మెమరీ పవర్‌ను నియంత్రిస్తుంది. ఆరోగ్యకరమైన ఆహారం తినడం మెదడు పనితీరును మెరుగుపరచడానికి చాలా అవసరం. కొన్ని ప్రత్యేకమైన ఆహార పదార్థాలు మెదడు అభివృద్ధికి సహాయపడతాయి. మిగిలిన శరీర అవయవాల మాదిరిగానే మెదడుకూ పోషకాహారం ఎంతో ముఖ్యం. ఇటీవల హార్వర్డ్ విశ్వవిద్యాలయం ఒక సంచలన విషయాన్ని వెల్లడించింది. ప్రతిరోజూ మనం వంటల్లో వాడే ఒక సాధారణ పదార్థం మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా, వృద్ధాప్యంలో వచ్చే మతిమరుపు (డిమెన్షియా) ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుందని తెలిపింది. ఆ అద్భుతమైన పదార్థం మరేదో కాదు, మనందరికీ తెలిసిన 'ఆలివ్ ఆయిల్'. ఆలివ్ ఆయిల్ - మెదడుకు వరం: 2024లో హార్వర్డ్ నిర్వహించిన అధ్యయనంలో, రోజుకు కనీసం 7 గ్రాముల ఆలివ్ ఆయిల్ తీసుకునే వారిలో మతిమరుపుతో వచ్చే మరణాల ప్రమాదం 28 శాతం తగ్గిందని తేలింది. జన్యుపరమైన కారణాలు, ఆహారపు అలవాట్లు ఎలా ఉన్నప్పటికీ, ఆలివ్ ఆయిల్ క్రమం తప్పకుండా తీసుకునే వారిలో ఈ ఫలితం కనిపించింది. ఆలివ్ ఆయిల్‌లో మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వులు పుష్కలంగా ఉంటాయి. ఇవి మెదడులోని కణాల నిర్మాణాన్ని, పనితీరును మెరుగుపరుస్తాయి.దీనిలో పాలీఫెనాల్స్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి మెదడులో మంటను, ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. జ్ఞానాన్ని మెరుగుపరుస్తుంది, వయస్సుతో వచ్చే జ్ఞాపకశక్తి క్షీణతను నివారిస్తుంది. ఇది అల్జీమర్స్, పార్కిన్సన్స్ వంటి నాడీ సంబంధిత వ్యాధుల నుండి రక్షిస్తుంది. మెదడుకు రక్త ప్రవాహాన్ని పెంచుతుంది, రక్తనాళాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. చర్మ సౌందర్యాన్ని పెంచుతుంది: ఇవే కాకుండా, ఆలివ్ ఆయిల్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, శక్తిని పెంచుతుంది, ఆకలిని నియంత్రిస్తుంది, హార్మోన్ల సమతుల్యతను కాపాడుతుంది, చర్మ ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. వ్యాధి నివారణ, దీర్ఘాయువులో నిపుణుడైన వైద్య నిపుణులు సోగోల్ యాష్, మెదడు ఆరోగ్యానికి మధ్యధరా ఆహారం చాలా మంచిదని చెబుతారు. ఆలివ్ ఆయిల్ ఈ ఆహారంలో ఒక ముఖ్యమైన భాగం. ఏలా తినాలి?: ప్రతిరోజూ ఉదయం లేదా మధ్యాహ్నం 1-2 టేబుల్ స్పూన్ల నాణ్యమైన, కోల్డ్-ప్రెస్డ్ ఎక్స్‌ట్రా వర్జిన్ ఆలివ్ ఆయిల్ తాగవచ్చు. రుచి కోసం నిమ్మరసం లేదా పసుపు కలపవచ్చు.ఏదోసకాయ ముక్కలపై ఆలివ్ ఆయిల్, నిమ్మరసం, ఉప్పు వేసి తినవచ్చు. సలాడ్‌లలో ఆలివ్ ఆయిల్‌ను డ్రెస్సింగ్‌గా ఉపయోగించవచ్చు. చేపలు, కూరగాయలు వేయించిన తర్వాత ఆలివ్ ఆయిల్ వేసి తినవచ్చు. ఆలివ్ ఆయిల్‌ను పచ్చిగా తీసుకోవడం వల్ల దానిలోని పాలీఫెనాల్స్ పూర్తిగా అందుతాయి. ఆలివ్ ఆయిల్‌ను తక్కువ ఉష్ణోగ్రతలో (350ళీఈ లేదా అంతకంటే తక్కువ) వంట చేయడానికి ఉపయోగించాలి. ఎక్కువ వేడిలో వండకూడదు. ఆలివ్ ఆయిల్ తీసుకోవడం వల్ల మానసిక ప్రశాంతత జ్ఞాపకశక్తి కూడా పెరుగుతుంది. ఆరోగ్యకరమైన జీవనశైలి, సరైన వ్యాయామం, మంచి నిద్రతో పాటు మంచి ఆహారం తీసుకుంటే మెదడు ఆరోగ్యంగా ఉంటుందని గుర్తుంచుకోవాలి. ప్రతిరోజూ ఆలివ్ ఆయిల్‌ను ఆహారంలో చేర్చుకోవడం వల్ల మెదడు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

# డిన్నర్ తర్వాత ఇది ఒక్కటి తీసుకుంటే చాలు.. పూర్వీకుల్లా బలంగా ఉంటారు.!

యాలకులు భారతీయ ఆహార సంస్కృతిలో ఒక ముఖ్యమైన మసాలా పదార్థం. దీనిని వంటల్లో ఉపయోగించడంలోనే కాదు, ఆయుర్వేదంలోనూ అధిక ప్రాముఖ్యత ఉంది. యాలకులు తియ్యటి సువాసనతో పాటు అనేక ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. ముఖ్యంగా రాత్రి భోజనం తర్వాత ఒకటి లేదా రెండు యాలకులు నమిలితే శరీరానికి అనేక లాభాలు కలుగుతాయి. జీర్ణ వ్యవస్థకు మేలు యాలకుల్లో ఉన్న నేచురల్ ఆయిల్స్ జీర్ణ క్రియను మెరుగుపరుస్తాయి. రాత్రి భోజనం తర్వాత యాలకులు తినడం వలన అజీర్ణం, కడుపు నొప్పి, గ్యాస్ సమస్యలు తగ్గుతాయి. ఇందులోని యాంటీ-ఇన్ఫ్లమేటరీ లక్షణాలు పేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. భోజనం తర్వాత ఆసిడ్ రిఫ్లక్స్ సమస్య ఎక్కువగా వస్తుంది. యాలకులు మైదాన గ్రంధులను ఉత్తేజపరిచి కడుపులో ఆసిడ్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి. రక్త పోటు నియంత్రణ యాలకులు నాచురల్ డయూరెటిక్‌గా పనిచేసి అధిక రక్తపోటును తగ్గించడంలో సహాయపడతాయి. ఇది శరీరంలో సోడియం నిల్వలను నియంత్రించడంలో సహాయపడుతుంది. యాలకుల్లో న్యూట్రియంట్స్ మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరిచే గుణాలు కలిగి ఉంటాయి. ఇది ఒత్తిడిని తగ్గించి మానసిక ప్రశాంతతను అందిస్తుంది. రాత్రి భోజనం తర్వాత యాలకులు తీసుకోవడం వల్ల గాడి నిద్రకు సహాయపడుతుంది. శ్వాసకోశ వ్యాధులకు ఉపశమనం యాలకుల్లో యాంటీ-ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉండటంతో శ్వాస సంబంధిత సమస్యలు తగ్గిపోతాయి. రాత్రి పూట దీన్ని తీసుకోవడం వలన జలుబు, దగ్గు, శ్వాస సంబంధిత ఇబ్బందుల నుంచి ఉపశమనం పొందవచ్చు. దీనిలోని యాంటీ-ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని హానికరమైన ఫ్రీ రాడికల్స్ నుంచి రక్షించి రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తాయి. చర్మ ఆరోగ్యానికి మేలు యాలకులు డిటాక్సిఫైయింగ్ గుణాలను కలిగి ఉండటంతో శరీరంలోని విషతత్వాలను తొలగించడంలో సహాయపడతాయి. ఇది చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచి, మొటిమలు, మురికి నుంచి రక్షణ ఇస్తుంది. దీనిలోని మటాబాలిజాన్ని పెంచే గుణాన్ని కలిగి ఉంటాయి. రాత్రి భోజనం తర్వాత యాలకులు తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడి, కొవ్వును త్వరగా కరిగించుకోవడానికి సహాయపడుతుంది. యాలకులు ప్రాకృతిక మూత్రవిసర్జక గుణాలను కలిగి ఉంటాయి. ఇది మూత్రాశయ ఆరోగ్యాన్ని మెరుగపరిచి మూత్ర సంబంధిత ఇబ్బందులను తగ్గించడంలో సహాయపడుతుంది. ఎలా తినాలి? భోజనం తర్వాత ఒకటి లేదా రెండు యాలకులు నేరుగా నమిలి తినవచ్చు. గోరువెచ్చని నీటితో లేదా పాలతో కలిపి తాగవచ్చు. యాలకులను పొడి చేసి తేనెతో మిక్స్ చేసి తీసుకోవచ్చు.

# నిద్రలేని రాత్రులు వేధిస్తున్నాయా? ఒక్క గ్లాసు ఇది తాగితే చాలు..తుర్రున గుర్రు పెడతారు!

పసుపు పాలు, దీనిని "గోల్డెన్ మిల్క్" అని కూడా పిలుస్తారు, ఇది ఒక సాంప్రదాయ భారతీయ పానీయం, ఇది శతాబ్దాలుగా దాని ఔషధ గుణాలకు ప్రసిద్ధి చెందింది. పసుపును పాలలో మరిగించి తయారు చేస్తారు, తరచుగా అల్లం, దాల్చినచెక్క , నల్ల మిరియాలు వంటి ఇతర సుగంధ ద్రవ్యాలు కలుపుతారు. ఈ పానీయం రాత్రిపూట నిద్రకు ముందు తీసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. మెరుగైన నిద్ర: పసుపులో కర్కుమిన్ అనే క్రియాశీల సమ్మేళనం ఉంటుంది, ఇది శోథ నిరోధక, యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడుతుంది, ఇది తరచుగా నిద్రలేమికి కారణమవుతుంది. పసుపు పాలు మెదడును ప్రశాంతపరుస్తుంది, ఒత్తిడిని తగ్గిస్తుంది, నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది. పసుపులో యాంటీ బాక్టీరియల్, యాంటీవైరల్,యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి, ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. పసుపు పాలు క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల జలుబు, ఫ్లూ , ఇతర ఇన్ఫెక్షన్ల నుండి మిమ్మల్ని రక్షించుకోవచ్చు. జీవితాంతం నా చెయ్యి పట్టుకొనే.. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: పసుపు పిత్త ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది, ఇది కొవ్వులను జీర్ణం చేయడానికి అవసరం. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో , మలబద్ధకం, ఉబ్బరం మరియు గ్యాస్ వంటి జీర్ణ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. పసుపులోని కర్కుమిన్ సహజ నొప్పి నివారిణిగా పనిచేస్తుంది. ఇది కీళ్ల నొప్పులు, కండరాల నొప్పులు మరియు తలనొప్పి వంటి దీర్ఘకాలిక నొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది.

# ప్లాస్టిక్ కప్‌లో వేడి వేడిగా టీ తాగుతున్నారా? అయితే యమలోకానికి సిద్ధం కావాల్సిందే!


ప్లాస్టిక్ కప్‌లో టీ తాగడం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందనే వాదనకు మద్దతు ఇవ్వడానికి పరిమిత శాస్త్రీయ ఆధారాలు ఉన్నాయి. అయినప్పటికీ, ప్లాస్టిక్ కప్పుల నుండి వేడి పానీయాలు తాగడం గురించి కొన్ని ఆందోళనలు ఉన్నాయి, ఎందుకంటే వేడి ప్లాస్టిక్‌లోని రసాయనాలు ద్రవంలోకి లీక్ అయ్యేలా చేస్తుంది.ప్లాస్టిక్‌లలో రసాయనాలు: ప్లాస్టిక్ కప్పులను తయారు చేయడానికి ఉపయోగించే కొన్ని రసాయనాలు, బిస్ ఫినాల్ ఎ (బిపిఎ) మరియు థాలేట్స్ వంటివి, హార్మోన్ల అంతరాయాలుగా గుర్తించబడ్డాయి. ఈ రసాయనాలు శరీరంలోని సహజ హార్మోన్ల పనితీరుకు ఆటంకం కలిగిస్తాయి, ఇది క్యాన్సర్ సహా వివిధ ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. ప్లాస్టిక్ కప్పు వేడి టీ వంటి వేడి ద్రవంతో నిండినప్పుడు, ప్లాస్టిక్ నుండి రసాయనాలు పానీయంలోకి లీక్ అయ్యే ప్రమాదం ఉంది. అధిక ఉష్ణోగ్రతలు ఈ లీచింగ్ ప్రక్రియను వేగవంతం చేస్తాయి. పరిశోధన ఫలితాలు: ప్లాస్టిక్ కప్పుల వాడకం , క్యాన్సర్ ప్రమాదం మధ్య ప్రత్యక్ష సంబంధాన్ని చూపించే అధ్యయనాలు పరిమితం. అయితే, కొన్ని అధ్యయనాలు :ఖం వంటి ప్లాస్టిక్‌లలోని రసాయనాలకు గురికావడం వల్ల రొమ్ము క్యాన్సర్, ప్రోస్టేట్ క్యాన్సర్ , ఇతర హార్మోన్-సంబంధిత క్యాన్సర్ల ప్రమాదం పెరుగుతుందని సూచిస్తున్నాయి. ప్లాస్టిక్ కప్పుల వాడకం క్యాన్సర్ ప్రమాదంతో పాటు ఇతర ఆరోగ్య సమస్యలకు కూడా దారితీస్తుందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఈ సమస్యలలో ఊబకాయం, మధుమేహం, గుండె జబ్బులు, పునరుత్పత్తి సమస్యలు ఉన్నాయి. ప్లాస్టిక్ రకాలు: ప్లాస్టిక్ కప్పులు సాధారణంగా పాలీస్టైరిన్ (స్టైరోఫోమ్), పాలీప్రొపైలిన్ వంటి వివిధ రకాల ప్లాస్టిక్‌లతో తయారు చేయబడతాయి. పాలీస్టైరిన్ వేడిచేసినప్పుడు స్టైరిన్ అనే రసాయనాన్ని విడుదల చేస్తుంది, ఇది క్యాన్సర్ కారకంగా పరిగణించబడుతుంది. పాలీప్రొపైలిన్ సాధారణంగా సురక్షితమైనదిగా పరిగణించబడుతుంది, అయితే ఇది వేడిచేసినప్పుడు ఇతర రసాయనాలను కూడా విడుదల చేయవచ్చు. ముందు జాగ్రత్తలు: క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడానికి, ప్లాస్టిక్ కప్పులలో వేడి పానీయాలు తాగడం మానుకోవడం మంచిది. బదులుగా, గాజు, సిరామిక్ లేదా స్టెయిన్‌లెస్ స్టీల్ వంటి ఇతర పదార్థాలతో చేసిన కప్పులను ఉపయోగించడం మంచిది. ప్లాస్టిక్ కప్పులో టీ తాగాలా వద్దా అనేది వ్యక్తిగత ఎంపిక. ప్లాస్టిక్ కప్పుల వాడకం వల్ల కలిగే నష్టాల గురించి మీరు ఆందోళన చెందుతుంటే, ప్రత్యామ్నాయాలను ఉపయోగించడం మంచిది.



# దోసకాయలను కట్ చేసినప్పుడు విత్తనాలను పడేయకండి.. వాటితో ఎన్నో లాభాలు

మనకు మార్కెట్‌లో రెండు రకాల దోసకాయలు లభిస్తాయన్న సంగతి తెలిసిందే. కీరదోసతోపాటు కూర దోస కాయలు కూడా మనకు లభిస్తాయి. అయితే కీరదోసలో ఉండే విత్తనాలు చాలా పలుచగా ఉంటాయి. కనుక వీటిని ప్రత్యేకంగా సేకరించి తినలేం. అదే కూర దోసకాయల్లోని విత్తనాలు అయితే కాస్త మందంగా ఉంటాయి. ఇక చాలా మంది ఈ విత్తనాలను పడేస్తుంటారు. కేవలం దోసకాయను మాత్రమే కూరల్లో వేస్తుంటారు. అయితే వాస్తవానికి దోసకాయ విత్తనాలు కూడా ఎన్నో పోషకాలను కలిగి ఉంటాయి. దోసకాయ విత్తనాలను ఎండ బెట్టి వేయించుకుని తినవచ్చు. సాయంత్రం సమయంలో స్నాక్స్‌కు బదులుగా దోసకాయ విత్తనాలను తింటే రుచికి రుచి, పోషకాలకు పోషకాలు లభిస్తాయి. దోసకాయ విత్తనాలను రోజూ గుప్పెడు మోతాదులో తింటుంటే పలు వ్యాధులను నయం చేసుకోవచ్చు.అధిక బరువు తగ్గవచ్చు..దోసకాయ విత్తనాల్లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థ పనితీరును మెరగుపరుస్తుంది. ఈ విత్తనాలను తింటుంటే పేగుల్లో మలం సులభంగా కదులుతుంది. దీంతో విరేచనం సాఫీగా అవుతుంది. మలబద్దకం ఉండదు. అలాగే గ్యాస్, అజీర్తి, కడుపు ఉబ్బరం సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. దోసకాయ విత్తనాల్లో చాలా వరకు నీరే ఉంటుంది. అందువల్ల ఈ విత్తనాలను తింటే శరీరంలో ద్రవాలు సమతుల్యంలో ఉంటాయి. శరీరం హైడ్రేట్ అవుతుంది. దోస విత్తనాలను తింటుంటే శరీర జీవక్రియలు కూడా సరిగ్గా నిర్వహించబడతాయి. శరీర ఉష్ణోగ్రత క్రమబద్దంగా ఉంటుంది. కీళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. అధిక బరువు తగ్గాలని చూస్తున్నవారు దోస విత్తనాలను రోజూ ఆహారంలో భాగం చేసుకోవాలి. ఈ విత్తనాల్లో అధికంగా ఉండే ఫైబర్ కడుపు నిండిన భావనను కలిగిస్తుంది. దీంతో ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది.బీపీ తగ్గుతుంది..దోసకాయ విత్తనాల్లో యాంటీ ఆక్సిడెంట్లు కూడా అధికంగానే ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో కణాలు డ్యామేజ్ అవకుండా చూసుకోవచ్చు. మన శరీరం క్యాన్సర్, గుండె పోటు వంటి తీవ్రమైన వ్యాధుల బారిన పకుండా దోసకాయ విత్తనాల్లోని యాంటీ ఆక్సిడెంట్లు సహాయం చేస్తాయి. దోస విత్తనాల్లో మెగ్నిషియం, పొటాషియం అధికంగా ఉంటాయి. ఇవి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ విత్తనాల్లో ఉండే మినరల్స్ బీపీని తగ్గిస్తాయి. గుండె సాధారణంగా కొట్టుకునేలా చేస్తాయి.ఎముకల దృఢత్వానికి..దోస విత్తనాల్లో విటమిన్ ఇ, ఎసెన్షియల్ ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. ఇవి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. విటమిన్ ఇ వల్ల ఫ్రీ ర్యాడికల్స్ కారణంగా దెబ్బ తిన్న చర్మ కణాలు రిపేర్ అవుతాయి. ఫ్యాటీ యాసిడ్ల వల్ల చర్మానికి తేమ లభిస్తుంది. సాగే గుణాన్ని పొందుతుంది. దీంతో చర్మం కాంతివంతంగా మారి యవ్వనంగా కనిపిస్తుంది. దోస విత్తనాల్లో క్యాల్షియం, ఫాస్ఫరస్ అధికంగా ఉంటాయి. ఇవి ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ విత్తనాల్లో ఉండే మినరల్స్ ఎముకల సాంద్రతను పెంచుతాయి. దీంతో ఆస్టియోపోరోసిస్ రాకుండా చూసుకోవచ్చు. దోస విత్తనాల్లో జింక్ అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. జింక్ వల్ల తెల్ల రక్త కణాలు వృద్ధి చెందుతాయి. ఇవి ఇన్ఫెక్షన్లను తగ్గిస్తాయి. ఇలా దోస విత్తనాలను తింటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.






# 2025 లో మిల్కీ బ్యూటీ మెరుపులు కష్టమేనా!



హీరోయిన్ గా అవకాశాలు తగ్గుతున్నాయి అనుకుంటోన్న సమయంలో? మిల్కీబ్యూటీ తమన్నా మరో ఆలోచన లేకుండా తెలివిగా ఐటం గాళ్ గా టర్న్ అయింది. ఏదైనా సినిమాలో హీరోయిన్ ఛాన్స్ వచ్చినా? గెస్ట్ రోల్ ఆపర్ వచ్చినా చేయడం. వాటితో పాటు ఐటం ఆఫర్ల వచ్చినా కాదనకుండా ఎస్ చెప్పి ముందు కెళ్లడం విషయంలో తమన్నా మంచి సక్సెస్ అయింది. తనకున్న బ్రాండ్ ఇమేజ్ ని తెలివిగా ఎన్ క్యాష్ చేసుకుంది. మూడేళ్లగా తమన్నా ఇదే రూట్ లో సినిమాలు చేసుకుంటూ వెళ్తుంది. దీంతో మినిమం బిజీతోనె కెరీర్ సాగింది. గత రెండేళ్ల కాలంగా ఎనిమిది సినిమాలకు పైగా పనిచేసిందంటే? ఆ రకమైన స్ట్రాటజీ ఉండ టంతో పనైంది అన్నది కాదనలేని వాస్తవం. గత ఏడాదే నాలుగు సినిమాలతో ప్రేక్షకుల్ని అలరించింది. అయితే ఈ ఏడాది మాత్రం అంతటి జోష్ తో కనిపిస్తుందా? లేదా? అన్నది చెప్పడం కష్టమే. ఎందుకంటే తమన్నా ఖాతాలో సినిమాలేవి కనిపించలేదు. ప్రస్తుతం తెలుగులో తమన్నా ప్రధాన పాత్రలో 'ఓదెల2' లో నటిస్తోంది. చేతిలో ఈ ఒక్క సినిమా మినహా మరో కొత్త ఛాన్స్ లేదు. తెలుగులో గానీ, తమిళ్ లో గానీ కొత్త సినిమాలకు వేటికి సైన్ చేయలేదు. 'డార్లింగ్స్ పార్టనర్స్' వెబ్ సిరీస్ మాత్రం బాలీవుడ్ లో చేస్తోంది. అంతకు మించి మిల్కీ బ్యూటీ కమిట్ మెంట్లు ఏవీ కనిపించలేదు. దీంతో తమన్నా కూడా 'ఓదెల2'పైనే ఎక్కువగా ఆశలు పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఇది లేడీ ఓరియేంటెడ్ చిత్రం. సినిమాపై కూడా అంచనాలు బాగానే ఉన్నాయి. హిట్ సినిమాకి సీక్వెల్ కావడంతో? బజ్ బాగానే కనిపిస్తుంది. సక్సెస్ అయితే తెలుగులోనే కొత్త సినిమా ఛాన్సులు అందుకునే అవకాశం ఉంది. ప్రస్తుతం ఓదెల 2 ఆన్ సెట్స్ లో ఉన్న సంగతి తెలి సిందే.

# స్వీటీ కోసం రెండు రెడీ అవుతున్నాయా?



స్వీటీ అనుష్క ప్రధాన పాత్రలో క్రిష్ 'ఘాటి' చిత్రాన్ని తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఆంధ్రా-ఒడిశా బోర్డర్లో జరిగిన ఓ యధార్ధ సంఘ టనాదారంగా తెరకెక్కిస్తున్నారు. ఇందులో అనుష్క బాధితురాలి నుంచి నేరస్తురాలిగా మారిన శక్తివంతమైన పాత్రలో కనిపించనుంది. ఇప్పటికే సినిమా షూటింగ్ పూర్తయింది. మేజర్ పార్ట్ షూటింగ్ అంతా ఆంధ్రా-ఒడిశా బోర్టర్ అటవీ ప్రాంతంలోనే జరిగింది. సినిమాకు ఆ సన్నివేశాలు హైలైట్ గా నిలుస్తాయని సమాచారం. అటవీ నేపథ్యంలో సాగే యాక్షన్ , ఛేజింగ్ సన్నివేశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని సమాచారం. ఈ యాక్షన్ సన్నివేశాల విషయంలో స్వీటీ ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నటించింది. రియల్ లొకేషన్స్ లో రియల్ స్టంట్స్ తో అదర గొడు తుందని టీమ్ ధీమా వ్యక్తం చేస్తుంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. అన్ని పనులు పూర్తి చేసి ఏప్రిల్ 18న రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. దీనిలో భాగంగా ఈ సినిమాకి సంబంధించి ఏకంగా రెండు ట్రైలర్లు రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఒక ట్రైలర్ ను ఈ నెలాఖరున రిలీజ్ చేయాలని అనుకుంటున్నారు. ప్రస్తుతం ఆ ట్రైలర్ కట్ కి సంబంధించిన పనుల్లో క్రిష్ బిజీగా ఉన్నట్లు సమాచారం. అనంతరం రెండవ ట్రైలర్ సినిమా రిలీజ్ కు ముందు ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారని తెలిసింది. ఈ సినిమాకి సంబంధించి ఇంకా ప్రచారం పనులు మొదలు కాలేదు. సినిమాలో పాటలు రిలీజ్ కాలేదు. ఫిబ్రవరి ముగింపు దూసుస్తుంది. మార్చి ముందుకొస్తుంది. కానీ ప్రచారం మాత్రం లేదు. ఇప్పటికే సినిమాకి ఎలాంటి బజ్ లేదు. దీంతో ఈ సినిమా ప్రచారం విషయంలో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ పూర్తి స్థాయిలో సహకరించాల్సి ఉంటుంది. అనుష్క స్నేహితురాలు కావడంతో యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్న చిత్రం కాబట్టి ప్రభాస్ నుంచి ఆరకమైన సహకారం ఎప్పుడూ ఉంటుంది.

# తర్వాతి సినిమాకు రెడీ అవుతున్న చైతూ



గత కొన్ని సినిమాలుగా సక్సెస్ లేక ఇబ్బంది పడుతున్న యువ సామ్రాట్ అక్కినేని నాగ చైతన్య తండేల్ సినిమాతో తన సక్సెస్ ఆకలిని తీర్చుకున్నాడు. సాయి పల్లవి హీరోయిన్ గా చందూ మొండేటి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా రూ.110 కోట్ల గ్రాస్ ను దాటేసి, నాగ చైతన్య కెరీర్లోనే బిగ్గెస్ట్ హిట్ గా నిలిచింది. ప్రస్తుతం తండేల్ సక్సెస్ ను ఎంజాయ్ చేస్తున్న నాగ చైతన్య త్వరలోనే తన నెక్స్ట్ సినిమాను మొదలుపెట్టనున్నాడు. చైతన్య తన తర్వాతి సినిమాను విరూపాక్ష ఫేమ్ కార్తీక్ దండు దర్శకత్వంలో చేయనున్న విషయం తెలిసిందే. కార్తీక్ దర్శకత్వంలో నాగ చైతన్య చేయబోతున్న ఈ సినిమా తన కెరీర్లో 24వ మూవీగా తెరకెక్కుతుంది. తాజా సమాచారం ప్రకారం ఔఅ24 ప్రీ ప్రొడక్షన్ చివరి దశకు వచ్చినట్టు తెలుస్తోంది. ఈ నెలాఖరు నుంచి సినిమా పట్టాలెక్కబోతున్నట్టు సమాచారం. తండేల్ సినిమాతో ఇండియా వైడ్ గా గుర్తింపు తెచ్చుకున్న చైతన్యకు ఈ సినిమాతో ఆ క్రేజ్ మరింత పెరగడం ఖాయమనిపిస్తుంది. కాగా ఔఅ24 మిస్టిక్ హార్రర్ థ్రిల్లర్ జానర్ లో రూపొందనుంది. కార్తీక్ దండు ఈ సినిమాలో ఓ కొత్త ప్రపంచాన్ని చూపించనున్నట్టు తెలుస్తోంది. దాని కోసం ఆర్ట్ డైరెక్టర్ నాగేంద్ర ఇప్పటికే స్పెషల్ సెట్స్ ను కూడా నిర్మిస్తున్నాడట. మీనాక్షి చౌదరి హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర మరియు సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లు సంయుక్తంగా నిర్మించనున్నాయి. ఈ సినిమాకు అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నాడు. అయితే కార్తీక్ దండు ఈ ప్రాజెక్ట్ కోసం బెస్ట్ టెక్నికల్ టీమ్ ను ఎంపిక చేసుకుని వర్క్ చేయబోతున్నాడు. ఈ సినిమాకు సీజీ వర్క్ భారీ స్థాయిలో ఉండటం వల్ల ఆడియన్స్ కు గొప్ప విజువల్స్ ను అందించి, మెస్మరైజ్ చేయాలని చూస్తున్నాడు. ఈ సినిమాకు వృష కర్మ అనే టైటిల్ ను పరిశీలిస్తున్నట్టు తెలుస్తోంది.


## విశ్వంభరలో మరో వీణ పాట..?

మెగాస్టార్ చిరంజీవి వశిష్ట కాంబోలో వస్తున్న విశ్వంభర సినిమా ఆడియన్స్ కు విజువల్ ఫీస్ట్ అందించేందుకు వస్తుంది. సినిమా దాదాపు పూర్తి కాగా కొంత వి.ఎఫ్.ఎక్స్ వర్క్ మాత్రమే పెండింగ్ ఉందని తెలుస్తుంది. యువి క్రియేషన్స్ బ్యానర్ లో తెరకెక్కుతున్న విశ్వంభర సినిమా పర్ఫెక్ట్ ప్లానింగ్ తోనే చేస్తున్నారని టాక్. ఈ సినిమాకు ఆస్కార్ అవార్డ్ విన్నర్ ఎం.ఎం. కీరవాణి మ్యూజిక్ అందిస్తున్నారు. వశిష్ట తొలి సినిమా బింబిసారకు కీరవాణి మ్యూజిక్ అందించారు. ంశ్రీబనీ ఖీవజీట – 'మజాకా' బ్యూటీ కోరికలు ఇలా ఉన్నాయ్! చిరంజీవి సినిమాకు కీరవాణి మ్యూజిక్ అంటే అది సంథింగ్ స్పెషల్ అని చెప్పాలి. ఐతే చిరు సినిమాలో సాంగ్స్ అంటే డ్యాన్స్ ఉండేలా కూడా చేస్తారు. ఐతే ఈమధ్య చిరు సింపుల్ స్టెప్పులతో కానిచ్చేస్తున్నారు. మరోసారి మెగాస్టార్ కాలు కదిపితే ఎలా ఉంటుందో విశ్వంభరలో చూపించబోతున్నారట. ముఖ్యంగా చిరు ఇంద్ర సినిమాలో వీణ స్టెప్ లాంటిది విశ్వంభర లో ప్లాన్ చేస్తున్నారట. మెగాస్టార్ చిరంజీవి వీణ స్టెప్పు వేస్తే ఎలా ఉంటుందో తెలిసిందే. విశ్వంభర లో మళ్లీ అలాంటి కంపోజింగ్ చేస్తే మాత్రం మెగా ఫ్యాన్స్ కి పండగ అన్నట్టే లెక్క. కొన్నాళ్లుగా చిరంజీవి మార్క్ సినిమా రావట్లేదని ఎదురుచూస్తున్న ఫ్యాన్స్ కి విశ్వంభర కచ్చితంగా మెగా మేనియా చూపిస్తుందని అంటున్నారు. వశిష్ట అటు కథ పరంగా ఎక్కడ కాంప్రమైజ్ కాకుండానే మెగా ఫ్యాన్స్ కి కావాల్సిన కమర్షియల్ అంశాలు అన్నీ పెడుతున్నట్టు తెలుస్తుంది. ం మెగా విశ్వంభర నిజంగానే ఫ్యాన్స్ అంచనాలను మించి ఉంటే మాత్రం బాస్ బాక్సాఫీస్ షేక్ చేయడం గ్యారెంటీ అని చెప్పొచ్చు. భోళా శంకర్ తో నిరాశ పడ్డ మెగా ఫ్యాన్స్ విశ్వంభరతో చిరు మంచి కంబ్యాక్ ఇవ్వాలని ఆశిస్తున్నారు.




# రేపే విడుదల.. 'ఆహా'లో సూపర్ హిట్ మూవీ

2024 డిసెంబర్ 20న క్రిస్టమస్ సందర్భంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం 'మార్కో'. మలయాళంలో రూపొందిన మార్కో సినిమాకు హిట్ టాక్ రావడంతో రెండు వారాలు తిరగక ముందే ఇతర భాషల్లోనూ డబ్ చేసి విడుదల చేశారు. తెలుగులో 2025 జనవరి 1న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. హనీఫ్ దర్శకత్వంలో రూపొందిన యాక్షన్ థ్రిల్లర్ 'మార్కో' బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్లకు మించి వసూళ్లు నమోదు చేసింది. ఏ సర్టిఫికెట్ వచ్చిన మలయాళ సినిమా వంద కోట్లు, అంతకు మించి వసూళ్లను సొంతం చేసుకోవడం చరిత్రలో ఎప్పుడూ లేదు. మార్కో సినిమాతో ఉన్ని ముకుందన్ ఆ అరుదైన రికార్డ్‌ను సొంతం చేసుకున్నాడు. తెలుగులో ఉన్ని ముకుందన్ నటించిన సినిమాలు మంచి విజయాలను సొంతం చేసుకున్నాయి. ఆయనకు తెలుగు ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు ఉంది. దాంతో మార్కో సినిమా తెలుగులోనూ మంచి వసూళ్లు సొంతం చేసుకుంది. థియేట్రికల్ రిలీజ్ మిస్ అయిన వారు ఓటీటీ ద్వారా మార్కోను చూసేందుకు ఆసక్తిగా ఉన్నారు. తెలుగులో మార్కో సినిమా ఓటీటీ స్ట్రీమింగ్ కోసం ఎదురు చూస్తున్న ప్రేక్షకులకు ఆహా గుడ్ న్యూస్ చెప్పింది. ఉన్ని ముకుందన్ ముఖ్య పాత్రలో నటించిన మార్కో సినిమాను ఆహా ఓటీటీ ఈనెల 21 నుంచి స్ట్రీమింగ్ చేయబోతున్నట్లు అధికారికంగా ప్రకటన చేసింది. మార్కో సినిమా తెలుగు ఓటీటీ ప్రేక్షకులను మెప్పించడం ఖాయం అనే నమ్మకం వ్యక్తం అవుతోంది. సిద్దిక్, జగదీష్, అభిమన్యు, కబీర్ దుహాన్ సింగ్, అన్సల్ పాల్, యుక్తి తారేజా ముఖ్య పాత్రల్లో నటించిన మార్కో సినిమాలో హింస మరీ ఎక్కువ అయిందనే విమర్శలు వచ్చాయి. అవే సన్నివేశాలు యాక్షన్ సన్నివేశాలను ఇష్టపడే ప్రేక్షకులను మళ్లీ మళ్లీ థియేటర్‌కి రప్పించాయని మలయాళ బాక్సాఫీస్ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. రవి బస్రూర్ మరోసారి తన బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తో దుమ్ము రేపాడు. అద్భుతమైన రవి బస్రూర్ సంగీతం సినిమా స్థాయిని అమాంతం లేపింది. యాక్షన్ సన్నివేశాలు సినిమాలో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.



మలయాళ సినీ చరిత్రలో మార్కో నిలిచి పోయే మూవీ అనడంలో సందేహం లేదు. భారీ యాక్షన్ మూవీని తెలుగులో చూడటం కోసం వెయిట్ చేస్తున్న ఓటీటీ ప్రేక్షకులకు ఆహా గుడ్ న్యూస్ చెప్పింది. ఇప్పటికే సోనీ లివ్ లో సినిమా మలయాళ వర్షన్ స్ట్రీమింగ్ అవుతోంది. తెలుగు వర్షన్‌ను మాత్రం ఆహా ఓటీటీ స్ట్రీమింగ్ చేయనుంది. నేడు అర్ధ రాత్రి నుంచి మార్కో తెలుగులో తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమాకి చంద్రు సెల్వరాజ్ అందించిన సినిమాటోగ్రఫీ సైతం ఆకట్టుకుంది. 2024లో మలయాళ సినిమా ఇండస్ట్రీలో అతి పెద్ద సక్సెస్ సినిమాల్లో మార్కో ఒకటిగా నిలిచింది. ఈ సినిమాతో ఉన్ని ముకుందన్ స్థాయి, క్రేజ్ మరింతగా పెరిగాయి. ముందు ముందు ఉన్ని ముకుందన్ నుంచి భారీ బడ్జెట్ సినిమాలు రావడానికి మార్కో కారణం కానుంది.

# కలవరం సృష్టిస్తున్న జిబిఎస్ వ్యాధి

అమరావతి,ఫిబ్రవరి 21: ఆంధ్రప్రదేశ్‌లో జిబిఎస్ వ్యాధి కలవరం సృష్టిస్తోంది. ఇప్పటి వరకు జీబీఎస్ కేసులతో ముగ్గురు మృతి చెందారు. ప్రస్తుతం కర్నూలులో మరో కేసు నమోదవడం ఆందోళన కలిగిస్తోంది. మరణాలు, కేసులు పెరుగుతుండడంతో ఆందోళన పెరుగుతోంది. మహారాష్ట్ర, తెలంగాణలో విజృంభించిన జీబీఎస్ వ్యాధి ఇప్పుడు ఏపీలో చాప కింద నీరులా వ్యాపిస్తోంది. కేసులు క్రమక్రమంగా పెరుగుతుండడంతో ఆందోళన నెలకొంది. మరోవైపు ప్రభుత్వం కూడా గట్టి చర్యలు చేపట్టింది. ఇంకోవైపు గుంటూరు జీజీహెచ్‌లో నలుగురు చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు జీజీహెచ్‌లో ఇద్దరు మృతి చెందారు. అంతకుముందు ప్రకాశం జిల్లా అలసందలపల్లికి చెందిన కమలమ్మ జీబీఎస్‌తో గుంటూరు సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. దీంతో మొత్తంగా ఏపీలో ఇప్పటి వరకు మూడు మరణాలు నమోదయ్యాయి. అయితే ప్రజలు ఆందోళన చెందవద్దని అధికారులు, వైద్యులు చెబుతున్నా.. కేసులు నమోదుకావడం, మరణాలు ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయి. ప్రస్తుతం కర్నూలు జిల్లా వాసులను ఈ కొత్త వైరస్ వణికిస్తోంది. మొన్నటి వరకు మహారాష్ట్ర, తెలంగాణల్లో కలకలం రేపిన గులియన్ బారే సిండ్రోమ్ (జీబీఎస్) ప్రస్తుతం రాష్ట్రంలో కూడా చాపకింద నీరులా వ్యాపించింది. జీబీఎస్ లక్షణాలతో 44 ఏళ్ల మహిళ కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చేరింది. ఆరు రోజుల క్రితం తీవ్ర జ్వరం, కాళ్ల నొప్పులతో బాధపడుతూ అడ్మిట్ అయింది. రోగికి పరీక్షలు నిర్వహించగా.. జీబీఎస్ వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ కావడంతో మహిళను ఏఎంసీ వార్డులో ఉంచి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఈ కేసుతో కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు అప్రమత్తమయ్యారు. జీబీఎస్ వ్యాధి నివారణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాధి కలుషిత ఆహారం వల్ల సోకుతుందని, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. జీజీహెచ్‌లో చికిత్సకు అవసరమైన ఇమ్యూనోగ్లోబిన్ ఇంజెక్షన్లు అందుబాటులో ఉన్నాయన్నారు. గులియన్‌బారే సిండ్రోమ్‌కు నోడల్ ఆఫీసర్‌గా మెడిసిన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ దమం శ్రీనివాసులును నియమించారు. ఈ సమావేశంలో సీఎస్‌ఆర్‌ఎంవో బి.వెంకటేశ్వర్లు, న్యూరాలజి హెచ్‌ఓడీ సి.శ్రీనివాసులు, మెడిసిన్ హెచ్‌ఓడీ ఇక్బాల్ హుశేన్, పీడియాట్రిక్ అసోసియేట్ ప్రొఫెసర్ రవీంద్రనాథ్ రెడ్డి, అడ్మినిస్ట్రేటర్లు శివబాల, కిరణ్ కుమార్ పాల్గొన్నారు. ఎలాంటి విపత్కర పరిస్థితులైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు అన్నారు. జీబీఎస్ వ్యాధి నివారణ కోసం అన్ని ఏర్పాట్లు చేశామని, ఇమ్యూనోగ్లోబిన్ ఇంజెక్షన్లు మందులు అందుబాటులో ఉంచామని, ప్రత్యేకంగా వైద్యులతో నోడల్ కమిటీని ఏర్పాటు చేశామన్నారు. ఇది అంటువ్యాధి కాదని, ప్రజలు ఈ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని అయన అన్నారు.

## వలసలు నివారించి ఉపాధి కల్పించాలి


### గ్రామాలకు దూరంగా ఇళ్ల నిర్మాణం తగదు

చిత్తూరు,ఫిబ్రవరి21: వలసల నివారణకు అధికారులు చర్యలు తీసుకోవడం లేదని వామపక్షాలు మండపడుతున్నాయి. కాలనీల పేరుతో ఎస్సీ, ఎస్టీ, బీసీలను ఊరికి దూరంగా పంపడం అన్యాయమంటూ పలువురు ప్రజాప్రతినిధులు అధికారుల తీరుపై అగ్రహం వ్యక్తం చేశారు. కరువు కారణంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లారని... ప్రస్తుతం వృద్ధులు, విద్యార్థులు మాత్రమే ఇళ్ల వద్ద మిగిలారని పలువురు నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంతటి దారుణ పరిస్థితులు నెలకొన్నా ఉపాధి కల్పనకు అధికారులు చర్యలు తీసుకోక పోవడం బాధాకరమన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అడవుల్లో, చెరువుల్లో స్థలాలు చూపుతున్నారని... అలాంటి చోట్ల వారెలా కాపురం చేస్తారని అధికారులను నిలదీశారు.ఎస్సీ, ఎస్టీ, బీసీలను ఊళ్లకు దూరంగా పంపడం అన్యాయమన్నారు. గ్రామానికి కనీసం 20 నుంచి 30మంది దాకా అర్హులున్నా... కేవలం ఐదారు మందిని మాత్రమే అర్హుల జాబితాలో చేరుస్తున్నారని అన్నారు. స్థలాల కేటాయింపు, అర్హుల ఎంపిక విషయంలో అధికారుల తీరు కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో రచ్చలు జరుగుతున్నాయన్నారు.

## శ్రీవారి ఆలయంపై మరోసారి విమానం

### విచారణకు ఆదేశించిన ఏపీ హోంమంత్రి

హైదరాబాద్, ఫిబ్రవరి 20 : తిరుమల శ్రీవారి ఆలయంపై నుంచి గురువారం మరోసారి విమానం వెళ్లడం కలకలం సృష్టించింది. ఆగమశాస్త్ర నిబంధనల ప్రకారం శ్రీవారి ఆలయంపై నుంచి విమానాలు రాకపోకలు సాగించకూడదు. ఇలా తరచూ శ్రీవారి ఆలయంపై నుంచి విమానాలు వెళ్లడంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తిరుమల గోపురంపై నుంచి విమానాలు వెళ్లడంపై టీటీడీ ఇప్పటికే పలుసార్లు కేంద్రవిమానయాన శాఖకు విజ్ఞప్తి చేసింది. తిరుమల శ్రీవారి ఆలయం సమీపంలో కాకుండా తిరుమల గగనతలం, ఇతర ప్రదేశాల నుంచి విమానాల రాకపోకలు సాగించాలన్న టీటీడీ వినతులు విమానయాన శాఖ పట్టించుకోలేదన్న విమర్శలు న్నా యి. ఘటనపై ఏపీ హోంమంత్రి అనిత స్పం దించి దర్యాప్తునకు ఆదేశించినట్టు తెలిపారు.



# అడ్డంగా బుక్కైన జగన్...



విజయవాడ, ఫిబ్రవరి 21, ఏదైనా చేస్తే నమ్మేలా చేయాలి. అబద్ధం ఆడినా అద్దంలో ఉండాలి. లేకుంటే ఇబ్బందులు ఎదుర్కోవడం తప్పదు. రాజకీయాల్లో రకరకాల జిమ్మిక్కులు చేసే వ్యూహకర్తల బృందాలు వచ్చాయి. ఆపై సోషల్ మీడియా విభాగాలు చాలా రకాల కసరత్తులు చేస్తాయి. అయితే ఇప్పుడు అవి చేసే ప్రయత్నాలు ఇట్టే తెలిసిపోతున్నాయి. నిన్నటి కి నిన్న విజయవాడ సబ్ జైలులో ఉన్న వల్లభనేని వంశీ మోహన్ ను పరామర్శించారు జగన్మోహన్ రెడ్డి. ఆ క్రమంలో జైలు బయట జరిగిన ఓ ఘటన సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. జగన్మోహన్ రెడ్డి పై ఓ బాలిక పెంచుకున్న పిచ్చి ప్రేమ బయటపడింది. అయితే దీని వెనుక ఐపాక్ టీం ఉందని తేలిపోయింది.జగన్మోహన్ రెడ్డితనకంటే.. ఎక్కువగా నమ్మింది ఐప్యాక్ టీంనే. వాళ్లు నిలబడమంటే నిలబడతారు. కూర్చోమంటే కూర్చుంటారు. అంతలా ఉంటుంది జగన్మోహన్ రెడ్డి పై ఐప్యాక్ టీం ప్రభావం. 2019లో తన విజయానికి ఐ ప్యాక్ టీం కారణమని జగన్మోహన్ రెడ్డి బలంగా నమ్మారు. అయితే 2024లో ఓటమికి కూడా అదే ఐప్యాక్ కారణమని చెప్పిన జగన్మోహన్ రెడ్డి వినడం లేదు. ఇంకా వారినే నమ్ముకుంటున్నారు. దీంతో పాత చింతకాయ పచ్చడి మాదిరిగా వారు ఏవేవో స్కీములు వేస్తున్నారు. అందులో భాగంగానే విజయవాడ సబ్ జైలు వద్ద జరిగిన చిన్నారి యాక్షన్ అంటూ ప్రచారం నడుస్తోంది.విజయవాడ రోడ్ షోలో ఓ చిన్నారి ఏడుస్తూ జగన్ వద్దకు చేరుతుంది. తండ్రి భుజాల మీద కూర్చోబెట్టుకుని దగ్గరకు తీసుకెళ్లాడు. వ్యక్తి వ్యక్తి కుక్క పెట్టి జగన్మోహన్ రెడ్డి దగ్గర తీసుకున్నారు. ఆ పాప వెంటనే సెల్ఫీ తీసుకుని ఆనందించింది. అయితే అక్కడితో ఆ ఎపిసోడ్ ముగియలేదు. చదువుకున్న ఏడుపు ఆపేసి సెల్ఫీ తీసుకోవడమే ఫక్కున నవ్వు తెప్పించే అంశం. మొత్తం ఇది ఒక డ్రామాను తలపించింది. ఐ ప్యాక్ నాటకంగా భావించిన టిడిపి సోషల్ మీడియా వెతికి వెతికి మరి పట్టుకుంది. తెర వెనుక ఏం జరిగిందో వివరించే ప్రయత్నం చేసింది.అయితే అలా ఏడ్చిన చిన్నారి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారిని.. ఆమె తండ్రి బంగారు నగల దుకాణంలో మంచి ఉద్యోగం చేస్తున్నాడని.. తల్లి కూడా ప్రైవేటు ఉద్యోగి అని.. పాప చదివేది రవీంద్ర భారతి స్కూలులో అని తేలిపోయింది. అంటే అది ఉన్నతమైన కుటుంబమే కదా. దీంతో ఈ టోటల్ వ్యవహారం ఒక ఫన్ ఎపిసోడ్ గా మిగిలిపోయింది. ఐప్యాక్ చేసిన నాటకాలుగా తేలిపోయింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై ఇదో ప్రతికూల ప్రభావం చూపుతోంది. ఈసారి నిజంగా జరిగిన ఘటనలను బయటపెట్టినా.. అదంతా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సృష్టి అని భావించేలా పరిస్థితికి వచ్చింది.

చిన్నారి దేవిక చుట్టూ స్టోరీ చిన్నారి దేవిక.. ఈ పేరు ఇప్పుడు మారుమోగిపోతోంది. ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్, ఫేస్‌బుక్ ఇలా ఏ సోషల్ మీడియా ప్లాట్ ఫార్మ్ ఓపెన్ చేసిన ఈ చిన్నారి పేరే వినిపిస్తోంది. అందుకు కారణం ఆ చిన్నారి వైఎస్ జగన్‌ను చూడాలంటూ ఏడుస్తూ మరీ ఫొటో దిగడం.. ఆ ఫొటో, వీడియోలు వైరల్ కావడం.వైసీపీ అధినేత, ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ ఇటీవల వల్లభనేని వంశీ పరామర్శించేందుకు విజయవాడలోని జిల్లా కారాగారానికి వచ్చారు. దీంతో జగన్ ను చూడడానికి వైసీపీ అభిమానులు అక్కడికి భారీగా చేరుకున్నారు. అందులో దేవిక అనే పాప కూడా అక్కడికి వచ్చింది. జగన్ తో ఫొటో దిగడానికి పట్టుబట్టింది దీంతో జగన్ బయటకు వచ్చి ఆమెను ముద్దాడారు. అనంతరం ఆ చిన్నారి జగన్‌తో సెల్ఫీ తీసుకుంది. దేవికపై ట్రోలింగ్స్ఇప్పుడు అందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో ట్రెండింగ్‌గా మారాయి. దీంతో ఆమెపై ట్రోలింగ్ మొదలైంది. ఒక్కోక్కరు ఒక్కో విధంగా ట్రోలింగ్ చేయడం మొదలు పెట్టారు. అందులో ఒకరు ట్వీట్ చేస్తూ.. "సొంత నిర్ణయాలు తీసుకోడు.. ఐ ప్యాక్ ఏమి చెప్తే అది చేస్తాడు" అంటూ ట్వీట్‌లో రాసుకొచ్చారు. ఇంకొరేమో "సొంత మేన అల్లుడి ఀ మేన కోడల్ని మోసం చేసినోడు.. ఊళ్ళో ఉన్నోళ్లకి మేన మామ.. వాళ్ళ వయసు ఏంటి చేయుస్తున్న పనులేంటి" అంటూ ట్వీట్ చేశారు.అలాగే స్వంత చెల్లిని, బాబాయి కూతురుని పేటిఎం బ్యాచ్‌తో బూతులు తిట్టించే ఈ మహానుభావుడు.. జనాల పిల్లల్ని మాత్రం ప్రేమగా చూస్తాడని నమ్మే వెర్రి గొర్రెలు ఆంధ్రాలో లేరని ఇంకా తెలియదా.. ఐ ప్యాక్ డ్రామాలు ఆపండ్రా.. చిరాకేస్థుంది అంటున్నారు. ఈ మేరకు కావాలనే వైసీపీ వాళ్లు ఈ డ్రామా చేయించారంటున్నారు. అక్కడి దిగిన ఫోటోలకు సంబంధించి కెమెరా యాంగిల్స్‌ను సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. మరోవైపు ఆ చిన్నారి తల్లినే మార్చేసి.. వేరొకరితో పోల్చుతున్నారు. దీంతో రాజకీయాల కోసం ఆ చిన్నారి తల్లినే మార్చేసిన సోషల్ మీడియా సైకోలు అంటూ ఇంకొందరు విరుచుకు పడుతున్నారు. అలాగే మరొకరు "ఈ అభిమానం ఐప్యాక్ సొంతం, అసలు ఐప్యాక్ లేకపోతే మీకు ఇలాంటి వీడియోలు ఎక్కడ నుంచి వస్తాయ్..! మీ పేటీఎం బ్యాచ్‌కి దండాలు పెట్టాల్సింది'' అంటూ అందుకు సంబంధించిన వీడియోలు షేర్ చేస్తున్నారు. "ఐ ప్యాక్ టీం రంగంలోకి దిగింది అనుకుంటా ఇంకా ఇలాంటివి ఎన్నో వస్తాయో. కానీ ప్రతీ సారి జనాలను మోసం చేయలేవు జగన్" అంటూ మరొకరు ట్వీట్ చేశారు. లా టీడీపీ ఫ్యాన్స్ విమర్శలు చేస్తుంటే.. వైసీపీ ఫ్యాన్స్ మాత్రం ఇలాంటి అభిమానం, ప్రేమ వైఎస్ జగన్‌కు మాత్రమే సొంతం అంటూ మరోవైపు వీడియోలు విస్తృతంగా షేర్ చేస్తున్నారు. ఇక ఆ చిన్నారి దేవిక అలాగే ఆమె ఫ్యామిలీపై కొందరు తీవ్రంగా విమర్శిస్తున్నారు. దేవిక తండ్రి ఓ షాప్‌లో పాట్నర్ అని ట్రోల్స్ చేస్తున్నారు. కానీ వాస్తవంగా ఆ చిన్నారి తండ్రి ఒక షాప్‌లో నెలవారీ జీతానికి పనిచేస్తున్నారని తెలిసింది. అలాగే వీరికి ఒక అపార్ట్‌మెంట్ ఉందని అంటున్నారు. కానీ వారు ఉండేది ఒక అపార్ట్‌మెంట్‌లోని అద్దెకు అని తెలుస్తోంది. ఇక ఆ చిన్నారి ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో చదువుతున్నట్లు ప్రచారం చేస్తున్నారు. అయితే వాస్తవం ప్రకారం.. దేవికా రవీంద్ర భారతిలో చదువుతున్నట్లు తెలిసింది. ఇక ఆ పాపపై ఎందుకు ఇన్ని ట్రోలింగ్స్ చేస్తున్నారని కొందరు ప్రశ్నిస్తున్నారు. ఈ చిన్నారి విషయంలో టీడీపీ, వైసీపీ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో పోస్టుల యుద్ధం చేస్తున్నారు. ఎవరి వాదన వారు వినిపిస్తున్నారు. దీంతో ఎవరి వాదన కరక్టో తెలియక నెటిజన్లు జుట్టు పీక్కుంటున్నారు.

# రాష్ట్రానికి మంచి రోజులు

విజయవాడగత ఎనిమిది నెలల కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ (ఀఖూ) ఛైర్మన్ మన్నవ మోహన కృష్ణ ఆనందం వ్యక్తం చేశారు. సమర్ధవంతమైన ప్రభుత్వం అధికారంలో ఉండడంతో రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. ఈ దశలోనే రాష్ట్రాభివృద్ధికి ప్రవాస భారతీయులు (ఎన్ఆర్ఐ) సాయం చేయాలని కోరిన మన్నవ మోహన కృష్ణ.. వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు నాయుడుకు మంచి విజన్ ఉందని, ఆయన బ్రాండ్ చూసే చాలా సంస్థలు రాష్ట్రానికి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సేవల్ని అందించేందుకు కార్యచరణ ప్రారంభించామని తెలిపిన మోహన కృష్ణ.. రానున్న రోజుల్లో ఇలాంటి మరిన్న మార్పులు చూస్తారని హామీ ఇచ్చారు.ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో రాష్ట్రం ఎప్పుడూ ముందుంటుందని తెలిపిన ఆయన.. చంద్రబాబు కారణంగా రాష్ట్రం నుంచి ఎంతో మంది ఐటీ నిపుణులు తయారయ్యారని గుర్తు చేశారు. అందులో చాలా మంది వ్యాపారాలు ప్రారంభించి, లక్షల మందికి ఉద్యోగాలు కల్పించే స్థాయికి చేరుకున్నారని అన్నారు. అందుకే.. విదేశాల్లోని దేశీయు ఐటీ నిపుణులు, ఇతర రంగాల్లోని నిపుణులు, పారిశ్రామికవేత్తలు రాష్ట్రంలో భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని కోరారు. ప్రస్తుతం రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలో, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో అద్భుతమైన ప్రగతి సాధించేందుకు ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ ప్రగతి చాలా కాలం కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేసిన మన్నవ మోహన కృష్ణ.. ఎన్ఆర్ఐ లు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ద్వారా ఐటీ రంగంలో రాష్ట్ర సాధిస్తున్న అభివృద్ధిని, ఇక్కడ అవకాశాల్ని విస్తృతంగా పెట్టుబడిదారుల వద్దకు చేరుస్తున్నారు. ఇందులో భాగంగానే.. శుక్రవారం నాడు ప్రవాస భారతీయులు, ప్రముఖ ఐటీ సంస్థ అధినేత, ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ రిపబ్లికన్ పార్టీకి కిలక వ్యక్తి చిల్లర వెంకట శ్రీధర్, నార్త్ అమెరికన్ తెలుగు సొసైటీ (ఔయిూ) కో ఆర్డినేటర్ బాలినేని రామకృష్ణలు.. ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ కేంద్రాన్ని సందర్శించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అనువైన అంశాలపై చర్చించారు. వేరే రాష్ట్రాలు, దేశాలకు వెళ్లి.,. అక్కడ పెద్ద ఎత్తున ఉపాధీ కల్పిస్తున్న వీరిని, స్వరాష్ట్రానికి రావాల్సిందిగా, ఇక్కడ యువతకు ఉపాధీ అవకాశాలు కల్పించాల్సిందిగా మన్నం మోహన కృష్ణ కోరారు. ఈ సందర్భంగా వారి ప్రణాళికల్ని, సంస్థల ఏర్పాటు ఆలోచనల్ని చిల్లర వెంకట శ్రీధర్ , బలినేని రామకృష్ణలు వివరించగా.. రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని రకాల సహాయ, సహకారాలు ఉంటాయని ఏపీటీఎస్ ఛైర్మన్ మన్నవ మోహన కృష్ణ తెలిపారు.

## నేడు అంతర్జాతీయ కవలల దినోత్సవం.

( పెండ్యాల రామ్ కుమార్,మంథని )

సృష్టిలో కవలలు ఒక అద్భుతం. జన్యుపరమైన అమరిక వల్ల ఈ విధంగా శిశువులు ఏకరూపంలో జన్మిస్తారని విజ్ఞానశాస్త్రం చెబుతున్నా ఇంత సారూప్యత కనిపించడం అద్భుతమే.. రూపంలోనే కాకుండా కొందరు లక్షణాల్లోనూ ఏకత్వం చూపిస్తారు. మరికొందరు కవలల్లో ఆలోచనలు భిన్నంగా ఉండటం ఎక్కువగా కనిపిస్తుంది. కవలలు జన్మించడం ఆ తల్లిదండ్రులకు మధురానుభూతి, శిశువులకు మరుపురాని అనుభూతి. బిడ్డలిద్దరినీ ఒకేలా తయారు చేసి అమ్మానాన్నలు సంబరపడిపోతుంటారు. వారికంటూ ఓ రోజు ఉండటం విశేషం. కవలల దినోత్సవం ప్రతి సంవత్సరము ఫిబ్రవరి 22 న జరుపుకుంటారు . ప్రపంచవ్యాప్తంగా దాదాపు 125 మిలియన్ల 'మల్టీపుల్స్' (ఒకే కాన్పులో జన్మించిన ఒకరికన్నా ఎక్కువమంది) ఉన్నారు. ప్రపంచంలో మొట్టమొదట సారి కవలల దినోత్సవాన్ని పోలెండ్ వారు 1976లో నిర్వహించారు. కవలలందరికి ప్రపంచ కవలల దినోత్సవ శుభాకాంక్షలు.

# తూర్పుగోదావరిలో ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు

కాకినాడ, ఫిబ్రవరి 21ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పలు హోటళ్లపై ఫుడ్ అండ్ సేఫ్టీ అధికారులు చేసిన దాడులుచేశారు. ఆ దాడుల్లో వెలుగు చూసిన వాస్తవాల గురించి తెలిస్తే మైండ్ బ్లాక్ అవ్వాల్సిందే. అదీ ఇదీ అని కాదు దాడులు చేసిన దాదాపు అన్ని హోటళ్లలోనూ ఫ్రిజ్‌ల్లో వారాలు తరబడి మగ్గిపోయి కంపుకొడుతున్న చికెన్, మటన్, ఇతర మాంసాహార పదార్థాలు లభ్యమయ్యాయి. హోటళ్లలో తినడం ఎంత ప్రమాదకరమో తేటతెల్లం చేస్తున్నాయి.కేవలం నాన్‌వెజ్ హోటళ్లలోనే ఈ దారుణాలుంటాయని అనుకుంటే మీరు తప్పుచేసినట్టే. ఎంతో ఫేమస్ అని చెప్పుకునే కాకినాడ సుబ్బయ్య హోటళ్లలోనూ పాచిపోయి కంపు కొడుతున్న పదార్థాలు లభ్యం అవ్వడం షాక్‌కి గురి చేస్తోంది. ఆ దృశ్యాలు తలచుకుంటేనే వికారం కలుగుతుంది. అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురం పట్టణ ప్రాంతంలో ఫుడ్ అండ్ సేఫ్టీ అధికారులు దాడులు చేశారు. అమలాపురం పట్టణంలో అసిస్టెంట్ ఫుడ్ కమిషనర్ శ్రీనివాస్, తూర్పుగోదావరి ఫుడ్ ఇన్‌స్పెక్టర్ రొక్కయ్య, కోనసీమ జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ చౌదరి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ప్రముఖ హోటళ్లపై దాడులు చేసి ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో రోజుల తరబడి నిల్వచేసిన మాంసాహార పదార్థాలు పాచిపోయి కంపుకొడుతూ కనిపించాయి. ఫ్రిజ్‌లలో పాచికంపు కొడుతున్న మటన్, చికెన్, రొయ్యలు లభ్యమవ్వడంతో అధికారులు మున్సిపల్ చెత్త వాహనం రప్పించి డంపింగ్ యార్డుకు తరలించారు. పలు హోటళ్లలో అత్యంత దారుణంగా ఉన్న కిచెన్‌లను సీజ్ చేసి నోటీసులు ఇచ్చారు. ట్రేడ్ లైసెన్స్‌లు, ఫుడ్ లైసెన్స్‌లు లేకుండా చేస్తున్న వ్యాపారస్తులకు నోటీసులు జారీ చేశారు.శాఖాహర హోటళ్లలోనూ...కాకినాడ సుబ్బయ్య హోటల్ అంటే చాలా ఫేమస్.. కాకినాడ వెళ్లారంటే తప్పనిసరిగా సుబ్బయ్య హోటల్‌కే వెళ్లే పరిస్థితి ఉంటుంది.. అరటి ఆకులో పదుల సంఖ్యలో వడ్డించే ఐటెంలతో నోరూరిస్తారు. కొసరి కొసరి మరీ వడ్డిస్తారు.. అయితే అదే సుబ్బయ్య హోటల్‌లో భోజనం చేస్తే

### చెత్త తరలించే వాహనాలలో ఆహారం

రోగాలు కొనితెచ్చుకోవాల్సిన పరిస్థితి కనిపిస్తోందంటున్నారు అధికారులు. ఇటీవలే ఈ హోటళ్లపై అధికారులు చేసిన దాడుల్లో నమ్మలేని నిజాలు వెలుగు చూశాయి. ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడుల్లో అక్కడ కాలం చెల్లిన ఆహార పదార్థాలు వినియోగిస్తుండగా విక్రయిస్తు పచ్చళ్లు, పొడులు అన్నీ కాలం చెల్లినవేనని తేలింది. అంతేకాదు అపరిశుభ్రతతో కూడిన కిచెన్‌లు, పాత్రలు ఇలా అన్నీ కంపుకొడుతూ అధికారులకు కంటపడ్డాయి. కాకినాడలోని సుబ్బయ్య మెయిన్ హోటల్‌లోనే కాకుండా అక్కడే ఉన్న వారి సోదరుల రెండు హోటళ్లలోనూ ఇదే పరిస్థితి అధికారులకు కనిపించింది. దీంతో మూడు హోటళ్లపై కేసులు నమోదు చేశారు. ఓ కస్టమర్ వాట్సాప్ ద్వారా ఇచ్చిన ఫిర్యాదుతో దాడులుచేసిన అధికారులకు వాస్తవాలు కంటపడడం నెవ్వరపరిచింది.

## బ్రిడ్జిపై నుంచి పడిపోయిన కంటైనర్ లారీ

కడప,డ్రైవర్ నిద్రమత్తులో వుండడంతో కంటైనర్ లారీ అదుపుతప్పి గోటూరు బ్రిడ్జి పైనుంచి కిందకి పడిపోయింది. మహారాష్ట్ర ట్రాన్స్పోర్ట్ కు సంబంధించిన కంటైనర్ లారీ చెన్నై నుంచి బాంబేకి వెళ్తుండగా ల్లా వల్లూరు మండల పరిధిలోని గోటూరు గ్రామం జాతీయ రహదారిలో డ్రైవర్ నిద్రమత్తులో ఉండడంతో.. బ్రిడ్జిపై నుంచి శుక్రవారం తెల్లవారుజామున 5:30 కి అదుపుతప్పి కింద పడడం జరిగింది. కంటైనర్ లారీలో డ్రైవర్ శివానంద సంజయ్(28), క్లీనర్ సంతోష్ లు ఉన్నారు. సమాచారం తెలుసుకున్న వల్లూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని స్వల్ప గాయాలైన డ్రైవర్, క్లీనర్ ను 108 అంబులెన్స్ ద్వారా కడప రిమ్స్ కు తరలించి విచారణ చేపట్టారు..

## ఘనంగా శ్రీ కృష్ణ దేవరాయలు, భక్త కనక దశజయంతి వేడుకలు

### టీజీ వెంకటేష్ చేతులు మీదుగా డాక్టర్ నాగేష్ కురువకు జాతీయ పురస్కారం ప్రదానం

కర్నూలు ఫిబ్రవరి 21;కర్నూలు జిల్లా పరిషత్ లో ఎంపీపీ హాలో జాతీయ స్థాయి లో శ్రీ కృష్ణ దేవరాయలు 555 జయంతి మరియు భక్త కనక దశ 535 జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ చేతులు మీదుగా కళ సంస్కృతి సేవ సంస్థ అధ్యక్షులు డాక్టర్ నాగేష్ కురువ శ్రీకృష్ణ దేవరాయలు జయంతి మరియు భక్త కనకదాసు జయంతి ఇద్దరి కలిపి కలిపి జాతీయ పురస్కారం 2025 అవార్డు ను అందుకున్నారు. ఈ సందర్భంగా నాగేష్ కురువను గజమాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా నాగేష్ కురువ మాట్లాడుతూ త్వరలో తెలంగాణలో హైదరాబాదు ఎన్టీ రామారావు కళా సంస్కృతి భవనంలో బి ఎన్ డి ఎస్ ఆర్ కే ఎల్ కళా సంస్కృతి సేవా సంస్థ అధ్యక్షుడు డాక్టర్ నాగేష్ కురువ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో ఉన్న అన్ని కలలు ప్రోత్సహించి త్వరలో అవార్డు జాతీయ పురస్కారం అవార్డు త్వరలో డేటు ప్రకటిస్తామని తెలిపారు.శ్రీకృష్ణదేవరాయలు జయంతి మరియు భక్త కనకదాసు జయంతి ఉత్సవాల్లో మాజీ డిప్యూటీ తాసిల్దార్ సైదు రోషన్ వల్లి గారు సోషల్ సర్వీస్ ఉమెన్ రైట్స్ ప్రొడక్షన్ ఆఫ్ పీపుల్ నేషనల్ చైర్ పర్సన్ డాక్టర్ యు జ్ఞానవతి, తెలంగాణ గవర్నమెంట్ టీచర్. కురుమ వెంకటేష్, సినిమా యాక్టర్ తెలంగాణ మేడిశెట్టి వెంకటేష్,మహారాష్ట్ర దీక్షిత్ గాన గంధర్వుడు. టీవీ సీరియల్ నటి అని వర్షా రెడ్డి. సినిమా ఆర్టిస్ట్ శ్రీనివాసులు, మధ్యప్రదేశ్ కళాకారులు సినిమా డైరెక్టర్ సత్యనారాయణ, కర్ణాటక రాష్ట్రం సోషల్ ఆక్టివ్ అనంతశర్మ, కర్నూలు నగరం కర్నూలు జిల్లా గవర్నమెంట్ టీచర్ సోషల్ సర్వీస్ కురువ కృష్ణ , ఆర్ఎంపీ డాక్టర్ డియర్ సినిమా ఆర్టిస్ట్ చంద్ర , ఉత్తర ప్రదేశ్ ఆర్ఎంపీ డాక్టర్ సోషల్ సర్వీస్. షార్ట్ ఫిలిం డైరెక్టర్ సందీప్ శ్రీనివాసులు, సినిమా యాక్టర్ హీరో లాల్ గారు సినిమా ఆర్టిస్టు రాధా గారు డ్రామా ఆర్టిస్ట్ గవర్నమెంట్ టీచర్ నిర్మల్ గారు సత్యవతి, డ్రాయింగ్ ఆర్టిస్ట్ సోషల్ సర్వీస్ రాఘవేంద్ర చారి. సినిమా ఆర్టిస్ట్ కే.ఆర్.పి రాజు, సినిమా ఆర్టిస్టు కె ఆర్ పి హాని వర్ష రెడ్డి , హ్యూమన్ రైట్స్ చంద్రకళ,. ఎండి ఇర్ఫాన్ , సినిమా ఆర్టిస్ట్ సోషల్ సర్వీస్ సినిమా ఆర్టిస్ట్ కాస్ట్ డిజైనర్ సలీం భాష , సినిమా గాయకుడు కైరుప్పల షఫీ ఉల్లా లతో పాటు 100 మందికి జాతీయ స్థాయిలో అవార్డు ప్రధానం చేయడం జరిగినది.

## శిల్పా మహిళా సహకార్ మహిళల అభ్యుదయానికి కృషిచేస్తుంది...

### నాగిని రవిసింగారెడ్డి

నంద్యాల జిల్లా తేది :21-02-2025శిల్పా సేవాసమితి ద్వారా చేపడుతున్న సేవాకార్యక్రమాల్లో భాగంగా గత 13 సంవత్సరాల నుండి నిరంతరాయంగా శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ ద్వార పేద మహిళల అభ్యుదయానికి పాటుపడుతుందని బ్యాంక్ చైర్పర్సన్ నాగిని రవిసింగారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని శిల్పా సేవ సమితి కార్యాలయంలో 160 మంది మహిళలకు 24లక్షల12వేల రూపాయల విలువలగ రుణాలను చెక్కుల రూపేణా అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ చైర్పర్సన్ నాగిని రవిసింగారెడ్డి మాట్లాడుతూ...గత 13 సంవత్సరాలుగా మహిళాభ్యుదయానికి పాటుపడుతూ...నిరంతరంగా సేవలను అందిస్తున్నామని తెలిపారు. రుణాలు పొందిన మహిళలు ప్రతి రూపాయిని సద్వినియోగం చేసుకోవాలని అభివృద్ధి కొరకు వినియోగించాలని కోరారు. అలాగే మహిళలు విద్యావంతులైతే కుటుంబం సమాజం, దేశం అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. శిల్పా సేవాసమితి ఆద్వర్యంలో అందించే వివిధ సేవాకార్యక్రమాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ మేనేజర్ హరిలీల, సేవాసమితి మేనేజర్ లక్ష్మీనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

## నందమూరి నగర్ వైఎస్ఆర్ నగర్ నందు గల హిందూ ముస్లిం క్రిస్టియన్ సమాజానికి కేటాయించిన స్మశాన వాటిక స్థలాన్ని పరిశీలించిన ఎన్ఎండి ఫిరోజ్

నంద్యాల జిల్లా తేది:21-02-2025నంద్యాల పట్టణం నందమూరి నగర్ వైఎస్సార్ నగర్ నందు నివసిస్తున్న దాదాపు 20 వేల మంది ప్రజల కొరకు హిందూ ముస్లిం క్రిస్టియన్ సమాజానికి కేటాయించబడ్డ స్మశాన వాటిక స్థలాన్ని వార్డు ఇంచార్జి దేరెడ్డి శివనాగిరెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ గారు సందర్శించడం జరిగిందిఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ గారు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో నందమూరి నగర్ వైయస్సార్ నగర్ ప్రాంత అభివృద్ధిని గాలికి వదిలేయడంతో ఈ ప్రాంతంలో కనీస మౌలిక వసతులు లేక రోడ్లు , డ్రైనేజీ వ్యవస్థ త్రాగునీరు సౌకర్యం లేక, వీధి దీపాలు లేకపోవడంతో ఇక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారన్నారు. నంద్యాలలో తెలుగుదేశం పార్టీ గెలిచిన వెంటనే మంత్రివర్యులు ఎన్ఎండి ఫరుక్ గారి చోరవతో నందమూరి నగర్ మరియు వైఎస్ఆర్ నగర్ ప్రాంతంలో రోడ్లు , డ్రైనేజీని వ్యవస్థను సరిదిద్దేందుకు శంకుస్థాపన చేసి శరవేగంగా పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వార ఇక్కడి వేలాది ప్రజల కొరకు కేటాయించిన హిందూ , ముస్లిం , క్రిస్టియన్ స్మశానవాటిక స్థలాన్ని పరిశీలించి, గత పాలకులు ఈ స్థలాన్ని కనీసం సర్వే జరిపి సరిహద్దులు కూడా వేయ్యలేని దయనీయ పరిస్థితిలో ఉండిపోయారన్నారు. తద్వారా ఈ ప్రాంతంలో దాదాపు 20,000 మంది హిందూ , ముస్లిం , క్రిస్టియన్ సోదరులు ఇండ్లలో ఎవరైనా చనిపోతే వారి మృతదేహాన్ని తీసుకొని ఎక్కడో పట్టణంలోని దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉ ందన్నారు.. ఈ పరిస్థితిని చూసి చలించిపోయి ఎన్ఎండి ఫిరోజ్ గారు అక్కడికక్కడే ప్రభుత్వాధికారులకు ఈ సమస్యను తెలియజేసి తక్షణం ఈ స్మశాన వాటిక స్థలాన్ని సర్వే చేయించి హిందూ , ముస్లిం , క్రిస్టియన్ సోదరులకు సమానంగా విభజించి వారికి ప్రహరీ గోడలు నిర్మించి హక్కు పత్రాన్ని అందించాలని కోరారు. అదేవిధంగా రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారి దృష్టికి తీసుకువచ్చి ఈ సామూహిక స్మశాన వాటికను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఇక్కడి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసుకుంటామని హామీనిచ్చారు. అదేవిధంగా నందమూరి నగర్ మరియు వైయస్సార్ నగర్ ప్రాంతాన్ని పట్టణానికి తగ్గట్టు అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని వారికి తెలిపారు.ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు, పాస్టర్లు, మౌలానాలు ముస్లిం సోదరులు,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నేడు మాతృభాషా దినోత్సవం..

కర్నూల్ నగరం నందలి కొండారెడ్డి బురుజు సర్కిల్లో గల మా తెలుగు తల్లి విగ్రహానికి ఈరోజు ఉదయం 11 గంటలకు తెలుగుదేశం పార్టీ జిల్లా తెలుగుదేశం సాంస్కృతిక వ్యవహారాల అధ్యక్షుడు పి హనుమంతరావు చౌదరి, కర్నూలు జిల్లా రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం సంయుక్త కార్యదర్శి బైలుప్పల షఫీయుల్లా, తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక ఆర్గనైజేషన్,సెక్రటరీ లక్ష్మిపద్మ చౌదరి,,,,,,కార్యదర్శి ఈశ్వరయ్య చౌదరి, తెలుగు భాషా ప్రేమికులు విశ్రాంత తహసిల్దార్ టి నాగేశ్వరరావు చౌదరి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా హనుమంతరావు చౌదరి మాట్లాడుతూ,, దేశభాషలందు తెలుగు లెస్స, మా తెలుగు తల్లికి మల్లెపూదండ అంటూ నినాదాలు ఇచ్చారు. తెలుగులోనే మాట్లాడదాం. తెలుగు పాటనే పాడుదాం తెలుగు పద్యాన్ని ఆలుపిద్దాం, తెలుగే తీయన తెలుగు మాటే చల్లన అంటూ తెలుగు తల్లిని తెలుగుని తలుచుకొని తెలుగును తెలుగు భాషను కొనియాడారు. మాతృభాష దినోత్సవ సందర్భంగా తెలుగు తల్లి విగ్రహానికి ఘనంగా నివాళులర్పించి, తెలుగే మాట్లాడదాం, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రధానంగా తెలుగును తెలుగు లిపిని అనుసరించేటట్టు ప్రభుత్వానికి డిమాండ్ తెలిపారు. నందమూరి తారక రామారావు తెలుగు భాషకు తెలుగు పద్యానికి జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చిన మహా వ్యక్తి తెలుగు భాషా ప్రేమికుడు నందమూరి తారక రామారావు అని సాంస్కృతిక వ్యవహారాల అధ్యక్షుడు పి హనుమంతరావు చౌదరి గుర్తుకు తెచ్చారు. జై తెలుగు తల్లి జై జై తెలుగు తల్లి అంటూ నినాదాలు ఇచ్చారు..



## షెడ్యూల్ తెగల కులధ్రువ పత్రాలు జారీ విధానములు రెవిన్యూ అధికారులు జాగ్రత్త పాటించాలి

### కొమ్ముపాలెం శ్రీనివాస్,సబ్ డివిజన్ ఎస్సీఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు.

ఉమ్మడి కర్నూలు జిల్లాలో, ముఖ్యంగా నంద్యాల జిల్లా, కడప జిల్లాలలో, ఎస్టీ కుల ధ్రువపత్రాలు జారీ విషయంపై అనుసరించాల్సిన అంశాలు జాగ్రత్తగా పరిశీలించాలి. నంద్యాల జిల్లాలో దళితే తరులకు మరియు షెడ్యూల్ తెగలకు కానివారు ఎస్టి కుల ధ్రువీకరణ పత్రాలు పొంది, ఒక సమూహానికి రావలసిన హక్కులను ,రాయితీలను వారికి రాకుండా, ప్రభుత్వాన్ని-- ప్రభుత్వ అధికారులను మోసం చేస్తూ, తప్పుడు కుల ధ్రువీకరణ పొంది ఉ ద్యోగాలు చేస్తున్న వారు చాలామంది ఉన్నారని గుర్తు చేశారు. ఎవరైనా ఒక వ్యక్తి తాను పుట్టుక ప్రకారం షెడ్యూల్ తెగకు చెందిన వాడనని, ధృవపత్రాలు జారీ చేయాలని కోరుతూ అతడు గాని ఆమె గాని కోరుతే, తల్లిదండ్రులు ఆ తెగకు చెందిన వారా కాదా పరిశీలించాలి, ఇతర రాష్ట్రం నుండి వచ్చినా, ఆ రాష్ట్రంలో రాష్ట్రపతి ఆదేశాలలో పేర్కొన్న బడి, ఆ తెగ షెడ్యూల్ 5 లో ఉందా లేదా పరిశీలించాలి, ఎస్టీ కుల ధ్రువపత్రాలు కోరిన వారు అతడు ఏ రాష్ట్ర లో శాశ్వతంగా నివాసం ఉంటున్నాడా లేదా పరిశీలించి, రాష్ట్రపతి ఆదేశాలు జారీ అయిన తేదీ నాటికి అతడు లేదా ఆమె అక్కడ నివసిస్తున్నట్లయితే, ఆ అంశాలు పరిశీలించాలి ,అతడు జీవనోపాధి కోసం వలస వెళ్లినచో లేదా విద్యాభ్యాసం కోసం వెళ్లినచో కారణాలను బట్టి అతడిని ఏ రాష్ట్రంలోని షెడ్యూల్ తెగకు చెందినవాడు ఆ -ఆ దేశాలలో పేర్కొని ఉంటే ,అతడిని ఆ రాష్ట్రములోని షెడ్యూల్ తెగకు చెందినవాడిగా గుర్తించాలి. కాబట్టి అతడు తాత్కాలికంగా నివసిస్తున్న ప్రాంతానికి లేదా ఆ రాష్ట్రంలోని ఎస్టీ తెగకు చెందిన వాడుగా గుర్తించరాదు. ఎవరైనా వ్యక్తి ఒక రాష్ట్రంలోని ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి తరలివెళితే, తాను గతంలో ఉన్న ప్రాంతంల షెడ్యూల్ తెగల లో గుర్తింపుబడి ఉండి, ఇప్పుడు అతడు తరలి వచ్చిన ప్రాంతం ఉన్న రాష్ట్రంలో ఆ తెగ షెడ్యూలు తెగగా గుర్తింపబడి ఉండకపోతే అతడు తన రాష్ట్రంకు చెందిన షెడ్యూలు తెగకు చెందిన వ్యక్తిగానే కొనసాగుతాడు. అలాగే ఒక వ్యక్తి ఒక రాష్ట్రం నుంచి మరొక్క తెగకు చెందిన వాడిగా గుర్తింపబడి ఉన్నాడో ఆ షెడ్యూల్ తెగకు చెందిన వాడుగానే కొనసాగుతాడు. తప్ప తాను వలస వచ్చిన రాష్ట్రానికి చెందిన ఎస్టీ తెగకు చెందిన వాడుగా గుర్తింపబడడు. తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాలు పొందిన వారిపై చర్యలు- కుల ధ్రువీకరణ పత్రాలు జారీ విధానం చట్టం 1993, సెక్షన్ 11 ప్రకారం తప్పుడు కుల ధ్రువీకరణ పత్రం ఆధారంగా షెడ్యూల్ కులము, షెడ్యూల్ తెగ లేదా వెనకబడిన తరగతులకు చెందని వ్యక్తి ఆ కులమునకు నిర్దేశించిన (రిజర్వ్ చేసిన) ఉద్యోగం పొందిన, విద్యాసంస్థలలో ప్రవేశం పొందిన, లేదా ఆర్థిక సహాయము లేదా సౌకర్యములు పొందిన, అట్టి తప్పుడు సర్టిఫికెట్లు రద్దుపరిచిన వెంటనే ,ఉద్యోగం నుండి తప్పించడం, విద్యాసంస్థల నుండి తొలగించటమేగాక ,ఆర్థిక సహాయం లేదా సౌకర్యంలో నిలుపుదల చేయడం, పొందిన ఆర్థిక సహాయాన్ని సౌకర్యాలను వెనకకు తీసుకోవడం జరుగుతాయి,. తప్పుడు కుల ధ్రువీకరణ పత్రం రద్దు చేసిన పిదప చట్టపరంగా అరెస్టు చేసి ప్రాసిక్యూటచేసి కఠినంగా శిక్షించాలి. ఉద్దేశపూర్వకంగా తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాలు ఇచ్చిన కాంప్లిటెంట్ అథారిటీ (తాసిల్దార్ )మరియు ప్రోత్సహించిన వ్యక్తికి కూడా పైన తెలిపిన శిక్షకు పాత్రులవుదురు. రూల్స్ 15 ప్రకారం పైన నేరాల విషయాలలో జిల్లా కలెక్టర్ నిర్ణయాలు అమలుపరచాలి. చట్టపరిధిలో ఇచ్చిన ఉత్తర్వులను ప్రశ్నించు అధికారము సివిల్ కోర్టుకు లేదు. ఈ చట్టంలోని నిబంధనలు ఉల్లంఘించి నేరాలు చేసిన వారిని వారెంట్ లేకుండా అరెస్టు చేయవచ్చు. కుల ధ్రువీకరణ పై క్యాస్ట్ పరంగా, ఒక రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పు, మరో రాష్ట్రనికి వర్తించదు.

## శ్రీశైలంలోమహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పరిశీలన

శ్రీశైలం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా చేయబడిన ఆయా ఏర్పాట్లను ఈ రోజు శుక్రవారం కార్యనిర్వహణాధికారివారు పరిశీలించారు.దర్శనం క్యూలైన్లు, శివదీక్షా శిబిరాలు, పార్కింగు ప్రదేశాలు, 30 పడకల వైద్యశాల మొదలైన వాటిని సందర్శించారు.క్యూలైన్ పరిశీలన సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా దర్శనం క్యూలైన్ నిర్వహణ ఉండాలని క్యూకాంప్లెక్స్ మరియు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఎటువంటి అంతరాయం లేకుండా క్యూలైన్లలో నిరంతరం అల్పాహారం, మంచినీరు బిస్కెట్ల పంపిణీ ఉండాలన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.క్యూలైన్లోని నిర్దిష్ట ప్రదేశాలలో ఏర్పాటు చేయబడిన వాటర్ పాయింట్లకు నిరంతరం నీటిసరఫరా ఉండాలన్నారు.దివ్యాంగులకు, చంటిబిడ్డ తల్లులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా క్యూకాంప్లెక్స్‌లోని శౌచాలయాల శుభ్రతపట్ల ప్రత్యేకశ్రద్ధ కనబర్చాలన్నారు. అన్నీ శౌచాలయాలలో కూడా ఎటువంటి అంతరాయం లేకుండా నిరంతరం నీటిసరఫరా ఏర్పాటు ఉండాలన్నారు.ఆ తరువాత శివదీక్షా శిబిరాలను సందర్శించారు. శివదీక్షా శిబిరాల పరిశీలనలో భాగంగా పలువురు శివదీక్షాభక్తులతో సంభాషిస్తూ దేవస్థానం ఏర్పాటు చేసిన ఏర్పాట్లపై అభిప్రాయాలను తెలుసుకున్నారు.అనంతరం పలు పార్కింగ్ ప్రదేశాలను సందర్శించారు. పార్కింగు ప్రదేశాలలో తగు విధంగా లైటింగు ఏర్పాట్లు ఉండాలన్నారు.తరువాత ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వద్ద ఏర్పాటు చేయబడిన 30పడకల వైద్యశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా అక్కడి వైద్యులతో మాట్లాడుతూ వైద్యశాలలో తగినంత మేరకు అవసరమైన ఔషధాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు.ముఖ్యంగా గుండెజబ్బులు మొదలైన వాటికి సంబంధించి అత్యవసరమైన ఔషధాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు.ఈ పరిశీలనలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎం. నరసింహారెడ్డి, సహాయ కార్యనిర్వహణాధికారి ఎం. హరిదాసు, సంబంధిత పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు



## శ్రీకాళహస్తిలో శివరాత్రి ఏర్పాట్లు



శ్రీకాళహస్తి,ఫిబ్రవరి21: శ్రీకాళహస్తీశ్వరాలయంలో కొలువుదీరిన వాయులింగేశ్వరుడు మహా శివరాత్రి ఉత్సవాలు త్వరలో ప్రారంభంకానున్నాయి. ఇందుకు అనుగుణంగా ఆలయ అధికారులు జోరుగా ఏర్పాట్లు చేస్తున్నారు. శ్రీకాళహస్తిలో శివరాత్రి ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తుల రాకను దృష్టిలో పెట్టుకుని చలువపందిళ్లు, మంచినీటి సరఫరాకు ప్రాధాన్యం ఇస్తున్నారు. దీనికితోడు స్వామి దర్శనానికి ఇబ్బందులు లేకుండా చూస్తున్నారు. ఇదిలావుంటే భక్తుల పాలిట భూకైలాసంగా విరాజిల్లే శ్రీకాళహస్తీశ్వరాలయంలో బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయం లోపల, ఆవరణలో కళాకారులు తీర్చిదిద్దిన రంగవల్లులు భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ప్రధాన ఆలయం, గోపురాలకు చేసిన విద్యుద్దీపాలంకరణలు ఆకట్టుకుంటున్నాయి. జ్ఞానప్రసూనాంబిక అతిథిగృహ సమీపంలోని దుకాణ సముదాయ గోడకు వేసిన చిత్రాలు అబ్బురమనిపిస్తున్నాయి. విభిన్నరకాల నృత్య భంగిమలున్న ఈ చిత్రాలు అందరినీ కట్టిపడేస్తున్నాయి. ఇక్కడే శ్రీకాళహస్తి క్షేత్ర విశిష్టతను ప్రతిబింబించే చిత్రం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఆలయంలోని పలు ప్రదేశాలను కూలీలు నీటితో శుభ్రం చేస్తున్నారు. రాతిస్తంభాలపై పడిన ధూళిని ప్రత్యేక యంత్రాలతో తొలగిస్తున్నారు. ఉత్సవాలకు వివిధప్రాంతాల నుంచి తరలి వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా ఆలయ ప్రాంగణంలో అధికారులు చలువ పందిళ్లు ఏర్పాటు చేయనున్నారు.

## స్మార్ట్ మీటర్ల ముప్పు పొంచే ఉంది

### మండిపడుతున్న లెఫ్ట్ పార్టీల నేతలు

విజయవాడ,ఫిబ్రవరి21: ఒక్కోసారి విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గుల వల్ల గృహోపకరణాలు పాడైపోతున్నాయి. అనధికార విద్యుత్ కోతలపై వినియోగదారులు విద్యుత్ కార్యాలయాలకు, ఫీజ్ కాల్ ఆఫీసుకు ఫోన్‌చేసినా సరైన సమాధానం రావడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రోజూ 2 నుంచి 3 గంటలపాటు విద్యుత్ కోతలు విధిస్తున్నారు.పగలు, రాత్రి అనే తేడా లేకుండా అనధికార విద్యుత్ కోతను విధిస్తున్నారు. పగటిపూట నాలుగైదు దఫాలే కాకుండా రాత్రి కూడా గంటలపాటు విద్యుత్ కోత ఉంటోందని ప్రజలు వాపోతున్నారు. పేదలకు విద్యుత్ సబ్సిడీ ఎత్తివేయాలనే దుర్మార్గపు కుట్ర ఇందులో దాగి వుందని లెఫ్ట్ పార్టీలు ఆరోపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వంతో జరిగిన ఒప్పందం మేరకు రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ పంపులకు విద్యుత్ మీటర్లు ఇప్పటికే రాష్ట్రమంతా బిగిస్తున్నా...టిడిపి వచ్చాక దీనిపై స్పందించడం లేదని ఆరోపిస్తున్నారు.వ్యవసాయానికి ఉచిత విద్యుత్ రాబోయే కాలంలో ఉండదు. రాష్ట్ర ప్రభుత్వం మీటర్లు బిగించినా ప్రభుత్వమే విద్యుత్ ఛార్జీలు భరిస్తుందనే మాటలు ఎంతో కాలం చెల్లవు. విద్యుత్ ఉత్పత్తి చేసే జెన్‌కోలు, డిస్కంల ప్రయివేటీకరణ జరిగితే దాని దుష్ఫలితాలు తీవ్రంగా ఉంటాయని లెఫ్ట్ నేతలు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ప్రయివేటీకరణ విధానాలను విరమించుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. ఇదిలావుంటే నెల్లూరు జిల్లాలోని శ్రీ అత్యాధునికమైన సూపర్ క్రిటికల్ సాంకేతిక నైపుణ్యంతో నడుస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని జెన్‌కో సంస్థ ఆధ్వర్యంలో 1600 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యంతో పనిచేస్తున్నది. మరో 800 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యంతో యూనిట్-3 నిర్మాణం 90 శాతం పూర్తి అయ్యింది. దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ స్టేషన్‌కు నష్టాలు వస్తున్నాయనే పేరుతో ప్రయివేటుకు అప్పగించా లనడం దారుణం అని ప్రజలు, విపక్షాలు విమర్శిస్తున్నాయి.

## వలసలు వెళ్లకుండా పనులు కల్పించండి పనులు కల్పించకపోతే చర్యలు తప్పవు

### గ్రామాలకు వెళ్లి పనులకు వచ్చేలా అవగాహన కల్పించండి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు, ఫిబ్రవరి 21: వలసలు వెళ్లకుండా ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించాలని, పనులు కల్పించకపోతే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను హెచ్చరించారు..శుక్రవారం ఉ దయం ఉపాధి హామీ పథకం అమలు, హౌసింగ్ అంశాలపై ఏపిడి లు, ఎంపీడీఓ లు, ఏపివో లు, హౌసింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో పనుల కోసం కూలీలు వలస వెళ్లకుండా ఉపాధి హామీ పథకం కింద పనులను కల్పించాలని అధికారులను ఆదేశించారు..టెలి కాన్ఫరెన్స్ లు, సమీక్షలు నిర్వహిస్తున్నప్పటికీ నిర్దేశించిన లక్ష్యాలను సాధించకపోతే ఎలా అని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు..ఒక వైపు వలసలు వెళుతుంటే జాతరలు, ఉత్సవాలు అని కారణాలు వెతుక్కుంటే అంగీకరించను అని కలెక్టర్ హెచ్చరించారు.. రోజుకు లక్ష మందికి పనులు కల్పించే లక్ష్యంతో పని చేయాలన్నారు..ప్రతి గ్రామ పంచాయతీ లో పనులు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు..ఏ పంచాయతీలో అయినా పనులు జరగకపోతే వాటి వివరాలను ఇవ్వాలని కలెక్టర్ డ్వామా పిడిని ఆదేశించారు.. ఉపాధి పనులు కల్పించనందున వలసలు వెళుతున్నారని పత్రికల్లో వార్తలు వస్తున్నాయని, పనులు కల్పించకపోవడం వల్ల వలసలు వెళితే ఎంపీడీవో, ఏపీవో, ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్ ల మీద చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు..గ్రామాలకు వెళ్లి పనులకు వచ్చేలా అవగాహన కల్పించాలని ఏపిడి లు, ఎంపీడీఓ లు, ఏపివో లను ఆదేశించారు.. గ్రామాల పర్యటన వివరాలతో వీరు టూర్ డైరీ లను కూడా సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు..పనులు కల్పించడంలో సి.బెలగల్, వెల్దుర్తి, పత్తికొండ, ఎమ్మిగనూరు, దేవనకొండ, ఆదోని, తుగ్గలి, పెద్దకడబూరు, నందవరం, ఓర్వకల్లు, కౌతాళం, కోడుమూరు మండలాలు వెనుకబడ్డాయన్నారు...సంబంధిత మండలాల ఎంపిడిఓలు, ఏపివో లతో మాట్లాడుతూ ఫిబ్రవరి నెల చివరికి వచ్చినప్పటికీ కూడా ఇంకా 60 శాతం మాత్రమే పనులు కల్పించడం ఏంటని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు..రోజు వారీ, వారపు లక్ష్యాల సాధనలో వెనుకబడిన సందర్భంగా పెద్ద కడుబూరు ఎంపిడిఓ, కౌతాళం ఏపీఓ కి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ డ్వామా పిడిని ఆదేశించారు....నందవరం, కోసిగి, కర్నూలు, కృష్ణగిరి, ఓర్వకల్లు, కౌతాళం, ఎమ్మిగనూరు, కల్లూరు మండలాల్లో జిల్లా యావరేజ్ కంటే తక్కువగా పనులు కల్పించారని, పురోగతి చూపించాలని కలెక్టర్ సంబంధిత మండలాల ఎంపిడిఓ లను ఆదేశించారు.. ఆదోని మండలం ఇప్పటి వరకు 75 శాతం మాత్రమే పనులు కల్పించారని, అన్ని అంశాలలోనూ ఈ మండలం వెనుకబడి ఉందని కలెక్టర్ ఎంపిడిఓ ను ప్రశ్నించారు... ఆదోని మండలానికి సంబంధించి ఫీల్డ్ కి వెళ్లి పరిశీలించి



నివేదిక ఇవ్వాలని కలెక్టర్ డ్వామా పిడిని ఆదేశించారు..మస్టర్ అప్డేషన్ లో కూడా పత్తికొండ, ఆస్పరి, ఓర్వకల్లు, మంత్రాలయం వెనుకబడి ఉన్నాయని, వీరి నుండి వివరణ కోరాలని, ఈ అంశంపై తనిఖీ చేసి నివేదికలను ఇవ్వాలని కలెక్టర్ డ్వామా పిడిని ఆదేశించారు...ప్రతి కుటుంబానికి 100 రోజుల పనిదినాలు కల్పించాలని చెప్పమని, అయినప్పటికీ ఈ అంశంలో వెనుకబడి ఉన్నారని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు..75 కంటే ఎక్కువ పని దినాలు కల్పించిన వారి పై దృష్టి పెట్టి, 100 రోజులు పని దినాలు కల్పించిన వారి సంఖ్య పెరిగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.. గోకులం నిర్మాణాల్లో పురోగతి బాగానే ఉందన్నారు..

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com